

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI



బుధవారం | 12-6-2024 | పేజీలు: 14 + 8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 22 సంచిక (Issue) : 96 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మరుతువు, జ్యేష్ఠమాసం, శుక్లపక్షం; తిథి: షష్ఠి రా. 7.17 తదుపరి సప్తమి; నక్షత్రం: మఖ రా. 2.12 తదుపరి పుబ్బ; వర్జ్యం: మ. 12.55-2.41; దుర్ముహూర్తం: ఉ. 11.49-12.41; అమృతఘడియలు: రా. 11.32-1.19; రాహుకాలం: మ. 12.00-1.30; సూర్యోదయం: 5.44; సూర్యాస్తమయం: 6.45 | గుంటూరు సిటీ

Guntur | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

SCHOLARSHIP ALERT

FAEA Scholarship

Description: FAEA Scholarship 2024-25 is an opportunity offered by the Foundation for Academic Excellence and Access (FAEA) to Class 12 passed or first-year undergraduate students pursuing degrees in Arts, Commerce, Science, Engineering, or other technical and professional fields at any Indian institution.

Eligibility: Open for Class 12 students or first -year undergraduate students enrolled in a program offered by a recognized university, institution, or college in India, in fields including Arts, Commerce, Science, Medical, Engineering, or other technical or professional disciplines. Applicants must belong to a so cially and economically disadvantaged community, categorised as SC, ST, OBC, or BPL.

Prizes & Rewards: Tuition fees, maintenance allowance or hostel/mess charges and other allowances

Last Date to Apply: 30-06-2024 *Application:* Online only

Short Url: www.b4s.in/aj/FAEA2

NextGen Edu Scholarship



Description: Buddy4Study in collaboration with EY Global Delivery Services is inviting applications through NextGen Edu Scholarship 2024-25 - a social impact initiative. Class 11 students enrolled in private or government schools across India are eligible to receive financial support for their studies.

Eligibility: Students studying in Class 11 at any private/government school across India are eligible to apply. Applicants must have secured a minimum of 60% in their Class 10. They must have an annual family income up to INR 3 lakh from all sources.

Prizes & Rewards: Scholarship of INR 15,000

Last Date to Apply: 26-06-2024 *Application:* Online only

Short Url: www.b4s.in/aj/EYGDS1

Eternal University's Scholarship Aspiring Young Women 2024-27

Description: Eternal University in collaboration with NavGrurkul and Sri Badrika Ashram, invi tes applications for its BCA program from Class 12 passed female students domiciled in Himachal Pradesh, Punjab, and neighbouring states.

Eligibility: Open for female Indian nationals between the ages of 16 and 28 years. Applicants must be domiciled in Punjab, Himachal Pradesh, or neighbouring areas, and have passed Class 12 from a recognised institution. Students must be willing to pursue a BCA program at the university and have an annual family income of not more than 6 lakhs.

Prizes & Rewards: A waiver of 3.25 lakhs towards tuition fees, accommodation, food, and a laptop for the course duration.

Last Date to Apply: 30-06-2024 *Application:* Online only

Short Url: www.b4s.in/aj/BCAY1

buddy4study.com

దిక్సూచి DIKSUCHI

కోర్ బ్రాంచెస్‌లో కీలకం
మెకానికల్ ఇంజనీరింగ్

యాంత్రీకరణతో కలిగిన ప్రయోజనాలు ఎన్నో. మానవ నాగరికతలో అది చెప్పుకోదగ్గ మైలురాయి. యంత్రం ఎలా పనిచేస్తుందో తెలియాలంటే మెకానికల్ ఇంజనీరింగ్‌పై అవగాహన ఉండాలి. ఈ డిసిప్లిన్‌పై అవగాహనకు తోడు అధ్యయనంతో వచ్చే ఉద్యోగాలు, కెరీర్ పరంగా ఎదుగుదల ఎలా ఉంటుందో చూద్దాం.

కదలిక ఉన్న పరికరాల డిజైన్, అభివృద్ధి, ఏర్పాటు, నిర్వహణ, మరమ్మతులు సహా సమస్తం మెకానికల్ ఇంజనీరింగ్ పరిధిలోకి వస్తాయి. మానవుడి రోజువారి జీవితంతో ఈ సబ్జెక్టుకు విడదీయరాని అనుబంధం ఉంది. నివశిస్తున్న భవనంతో మొదలుకుని డ్రైవ్ చేసే వాహనం వరకు చాలా వాటిని మెకానికల్ ఇంజనీరింగ్ ఉనికికి ఉదాహరణలుగా చెప్పవచ్చు. ప్రాబ్లమ్ సాల్వింగ్ కూడా ఇందులో భాగం. సైన్స్, మేథ్స్ ఉపయోగించి మెకానికల్ ఇంజనీర్లు పలు సమస్యలకు పరిష్కారాన్ని కనుగొంటారు. గతాన్ని ఆధారం చేసుకుని మరింత మెరుగైన యంత్రాలను కూడా సూచిస్తారు. టెక్నాలజీతో వచ్చిన అడ్వాన్స్‌మెంట్ ఫలితంగా వివిధ ప్రక్రియల మెరుగుదలకు తోడు సమస్యలకు మంచి పరిష్కారం చూపగలుగుతారు. అందుకే మెకానికల్ ఇంజనీర్లు బయోమెడికల్, మాన్యుఫాక్చరింగ్, కన్‌స్ట్రక్షన్, ఆటోమేటివ్ రంగాల్లో ఉపాధిని పొందగలుగుతున్నారు. మెడికల్ డివైజ్‌లు, ఎలివేటర్లు, ఇంజన్లు తదితరాలన్నింటిలో మాన్యుఫాక్చరింగ్, డిజైనింగ్ పనులు సక్రమంగా నిర్వహించగలుగుతున్నారు.

వివిధ బ్రాంచ్‌లు

మెకానికల్ ఇంజనీరింగ్ పరిధిలోకి పలు బ్రాంచీలు వస్తాయి. ఆడిటివ్ మాన్యుఫాక్చరింగ్, అడ్వాన్స్‌డ్ మెకట్రానిక్స్ అండ్ ఇండస్ట్రియల్ ఆటోమేషన్, ఆటోమేషన్ ఇంజనీరింగ్, ఆటోమొబైల్, ఆటోమొబైల్ మెయింట్‌నెన్స్ ఇంజనీరింగ్, ఆటోమేషన్ అండ్ రోబోటిక్స్ ఆటోమేటివ్ టెక్నాలజీ, మాన్యుఫాక్చరింగ్ ఇంజనీరింగ్, మాన్యుఫాక్చరింగ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ, మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్ అండ్ ఆటోమేషన్ ఇంజనీరింగ్, మాన్యుఫాక్చరింగ్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, మాన్యుఫాక్చరింగ్ టెక్నాలజీ, మెకానికల్ అండ్ ఆటోమేషన్ ఇంజనీరింగ్, మెకానికల్ అండ్ మెకట్రానిక్స్ ఇంజనీరింగ్(ఆడిటివ్ మాన్యుఫాక్చరింగ్), మెకానికల్ అండ్ రైల్ ఇంజనీరింగ్, మెకానికల్ అండ్ స్మార్ట్ మాన్యుఫాక్చరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్(ఆటోమొబైల్), మెకానికల్ ఇంజనీరింగ్(ఇండస్ట్రీ ఇంటిగ్రేటెడ్), మెకానికల్ ఇంజనీరింగ్(మాన్యుఫాక్చరింగ్ ఇంజనీరింగ్), మెకానికల్ ఇంజనీరింగ్(ప్రొడక్షన్), మెకానికల్ ఇంజనీరింగ్(వెల్డింగ్ టెక్నాలజీ), మెకానికల్ ఇంజనీరింగ్ ఆటోమొబైల్, మెకానికల్ ఇంజనీరింగ్ డిజైన్, మెకట్రానిక్స్ ఇంజనీరింగ్, రోబోటిక్స్ అండ్ ఆటోమేషన్, ఆటోమేటివ్ మాన్యుఫాక్చరింగ్ టెక్నాలజీ, ఆటోమొబైల్ సర్వీసింగ్ వంటివన్నీ మెకానికల్ ఇంజనీరింగ్ పరిధిలోకే వస్తాయి.



కౌన్సెలింగ్ గైడెన్స్

కెరీర్ అవకాశాలు

పలు కంపెనీలు వీరికి జాబ్స్ ఇస్తున్నాయి. గోద్రేజ్, మహీంద్రా అండ్ మహీంద్రా, లారెన్స్ అండ్ టుబ్రో (ఎల్ అండ్ టి), కిర్లోస్కర్, థెర్మాక్స్, అశోక్ లేలాండ్, బీహెచ్‌ఈఎల్, ఇస్రో, కోల్ వంటి టాప్ పర్ఫార్మింగ్ కంపెనీలు వీరికి ఇచ్చే జాబ్స్ చాలా ఉపయోగకరంగా, వృత్తిలో ఎదిగేందుకు వీలు కల్పించే విధంగా ఉంటాయి. నిజానికి అకడమిక్ గ్యాప్‌ని పూరించేందుకు బీటెక్ కోర్సు తోడ్పడుతుంది. నైపుణ్యం, జాబ్‌లో ఇంప్రూవ్‌మెంట్‌కు అవసరపడుతుంది. అందుకే చదువుతున్నప్పుడే ఇండస్ట్రియల్ ఎక్స్‌పోజర్ చాలా అవసరం. లోతైన అవగాహన కోసం పీజీ చేస్తే ఇంకా మంచిది. మెకానికల్ ఇంజనీరింగ్‌లో లెక్కలేనన్ని అవకాశాలు ఎదురు చూస్తూ ఉంటాయి. సంబంధిత అవగాహన, నైపుణ్యాలను అనుసరించి విలక్షణమైన జాబ్స్‌ను పొందవచ్చు.

కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్: పెద్ద పెద్ద నిర్మాణాల్లో మరొక భవన నిర్మాణంలోనూ మెకానికల్ ఇంజనీర్ అవసరం ఉంటుంది. వెంటిలేషన్, కూలింగ్, హీటింగ్ వంటి పనులు అక్కడ ఉండే వారికి ఎలాంటి అపాయం కలుగని రీతిలో ఉండేందుకు మెకానికల్ ఇంజనీర్ల సూచనలు, సలహాలు అవసరమవుతాయి.

ఆటోమేటివ్ ఇంజనీర్: ఆటోమోటివ్ ఇండస్ట్రీలో వివిధ వాహనాల ఉత్పత్తి, డిజైనింగ్‌లో వీరి సేవలు అవసరమవుతాయి. ఇందులో మళ్లీ కస్టమర్, మిలిటరీ వాహనాలంటూ ప్రత్యేకంగానూ ఉంటాయి. సురక్షితంగా కొత్త ఫీచర్లు, ప్రత్యామ్నాయ ఇంధనాలు, ఏరోడైనమిక్స్ తదితరాల్లో మెకానికల్ ఇంజనీర్ల పాత్ర ఉంటుంది.

రోబోటిక్ ఇంజనీర్: రోబోటిక్స్ నిర్మాణం, ప్లాన్, నిర్వహణలో పాలుపంచుకోవాలి. డిజైన్, టెక్నాలజీకి తోడు హెల్త్‌కేర్, మెడికల్ డివైజ్‌ల కోసం రోబోట్లను విస్తృతంగా ఉపయోగిస్తున్నారు.

ప్రాసెస్ ఇంజనీర్: తార్కికంగా ఆలోచించడం, సరికొత్తగా చేయాలన్న ఆలోచన - అమలుపై ఆసక్తి ఉన్న మెకానికల్ ఇంజనీర్లు బీటెక్ తరవాత ప్రాసెస్ ఇంజనీరింగ్‌ను ఎంచుకోవాలి. సంబంధిత విధానాల మెరుగుదలలో ప్రాసెస్ ఇంజనీర్ల పాత్ర ఇతోధికంగా ఉంటుంది. వాటర్ అండ్ పవర్ సప్లయ్, ఫార్మాస్యూటికల్స్, డ్రగ్ మాన్యుఫాక్చరింగ్ ఇండస్ట్రీలో వీరి అవసరం చాలా ఉంటుంది.

మాన్యుఫాక్చరింగ్ ఇంజనీర్: వస్తువుల ఉత్పత్తికి అవసరమైన మెషీన్ల డిజైనింగ్ మాన్యుఫాక్చరింగ్ ఇంజనీర్ పరిధిలోకి వస్తుంది. మెషీన్ విభాగాలు వేటినైనా వీరే రూపొందిస్తారు. అప్లయిన్సెస్ నుంచి ఫుడ్ వరకు వాటికి అవసరమైన పరికరాలను ఉత్పత్తి చేయాల్సి ఉంటుంది.

ప్రాజెక్ట్ మేనేజర్: వివిధ పనులను ప్రాజెక్టులుగా మలిచి టీమ్‌లను సదరు సంస్థలు నియమిస్తాయి. వారందరితో సక్రమంగా పనిచేయిస్తేనే సదరు ప్రాజెక్ట్ పని పూర్తవుతుంది. ప్రాజెక్టుకు మేనేజర్‌గా అనుభవం బాగా ఉన్న వ్యక్తులను నియమిస్తారు. తమ టీమ్‌లోని సభ్యులతో సమర్థంగా పనిచేయించడమే కాదు, ఫలితాలను రాబట్టే పనిని వీరు చేయాల్సి ఉంటుంది. ఇందులోనూ ఎక్స్‌పీరియెన్స్‌డ్ మెకానికల్ ఇంజనీర్లు నేతృత్వం వహిస్తారు.

సర్వీస్ అండ్ మెయింట్‌నెన్స్ ఇంజనీర్: కస్టమర్ బిల్డింగ్‌లో వీరుంటారు. యంత్రాలు సమర్థంగా, నిరంతరాయంగా పనిచేసే విషయంలో నిమగ్నమై ఉంటారు. క్లయింట్ విజిట్స్, మెషీన్ల చెకింగ్, పనికిరాని వాటిని తొలగించి కొత్తవాటిని ఉంచడం వంటి పనులు ఉంటాయి.

మెటీరియల్స్ ఇంజనీర్: వివిధ యంత్రాల ఉత్పత్తిలో మెటీరియల్ సేకరణ, పరీక్షించడం, మోడిఫై, ఎవాల్యుయేషన్ పనులు ఉంటాయి.

కంట్రోల్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీర్: ఫ్యాక్టరీ లేదంటే పనిచేసే చోట పరిశోధన, డిజైన్, డెవలప్‌మెంట్, సిస్టమ్స్ ఇన్‌స్టలేషన్ పనులు ఉంటాయి. మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్ పక్కాగా జరిగేలా చూడాల్సిన బాధ్యత వీరిదే.

ప్రొఫెసర్స్, లెక్చరర్స్: మెకానికల్ ఇంజనీరింగ్‌లో మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ లేదంటే యూజీసీ నెట్/సీఎస్‌ఐఆర్ ఎగ్జామ్‌లో క్వాలిఫై అయితే ఇంజనీరింగ్ విద్యా సంస్థల్లో బోధకులుగా రాణించవచ్చు. అంటే అకడమిక్ వాతావరణంలో ఉండొచ్చు.

ప్రభుత్వ ఉద్యోగాలు: యూపీఎస్సీ నిర్వహించే ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీసెస్ ఎగ్జామ్ రాసి ఎంపికైతే ఆరంభంలోనే మంచి జీతం, అధికారిక హోదా తద్వారా సక్సెస్‌ఫుల్ కెరీర్‌ను నిర్మించుకోవచ్చు. ప్రభుత్వంలో నీటిపారుదల వ్యవస్థలు మొదలుకుని పలు ఇతర విభాగాల్లో మెకానికల్ ఇంజనీర్లు అవసరమవుతారు.

ఆంత్రప్రెన్యూర్‌షిప్: బాస్‌గా మారడం అన్నమాట. సొంతంగా పైకి ఎదగాలన్న ఆకాంక్ష ఉంటే అందుకు సొంత ఆలోచనలు తోడైతే ఇండిపెండెంట్‌గా యూనిట్ పెట్టుకోవచ్చు. ఒకరి కింద పనిచేయాల్సిన అవసరం ఉండదు. తానే మరికొందరికి ఉపాధి కల్పించవచ్చు.

ప్రయోజనాలు

మనిషి దైనందిన జీవితంతో ముడిపడినది మెకానికల్ ఇంజనీరింగ్. అందులో భాగంగా వివిధ పరిశ్రమల్లో తలెత్తే సమస్యల పరిష్కారంలో మెకానికల్ ఇంజనీర్లు విశిష్ట పాత్రను పోషిస్తారు. మెషీన్స్‌కు సంబంధించి మాన్యుఫాక్చరింగ్, డిజైనింగ్, మెయింట్‌నెన్స్, అనాలిసిస్ కాన్సెప్టులు బీటెక్ మెకానికల్ ఇంజనీరింగ్ కోర్సులో భాగం. ఈ నాలుగేళ్ల కోర్సు మెకానికల్ ఇంజనీరింగ్‌లో ఉజ్వల కెరీర్‌కు రహదారిని నిర్మిస్తుంది. మేథ్స్, ఫిజిక్స్, ఇంజనీరింగ్ గ్రాఫిక్స్, థియరీ ఆఫ్ మెకానిక్స్, మెషీన్ డ్రాయింగ్, కంప్యూటర్ గ్రాఫిక్స్ తదితరాలు కోర్సులో ఉంటాయి. మాన్యుఫాక్చరింగ్ రీసెర్చ్, డిజైన్ ఎక్విప్‌మెంట్‌కు సంబంధించి నైపుణ్యాల పెంపునకు పై అంశాల అధ్యయనం ఉపయోగపడుతుంది. సంబంధిత నైపుణ్యాలకు పదునుపెట్టుకోవడం ద్వారా మాత్రమే ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం లభిస్తుంది. వివిధ ఉత్పత్తులకు అవసరమైన యంత్రాల నిర్మాణం, మెరుగుదలలోనూ పాత్ర ఉంటుంది. మొత్తమ్మీద యంత్ర పురోగతితో మానవాభివృద్ధి ముడిపడి ఉందన్న అవగాహన ఉంటే సమాజంలో మెకానికల్ ఇంజనీర్ల అవసరం ఎంత అన్నది అర్థమవుతుంది. అవకాశాలకు ఆకాశమే హద్దు అన్న విషయమూ అవగతమవుతుంది.



ప్రొఫెసర్ ఎన్.వి.రమణారావు
డైరెక్టర్, ఎన్ఐటి రాయపూర్

సివిల్స్ ప్రిలిమ్స్ ప్రశ్నలు 'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.
లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/0hymA9Rలో చదవండి.

నవ్య | చిత్రజ్యోతి

రాయన్ రాక ఖాయం



హీరో ఇమేజ్‌ను పక్కనపెట్టి ఎలాంటి పాత్రలో అయినా ఇట్టే ఇమిడిపోయే నటనా చాతుర్యం ధనుశ్ సొంతం. తమిళ చిత్రాలతో మొదలైన ఆయన నట ప్రస్థానం హాలీవుడ్ దాకా చేరింది. కోట్లాది మంది అభిమానుల ఆదరణ సొంతం చేసుకుంది. 'ఇంత సాధించాం ఇక చాల్లే' అనుకోకుండా, ఎప్పటికప్పుడు కొత్త కథలు, విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకుల ముందుకొస్తున్నారు. ఆయన త్వరలో తన 50వ చిత్రం 'రాయన్'తో ప్రేక్షకుల ముందుకొస్తున్నారు. ఈ సినిమాను ధనుశ్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నారు. సందీప్ కిషన్ కీలకపాత్ర పోషిస్తున్నారు. సన్‌పిక్చర్స్ నిర్మిస్తోంది. మేకర్స్ మంగళవారం రిలీజ్‌డేట్‌ను ప్రకటించారు. జూలై 26న 'రాయన్'ను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఏషియన్ సురేశ్ ఎంటర్టైన్‌మెంట్ ఎల్ఎల్‌పి తెలుగు వెర్షన్‌ను విడుదల చేస్తోంది. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో ధనుష్ శక్తిమంతమైన లుక్‌లో కనిపించారు. కాళిదాస్ జయరామ్, ఎస్.జె సూర్య, సెల్వ రాఘవన్, అపర్ణ బాలమురళి, ధుషార విజయన్ ప్రధాన తారాగణం. ఏ.ఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ: ఓం ప్రకాశ్. ఎడిటర్: ప్రసన్న జికె

రవితేజ 75వ సినిమా!

స్వయంకృషితో స్టార్ ఎదిగిన నటుడు రవితేజ. కామెడీ టైమింగ్‌లో, విలక్షణమైన డైలాగ్ డెలివరీతో ఆడియన్స్‌ను ఆకట్టుకొన్న ఆయన కొత్త చిత్రం మంగళవారం ప్రారంభమైంది. ఇది ఆయనకు 75వ సినిమా కావడం విశేషం.



సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న శ్రీలీల క్లాప్ కొట్టి షూటింగ్ ప్రారంభించడం విశేషం. ఈ చిత్రంతో రచయిత భాను భోగవరపు దర్శకుడిగా పరిచయమవుతున్నారు. మెగాస్టార్ చిరంజీవి నటించిన 'వాల్తేరు వీరయ్య' చిత్రానికి మాటల రచయితగా, 'సామజవరగమన' సినిమాకు స్క్రీన్‌ప్లే రచయితగా పని చేసి మంచి గుర్తింపు పొందిన భాను భోగవరపు ప్రస్తుతం బాలకృష్ణ నటిస్తున్న 109వ చిత్రానికి మాటలు రాస్తున్నారు. ఆ చిత్రం నిర్మాణంలో ఉండగానే ఆయనకు దర్శకుడిగా అవకాశం రావడం గమనార్హం. పలు విజయవంతమైన చిత్రాలను నిర్మిస్తున్న సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ భారీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వినోదంతో కూడిన పూర్తి మాస్ పాత్రలో రవితేజను చూడాలని కోరుకుంటున్న ఆయన అభిమానులకు ఈ సినిమా ఫుల్ జోష్ ఇస్తుందని దర్శకనిర్మాతలు వెల్లడించారు. మంగళవారం నుంచే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ జరుగుతుందని తెలిపారు. ఈ చిత్రానికి మాటలు: నందు సవిరిగాన, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, ఛాయాగ్రహణం: విధు అయ్యన్న, సమర్పణ: శ్రీకర్ స్టూడియోస్.

సీనియర్ నటుడు అర్జున్ కుమార్తె వివాహం



సీనియర్ నటుడు అర్జున్ కుమార్తె ఐశ్వర్య వివాహం సోమవారం రాత్రి చెన్నైలో జరిగింది. అర్జున్ నిర్మించిన యోగాంజనేయస్వామి దేవాలయంలోనే ఈ పెళ్లి సంప్రదాయబద్ధంగా జరిగింది. తమిళ హాస్యనటుడు తంబి రామయ్య కుమారుడు ఉమాపతి పెళ్లి కొడుకు. కొన్ని తమిళ చిత్రాల్లో హీరోగా నటించారు. ఈ పెళ్లికి విశాల్, కార్తి, సముద్రఖని, కె.ఎస్.రవికుమార్, ఎస్.ఆర్.ప్రభు, విజయ్‌కుమార్ తదితరులు హాజరయ్యారు.

యేవమ్ అందరికీ మంచి బ్రేక్ ఇస్తుంది



చాందిని చౌదరి, వశిష్ట సింహా, భరత్‌రాజ్, ఆషు రెడ్డి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'యేవమ్'. ప్రకాశ్ దంతులూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రానికి నవదీప్, గోపరాజు నిర్మాతలు. ఈ శుక్రవారం సినిమా విడుదలవుతోన్న సందర్భంగా ప్రీ రిలీజ్ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హీరో విష్వక్ సేన్ మాట్లాడుతూ "నేను బాగా గౌరవం ఇచ్చే కోస్టార్స్‌లో చాందిని ఒకరు. పలువురు మహిళలు ఉన్న ఈ సినిమా టీమ్‌ను చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. అందరికీ ఈ చిత్రం మంచి బ్రేక్‌నిస్తుంది" అని అన్నారు. డైరెక్టర్ సందీప్ రాజ్ మాట్లాడుతూ "ఇదొక డిఫరెంట్ థ్రిల్లర్. ఇంటర్వెల్, పతాక సన్నివేశాలు ఊహించని విధంగా ఉంటాయి" అని చెప్పారు. "మనసుపెట్టి, నిజాయితీగా చేసిన ప్రయత్నం ఈ సినిమా" అని నిర్మాత నవదీప్ అన్నారు. చిత్ర దర్శకుడు ప్రకాశ్ దంతులూరి మాట్లాడుతూ "ఆసక్తికరంగా ఉండే వినోదాత్మక థ్రిల్లర్ 'యేవమ్'" అని చెప్పారు. చాందినీ చౌదరి మాట్లాడుతూ "ఇందులో నాది పోలీస్ పాత్ర అనగానే యాక్షన్ ఓరియెంటెడ్‌గా ఉంటుందని అనుకున్నాను. అయితే యాక్షన్‌తో పాటు అన్ని షేడ్స్ నా పాత్రలో ఉన్నాయి" అని చెప్పారు.

రౌడీ రిలీజ్‌కు రెడీ



కేజీఎఫ్ ఫేమ్ యశ్ హీరోగా నటించిన ఓ కన్నడ చిత్రం 'రాజధాని రౌడీ' పేరుతో తెలుగులో విడుదలవుతోంది. షీనా కథానాయిక. కేవీ రాజు దర్శకుడు. ఈ నెల 14న ఈ చిత్రం విడుదలవుతోంది. సంతోష్ ఎంటర్టైన్‌మెంట్స్ తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తోంది. ఈ సందర్భంగా నిర్మాత సంతోష్ కుమార్ మాట్లాడుతూ 'మాదక ద్రవ్యాలు, మద్యపానం బారినపడిన నలుగురు యువకులు తమ జీవితాలను ఎలా నాశనం చేసుకున్నారు అనే పాయింట్ చుట్టూ కథ సాగుతుంది. వినోదానికి చక్కటి సందేశాన్ని జోడించి తెరకెక్కించాం' అని తెలిపారు. 'ఈ చిత్రంలో ప్రకాశ్ రాజ్ పోలీస్ ఆఫీసర్‌గా కీలకపాత్రలో నటించారు. ముమైత్‌ఖాన్ పాత్ర ప్రేక్షకులను ఆశ్చర్యపరిచేలా ఉంటుంది' అని దర్శకుడు అన్నారు.

సీతాకోక చిలుకై ఎగిరింది



చిమటా రమేశ్‌బాబు స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించిన చిత్రం 'నేను కీర్తన'. రిషిత, మేఘన కథానాయికలు. సీ లక్ష్మీకుమారి నిర్మించారు. త్వరలో ప్రేక్షకుల ముందుకు తెచ్చేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ఇటీవలే ఈ చిత్రం నుంచి 'సీతాకోక చిలుకై ఎగిరింది మనసే' అంటూ సాగే యుగళ గీతాన్ని నిర్మాత సాయి రాజేశ్ చేతుల మీదుగా యూనిట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా రమేశ్‌బాబు మాట్లాడుతూ 'ఫస్ట్‌కాపీ సిద్ధమైంది. పాటలు, ఫైట్స్ మా చిత్రానికి ప్రత్యేకాకర్షణ. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తాం' అన్నారు.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/mv5nFAq లో చదవండి.

క్లైమాక్స్ గుర్తుండిపోతుంది



'సెహరి' సినిమాతో దర్శకుడిగా తొలి చిత్రంతోనే ప్రేక్షకుల దగ్గర మంచి మార్కులు కొట్టేశారు జ్ఞానసాగర్ ద్వారక. ఆయన దర్శకత్వం వహించిన రెండో సినిమా 'హరోం హర'. సుధీర్‌బాబు నటించిన ఈ చిత్రాన్ని సుమంత్.జి.నాయుడు నిర్మించారు. ఈ శుక్రవారం విడుదలవుతున్న సందర్భంగా దర్శకుడు జ్ఞానసాగర్ ద్వారక మీడియాతో ముచ్చటించారు. "యాక్షన్ సినిమాలు చేయడమంటే నాకు చాలా ఇష్టం. 'హరోంహర' ఒక న్యూ ఏజ్ కమర్షియల్ సినిమా. 1990ల నేపథ్యంలో సాగే ఈ పీరియాడికల్ చిత్రంలో చాలా మాస్ ఎలిమెంట్స్, ఎలివేషన్స్ ఉంటాయి. వాస్తవిక సంఘటనల ఆధారంగా ఈ కథను రాసుకున్నాను. ఇందులో ల్యాబ్ అసిస్టెంట్‌గా పనిచేసే కథానాయకుడు.. గన్ మేకింగ్ మొదలుపెట్టి పవర్‌ఫుల్ సుబ్రమణ్యంగా ఎలా మారాడన్నది సినిమా కథ. లవ్, యాక్షన్, ఎమోషన్, సెంటిమెంట్‌తో పాటు ఆధ్యాత్మిక అంశాలు కూడా ఉంటాయి. సినిమాలో సుధీర్‌బాబు నటన అద్భుతంగా ఉంటుంది. కుప్పం యాసలో ఆయన ఇరగదీశారు. సినిమాకు మ్యూజిక్, విజువల్స్ బాగా వచ్చాయి. ఈ సినిమా థియేటర్లలో చూస్తున్న ప్రేక్షకులకు మంచి అనుభూతిని ఇస్తుంది. క్లైమాక్స్ అయితే ప్రేక్షకులకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది" అని చెప్పారు.

కన్నడ హీరో దర్శన్ అరెస్టు



ప్రియురాలి కోసం ఓ వ్యక్తిని హత్య చేయించారన్న ఆరోపణలతో ప్రముఖ కన్నడ హీరో దర్శన్‌ను పోలీసులు అరెస్టు చేశారు. నటి పవిత్ర గౌడతో దర్శన్ సన్నిహితంగా ఉండేవారు. ఈ నేపథ్యంలో పవిత్రకు అసభ్యకర సందేశాలు పంపిన రేణుకాస్వామి (33) దారుణ హత్యకు గురయ్యారు. ఈ హత్య కన్నడ ఇండస్ట్రీని కుదిపేసింది. దర్శన్ సూచనల మేరకే ఈ హత్య జరిగినట్టు ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో మైసూర్‌లో దర్శన్‌ను, ఆయన ప్రియురాలు పవిత్ర గౌడను పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. దీంతో ఇప్పటివరకు రేణుకాస్వామి హత్య కేసులో సంబంధం ఉన్న మొత్తం 13 మందిని అరెస్టు చేసినట్టు మంగళవారం ప్రకటించారు. రేణుకాస్వామి ఓ మెడికల్ షాపులో పనిచేసేవాడు. ఆయన ఇటీవల పవిత్రగౌడపై సోషల్ మీడియాలో అసభ్య సందేశాలు పోస్టు చేశారని ఆరోపణలున్నాయి. ఇదే విషయాన్ని ఆమె నటుడు దర్శన్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో చిత్రదుర్గలోని దర్శన్ అభిమాన సంఘం ముఖ్యుడు రాఘవేంద్రకు సమాచారం ఇచ్చి, రేణుకాస్వామిని బెంగళూరుకు రప్పించారు. కామాక్షిపాళ్యలోని దర్శన్ అనుచరుడికి చెందిన కారుషెడ్‌లో ఈ నెల 8న రేణుకాస్వామిపై దాడి చేసి చంపేశారు. పోలీసులు దర్యాప్తులో 11 మంది అనుమానితులను అరెస్టు చేశారు. వారు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఈ హత్యతో సంబంధం ఉన్న దర్శన్, పవిత్రలను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో పవిత్రగౌడ ఏ1 కాగా, దర్శన్ ఏ2గా ఉన్నారు. వారిని మంగళవారం సాయంత్రం 24వ ఏసీఎంఎం కోర్టు ముందు హాజరు పరిచారు.

- బెంగళూరు (ఆంధ్రజ్యోతి)

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI
బుధవారం | 12-6-2024
Guntur | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru | గుంటూరు సిటీ



హత్యకు గురైన బాలుడు అమర్నాథ్‌గౌడ్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, పక్కన ఎమ్మెల్యే అనగాని తదితరులు (ఫైల్ ఫొటో)

ఆదరణ.. అభిమానం.. ఆహ్వానం

అరాచకంతో వైసీపీ చెలరేగగా.. అభిమానంతో తెలుగుదేశం ఆదరించింది. ఐదేళ్లుగా అధికార పార్టీని ఎదిరించడమే కాకుండా ఎన్నికల సమయంలో వైసీపీ రౌడీమూకలకు ఎదురు నిలిచి కూటమి అధికారంలోకి వచ్చేందుకు కృషి చేసిన వారిని టీడీపీ మరువలేదు. వైసీపీని ఎదిరించి బాధితులైన వారి సమక్షంలోనే ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయాలని చంద్రబాబు నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో వైసీపీ బాధితులకు టీడీపీ రాష్ట్ర కార్యాలయం నుంచి ప్రత్యేక ఆహ్వానాలు అందాయి. అరాచకాలు.. దాడులు.. దౌర్జన్యాలతో ఐదేళ్లుగా వైసీపీ మూకలు టీడీపీ నాయకులు, శ్రేణులే లక్ష్యంగా చెలరేగగా కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టే క్షణాల్లో ఆయా బాధితులకు అరుదైన గౌరవం దక్కింది. బుధవారం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారోత్సవం జరిగే అద్భుత ఘట్టాన్ని తిలకించాలని వైసీపీ బాధితులు ఉత్సుకతతో ఉన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి అందిన ఆహ్వానాల మేరకు బాధితులు వారివారి గ్రామాల నుంచి కేసరపల్లి బయల్దేరేందుకు మహదానందంగా వారంతా సిద్ధమై ఏర్పాట్లు చేసుకున్నారు.

ఈవీఎంను ధ్వంసం చేస్తున్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి (ఫైల్)




నంబూరి శేషగిరిరావు


చేర్రెడ్డి మంజుల


- వైసీపీ బాధితులను మరువని టీడీపీ
- నేటి కార్యక్రమానికి వైసీపీ బాధితులే అతిథులు
- ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పలువురికి ఆహ్వానాలు
- చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవంలో వారికి అరుదైన గౌరవం
- రాష్ట్రవ్యాప్తంగా 112 మందికి ఆహ్వానం.. వారిలో పల్నాడు నుంచి 89, బాపట్ల జిల్లా నుంచి ఇద్దరు

బాపట్ల (ఆంధ్రజ్యోతి)/ చీరాల, రేపల్లె, పిడుగురాళ్ల, దాచేపల్లి, రెంటచింతల, మాచర్ల టౌన్, జూన్ 11: గతంలో ఎన్నడూ జరగని విధంగా.. ఎవరూ చూడని రీతిలో.. ఎక్కడో ఫ్యాక్షన్ తరహా రాజకీయాలను.. వైసీపీ అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రమంతటా వ్యాపింపచేసింది. జగన్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే టీడీపీ శ్రేణులే లక్ష్యంగా దాడులతో వైసీపీ మూకలు చెలరేగిపోయాయి. ఐదేళ్ల వారి దాడులు, దౌర్జన్యాలు కొనసాగాయి. ప్రశాంత పల్లెలు అశాంతికి నిలయాలుగా మారాయి. వైసీపీ మూకల దాడుల కారణంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ మద్దతుదారులు ఆస్తులతో పాటు పలువురు ప్రాణాలు కూడా కోల్పోయారు. బాధితులకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు వైసీపీ దాడులను ప్రోత్సహించారు. బాధితులు నేరుగా రక్షణ కల్పించాలని పోలీస్‌స్టేషన్లకు వెళ్లినా గ్రామాలను వదిలి వెళ్లండి లేదంటే వైసీపీలో చేరండని సలహాతో సరిపెట్టేవారు. ఈ పరిస్థితుల్లో ఎందరో ముఖ్యంగా పల్నాడులో గ్రామాలను వదిలి వెళ్లిపోగా బాపట్ల, గుంటూరు జిల్లాల పరిధిలోని వారు వైసీపీని ఎదిరించి నిలిచారు. గురజాల నియోజకవర్గంలో వైసీపీ హయాంలో ప్రాణాలుకోల్పోయిన కేశవత్ రాజానాయక్, బత్తుల సుబ్బులు, సయ్యద్ జాన్, దోమతోటి విక్రమ్, పురంశెట్టి అంకులు, తమ్మిశెట్టి నీలకంఠబాబు, షేక్ అల్లీసా, బైలడుగు పిచ్చయ్య, మందా యోహాను, ఆసం నాగిరెడ్డి కుటుంబసభ్యులకు ప్రత్యేక ఆహ్వానాలు అందాయి. గత నెల 13న జరిగిన పోలింగ్ సందర్భంగా మాచర్ల నియోజకవర్గం పాలువాయి గేట్ బూత్‌లో పిన్నెలి రామకృష్ణారెడ్డి ఈవీఎం పగలగొట్టడం అడ్డుకున్న టీడీపీ ఏజెంట్ నంబూరి శేషగిరిపై దాడి ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. రెంటాల గ్రామంలో 239వ నంబర్ బూత్‌లో ఏజెంట్‌గా కూర్చోవడానికి వెళ్తున్న చేర్రెడ్డి మంజులపై బజార్లోనే గొడ్డలితో వైసీపీనేతలు దాడిచేసిన ఘటన కూడా సంచలనం సృష్టించింది. అడ్డుకోబోయిన మాజీ సర్పంచ్ భర్త కోటిరెడ్డిలతో పాటు పలువురిపై దాడికి పాల్పడ్డారు. టీడీపీ అభ్యర్థి బ్రహ్మ రెడ్డిపై కూడా దాడి చేశారు. వైసీపీ మూకల నుంచి సోదరికి అండగా నిలవబోయి బాపట్ల జిల్లా చెరుకుపల్లికి చెందిన పదో తరగతి విద్యార్థి అమర్నాథ్ గౌడ్ వైసీపీ మూకల చేతిలో అతి కిరాతకంగా హత్యకు గురయ్యాడు. ఇలాంటి బాధితుల పక్షాన టీడీపీ ఉంది. వారికి న్యాయం చేసేలా ఎన్నో ప్రయత్నాలు చేసింది. టీడీపీ వర్గీయులే కాకుండా అమాయకులు కూడా వైసీపీ బాధితులుగా ఉన్నారు. పచ్చజెండా కోసం ప్రాణం పెట్టిన వారిని మరవకుండా అధికారం చేపట్టే మధుర క్షణాలను వారి సమక్షంలోనే నిర్వహించాలని టీడీపీ అధినేత నిర్ణయించారు. టీడీపీ శ్రేణుల బలిదానం, వారి త్యాగాలతో రాష్ట్రంలో మళ్లీ పచ్చజెండా రెపరెపలాడుతోంది. చంద్రబాబు ప్రమాణస్వీకార కార్యక్రమానికి వైసీపీ బాధితులు ప్రత్యేక అతిథులుగా హాజరుకానున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ బాధితులు 112 మందిని గుర్తించి వారందరికీ టీడీపీ కేంద్ర కార్యాలయం నుంచి ఆహ్వానాలు పంపారు. వీరిలో పల్నాడు జిల్లా నుంచి 89 మంది, బాపట్ల జిల్లా నుంచి ఇద్దరు ఉన్నారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవానికి గురజాల నియోజకవర్గం నుంచి 11 మంది వైసీపీ బాధిత కుటుంబ సభ్యులకు ప్రత్యేక ఆహ్వానాలు అందాయి. వారి అభిప్రాయాలు..

గాయపడ్డాం.. గెలిచాం.. అదే ఆనందం

వైసీపీ పాలనలో ఇబ్బంది పడ్డాం. అనేక అవాంతరాలు ఎదుర్కొన్నాం. పార్టీని గెలిపించుకోవడానికి, శ్రేణులను కాపాడుకోవడానికి అష్టకష్టాలు పడ్డాం. చివరకు మే 13న పోలింగ్ రోజు వైసీపీ మూకలదాడిలో దారుణంగా గాయపడ్డాం. అయినా టీడీపీ అభ్యర్థుల గెలుపు కోసం బూత్‌ల వద్ద అలానే ఉన్నాం. అంతిమంగా విజయం సాధించాం. అదే మాకు సంతోషం. గాయాలు మానతాయి. కానీ మనసుకు తగిలిన గాయం మాత్రం అంత తొందరగా మానదు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారోత్సవం కోసం ఎదురుచూశాం. పార్టీ కోసం గాయపడిన మాకు ప్రత్యేక ఆహ్వానం రావడం ఆనందంగా ఉంది.. చంద్రబాబు అనే నేను.. అంటూ అధినేత చేసే ప్రమాణాన్ని విని ఆనందించేందుకు ఎదురుచూస్తున్నామని వైసీపీ బాధితులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కవ్వించి.. దాడులకు తెగబడ్డారు



అందరూ ఐకమత్యంగా ఉండి చీరాల కూటమి అభ్యర్థి కొండయ్యను గెలిపించుకుందామనుకున్నాం. పోలింగ్ రోజు వైసీపీ మూకలు కొందరు గ్రామానికి వచ్చి కవ్వింపు చర్యలకు పాల్పడుతూ దాడులకు తెగబడ్డారు. పలువురికి గాయాలయ్యాయి. అయినా నేను గాయాలకు కట్టుకట్టుకుని బూత్‌లో పోలింగ్‌కు వచ్చిన వారికి మనోధైర్యం చెప్తూ ఓటింగ్‌ను కొనసాగించా. పోలింగ్ అనంతరం ఆస్పత్రికి వెళ్లి చికిత్స పొందా. ఆ గాయాల్ని మరిచేలా చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ఆహ్వానం అందడం ఆనందంగా ఉంది.

- నక్కల పాండు, గ్రామ టీడీపీ అధ్యక్షుడు, గవినివారిపాలెం, చీరాల మండలం

గర్వంగా ఉంది



సోదరుడ్ని కోల్పోయి కష్టాల్లో ఉన్న కుటుంబాన్ని ఆదుకున్న చంద్రబాబు బుధవారం జరిగే ప్రమాణ స్వీకారోత్సవానికి మా కుటుంబాన్ని ఆహ్వానించడం గర్వంగా ఉంది. ఐదేళ్లలో వైసీపీ అవినీతి అరాచకాలతో రాజ్యమేలింది. సోదరినైన తనను వేధిస్తుండటాన్ని సహించలేక పోవడమే నా సోదరుడ్ని పెట్రోలు పోసి తగలబెట్టారు. గతేడాది జూన్ 16న జరిగిన ఈ దారుణ ఘటనపై టీడీపీ సహా పౌర సంఘాలు మొదలు ప్రతిఒక్కరూ స్పందించి మా కటుంబానికి న్యాయం చేయాలని నినదించినా అప్పటి సీఎం జగన్‌ను స్పందించలేదు. జూన్ 19న చంద్రబాబు మా కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ క్రమంలోనే చంద్రబాబు ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆహ్వానం అందింది.

- అమర్‌నాథ్‌గౌడ్ సోదరి హేమశ్రీ

చనిపోయానని వదిలేశారు



1990 నుంచి టీడీపీ కార్యకర్తను. ఇప్పటికే ఎన్నో కేసులు పెట్టారు. నాపై కేసులు ఉండడంతో మా నాన్న వలంటరీ రిటైర్‌మెంట్ ఉద్యోగం రాకుండా పోయింది. అయినా టీడీపీని వీడకుండా ఈ ఎన్నికల్లో జూలకంటి బ్రహ్మారెడ్డి కోసం పని చేశాం. పోలింగ్ రోజున పీడబ్ల్యూడీ కాలనీలో టీడీపీ నేత యెనుముల కేశవరెడ్డి ఇంటి వద్ద ఉండగా పిన్నెల్లి సోదరుడు రౌడీ గ్యాంగుతో వచ్చి వాహనంతో నన్ను తొక్కించారు. రోడ్డుపై పడిపోగా మారణాయుధాలతో దాడి చేశారు. ఈ దాడిలో కాళ్లు, చేతులు పూర్తిగా విరిగిపోయాయి. గొడ్డలితో తలపై నరికారు. చనిపోయాను అనుకొని వదిలేశారు. ప్రస్తుతం మంచానికే పరిమితమయ్యాను. కూటమి అధికారంలోకి రావడం, బ్రహ్మారెడ్డి ఎమ్మెల్యేగా గెలవడం సంతోషాన్ని కలిగించింది.

- ఆదూరి అలైక్యరావు, మాచర్ల మండలం, కంభంపాడు

టీడీపీకి అండగా ఉన్నాడని గొంతు కోశారు



పాతికేళ్లుగా టీడీపీకి, యరపతినేని శ్రీనివాసరావుకు అండగా ఉంటున్నాడనే అక్కసుతోనే పురంశెట్టి అంకులును కర్కశత్వంగా గొంతు కోశారు. సర్పంచ్‌గా, ఎంపీటీసీగా మా కుటుంబం పెదగార్లపాడు గ్రామానికి ఎంతో సేవ చేయడం వైసీపీ నేతలకు నచ్చలేదు. చంపిన వారి పేర్లు ఫిర్యాదులో పేర్కొన్నా వైసీపీ నేతలు కొందరు పోలీసుల అండతో కేసును నిర్వీర్యం చేశారు.

- పురంశెట్టి పున్నమ్మ, పెదగార్లపాడు

కూలీ డబ్బులడిగితే చంపేశారు



వడ్డెర కుటుంబాలకు క్వారీలలో పనే జీవనాధారం. చేసిన పనికి కూలీ డబ్బులు అడిగిన పాపానికి పేగులు బయటకు వచ్చేలా నీలకంఠబాబును పొడిచి పొడిచి చంపారు. నీలకంఠబాబుకు చిన్నతనంలోనే తల్లిదండ్రి చనిపోగా పెంచి పెద్దచేశాను. కొందరు వైసీపీ నేతల దుర్మార్గపు పనికి చేతికందొచ్చిన కొడుకును పోగొట్టుకున్నా. ఇప్పుడెన్నో అవస్థలు పడుతున్నా.

- మల్లెబోయిన అంజమ్మ, నడికూడి

ప్రమాణ స్వీకారోత్సాహం

- ఉమ్మడి గుంటూరు జిల్లావ్యాప్తంగా సంబరాలకు ఏర్పాట్లు
- నియోజకవర్గ కేంద్రాల్లో ఎల్ఈడీ స్క్రీన్ల ఏర్పాటు
- విద్యుత్ దీపాల వెలుగులతో ముస్తాబైన ప్రభుత్వ భవనాలు
- చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి తరలివెళ్లనున్న కూటమి శ్రేణులు


గుంటూరు, బాపట్ల, జూన్ 11(ఆంధ్రజ్యోతి): చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవం.. ఉమ్మడి గుంటూరు జిల్లా అంతటా సామాన్య ప్రజల నుంచి కూటమి శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వెల్లివెత్తుతున్నాయి. జూన్ 4న టీడీపీ-జనసేన- బీజేపీ కూటమి అఖండ విజయాన్ని సొంతం చేసుకున్నది మొదలు చంద్రబాబు ఎప్పుడు ప్రమాణ స్వీకారం చేస్తారా అని అటు ఆయా పార్టీల శ్రేణులు, ఇటు సాధారణ ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని కేసరపల్లి ఐటీ పార్కులో ప్రమాణ స్వీకారం జరుగుతున్నా జిల్లాలోని గ్రామాలు, పట్టణాల్లో ప్రజలు సంబరాలకు సిద్ధమయ్యారు. ఐదేళ్ల నిరంకుశ పాలనతో విసిగిపోయిన ప్రజలు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవాన్ని ప్రత్యక్షంగా తిలకించేందుకు పెద్దసంఖ్యలో తరలివెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. అయితే మోదీ, అమిత్‌షా, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఎన్‌డీఏ అధినేతలతో పాటు వివిధ దేశాల ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరు కానుండటంతో భద్రతా చర్యల్లో భాగంగా పాసులు ఉన్న వారినే అనుమతించనున్నారు. ప్రమాణ స్వీకారోత్సవ పండుగకు వెళ్లాలని ఉబలాటపడుతున్న వారు నిరుత్సాహానికి గురయ్యారు. ఈ క్రమంలో చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవాన్ని తిలకించేందుకు నియోజకవర్గ కేంద్రాల్లో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పండగ వాతావరణం ప్రతిబింబించేలా జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. వివిధ శాఖల కార్యాలయాలు కాంతులీనుతున్నాయి. కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లిలోని ఐటి పార్క్ సమీపంలో జరిగే ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజలందరూ చూసేందుకు వీలుగా జిల్లాలోని ముఖ్య కూడళ్లు, పురపాలక సంఘాలలోని ముఖ్య కూడళ్ళు , కళ్యాణ మండపాలలో ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేశారు. వైసీపీ పాలనలోని చీకటి రోజులను అధిగమించి అధికారాన్ని అందుకున్న టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ప్రత్యేకించి పల్నాడు ప్రాంతంలోని ఆయా పార్టీ శ్రేణులు, పీడితులైన సాధారణ ప్రజలు చంద్రబాబు ప్రమాణ స్వీకారాన్ని తమ ప్రమాణ స్వీకారంలా భావిస్తూ ఉబ్బి తబ్బిబ్బైపోతున్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో అన్ని విధాల చితికిపోయిన ప్రతి ఒక్క వర్గం చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారం చేసే అద్భుత ఘడియలకోసం ఎదురుచూస్తోంది. ఇక నుంచి తమకు మంచిరోజులు రానున్నాయని తమకు న్యాయం జరుగుతుందనేది వారి ఆశ.

విద్యుత్ వెలుగుల్లో బాపట్లలో ఎంపీడీవో, తహసీల్దారు కార్యాలయాలు



విద్యుత్ కాంతులీనుతున్న గుంటూరు కలెక్టరేట్





ఈఏపీసెట్‌లో సత్తా
- ఇంజనీరింగ్‌లో 1, 2, 5, 10 ర్యాంకులు
- అగ్రికల్చరల్ ఫార్మసీలోనూ అత్యధిక ర్యాంకులు

2 లో..

మంత్రివర్గంలో.. జిల్లాకు ప్రాధాన్యం
- లోకేశ్, సత్యప్రసాద్, మనోహర్‌లకు మంత్రి పదవులు ఖరారు

నాటిక పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం



మొదటి బహుమతిని అందుకుంటున్న నిశబ్దమా నీ ఖరీదు ఎంత నాటిక నిర్వాహకులు

పొన్నూరు టౌన్, జూన్ 11: పొన్నూరు కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి 23వ ఆహ్వాన నాటిక పోటీలు విజేతలకు మంగళవారం బహుమతులు అందచేశారు. నిశబ్దమా నీ ఖరీదు ఎంత నాటికకు మొదటి బహుమతి, ఇంద్రప్రస్థం నాటికకు ద్వితీయ బహుమతి, రైతే రాజు నాటికకు తృతీయ బహుమతిని అందించారు. అలాగే ఉత్తమ దర్శకుడిగా ఇంద్రప్రస్థం నాటిక దర్శకుడు ఎన్.రవీంద్రరెడ్డి అవార్డు అందుకున్నారు. ఉత్తమ నటుడు అవార్డును గోపరాజు విజయ్, ఉత్తమ నటి అవార్డును సురభి ప్రభావతి, ఉత్తమ హాస్యనటుడు అవార్డును షేక్ షఫీ, ఉత్తమ క్యారెక్టర్ అవార్డును బీసీహెచ్‌కే ప్రసాద్, ఉత్తమ ప్రతినాయకురాలు అవార్డుకు పి.హేమ, ఉత్తమ సంగీతం అవార్డును శ్రీతేజ అందుకున్నారు. విజేతలకు కళాపరిషత్ నిర్వాహకులు నగదు బహుమతులను మొమెంటోలను అందించారు.

వాహనాల రాకపోకల మళ్లింపు

● ఎస్పీ తుషార్ డూడీ


ఎస్పీ తుషార్ డూడీ

గుంటూరు, జూన్ 11: విజయవాడ దగ్గరలో వున్న కేసరపల్లి ఐటీ పార్కు వద్ద ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరవుతున్న నేపథ్యంలో గుంటూరు జిల్లా పరిధిలో ట్రాఫిక్ దారి మళ్లిస్తున్నట్లు ఎస్పీ తుషార్ డూడీ తెలిపారు. గుంటూరు నుంచి విజయవాడ వైపు వెళ్లే భారీ వాహనాలు హైవే లోనికి అనుమతించబోమని ఎస్పీ తెలిపారు.

● గుంటూరు నుంచి విశాఖపట్నం వైపు వెళ్ళు వాహనాలు బుడంపాడు జంక్షన్ వద్ద హైవే దిగి తెనాలి, వేమూరు, కొల్లూరు, వెల్లటూరు జంక్షన్, పెనుమూడి బ్రిడ్జ్, అవనిగడ్డ, పామూరు - గుడివాడ, హనుమాన్ జంక్షన్ మీదుగా వెళ్ళాలన్నారు. చెన్నై నుంచి వైజాగ్ వెళ్లే వాహనాలు బుడంపాడు- తెనాలి -వేమూరు-వెల్లటూరు -పెనుమూడి- అవనిగడ్డ- పామర్రు- గుడివాడ -హనుమాన్ జంక్షన్ మీదుగా వైజాగ్ వెళ్ళవలెను.

● చెన్నై వైపు నుంచి బాపట్ల, చీరాల వైపు వెళ్ళు అన్ని వాహనాలు గుంటూరు ఏటుకూరు అండర్ పాస్ కింద నుండి ప్రత్తిపాడు- పర్చూరు- చీరాల- బాపట్ల నుంచి 216 నేషనల్ హైవే మీదుగా వెళ్ళాలన్నారు.

● గుంటూరు నుంచి హైదరాబాద్ వైపు వెళ్ళు వాహనాలను పేరేచర్ల జంక్షన్ నుంచి సత్తెనపల్లి, పిడుగురాళ్ల మీదుగా హైదరాబాద్ వైపు వెళ్ళాలన్నారు. విజయవాడ వైపు అనుమతించబడవన్నారు. చెన్నై నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలు మేదరమెట్ల- అద్దంకి- పిడుగురాళ్ల మీదుగా హైదరాబాద్ వెళ్ళాలన్నారు. గుంటూరు నుంచి విజయవాడ వైపు ఎటువంటి వాహనాలు అనుమతించబడవన్నారు.

● చిలకలూరి పేట వైపు నుంచి హైదరాబాద్ వైపు వచ్చే వాహనాలు చిలకలూరి పేట వై జంక్షన్ (గుంటూరు) నుంచి చుట్టుగుంట, పేరేచర్ల మీదుగా వెళ్ళాలన్నారు. అత్యవసర వాహనాలను ఏ దారి నుంచి అయినా అనుమతిస్తామన్నారు. పోలీసు వారికి సహకరించాలని గుంటూరు జిల్లా ఎస్పీతుషార్ డూడి కోరారు.


బ్రాహ్మణపల్లి సమీపంలోని కబ్జాకు గురైన భూమి

భూ మాయపై ప్రత్యేక విచారణ

● కలెక్టర్, జేసీలను కోరిన ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల, జూన్11: వైసీపీ హయాంలో ప్రభుత్వ ప్రైవేటు భూములను ఇష్టానుసారంగా ఆక్రమణలు చేయడం, ఆన్‌లైన్‌లో పొందుపరచడంపై పూర్తి స్థాయిలో ప్రత్యేక విచారణ చేపట్టాలని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మంగళవారం పల్నాడు జిల్లా కలెక్టర్, జేసీలను కోరారు. గురజాల నియోజకవర్గంలో పిడుగురాళ్ల, దాచేపల్లి, మాచవరం, గురజాల మండలాల పరిధిలో కొందరు రెవెన్యూ ఉద్యోగులు నిషేదిత భూముల జాబితాలో వున్న సర్వే నెంబర్లను సైతం పక్కన పడేసి రిజిస్ట్రేషన్ జరిగేలా సహకరించడంతో పాటు ఆ తరువాత ఆన్‌లైన్‌లో నమోదు చేసిన వివరాలను పూర్తిగా విచారణ చేయాలని ఆదేశించారు. గడిచిన ఐదేళ్లుగా నియోజకవర్గ పరిధిలో జరిగిన భూముల ఆక్రమణలు వైసీపీ నేతల పేర్లతో డీకే పట్టాలు సృష్టించడం వంటి వాటితో పాటు పిడుగురాళ్ల తహసీల్దార్ కార్యాలయంలో కొందరు అధికారులు ఇష్టానుసార రీతిలో అడ్డదారిలో భూములను అయిన వారికి దారాదత్తం చేసిన వైనంపై కూడా విచారణ జరపాలన్నారు. బ్రాహ్మణపల్లి సమీపంలోని జడ్‌పి స్కూల్ పక్కనే వున్న 283/1 సర్వే నెంబరులో కోట్లాది రూపాయల విలువైన స్థలం మరొకరి పేరుతో బదలాయించడంతో పాటు పిడుగురాళ్ల బైపాస్ రోడ్డు సమీపంలో వున్న సర్వే నెంబరు 579లోను, కామేపల్లి సమీపంలోని 341/1 సర్వే నెంబరులో రెవెన్యూ రికార్డులను తారుమారు చేసిన విషయాలను పూర్తిస్థాయిలో వెలికితీయాలని ఆదేశించారు. ఇక్కడ పనిచేసి బదిలీపై వెళ్లిన తహసీల్దార్లు, డీటీలు, వీఆర్‌ఓలు మార్చిన పట్టాదారు పాస్‌పుస్తకాల హిస్టరీ కూడా బయటకు తీయాలని యరపతినేని రెవెన్యూ అధికారులకు సూచించడంతో గురజాల ఆర్‌డీఓ రమణాకాంత్‌రెడ్డి వెంటనే స్పందించి సంబంధిత రెవెన్యూ అధికారులను అప్పటి నుండి రెవెన్యూ దస్త్రాలను పరిశీలించేలా సిద్ధం చేయాలని ఆదేశించడంతో అక్రమాలకు పాల్పడిన కొందరు రెవెన్యూ అధికారుల్లో వణుకు మొదలైంది.

● కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని
● ఢిల్లీలో కేంద్ర మంత్రులతో బిజీ బిజీ

బాబు ప్రమాణ స్వీకారం తర్వాత బాధ్యతలు స్వీకరిస్తా


కేంద్ర మంత్రులను కలిసిన పెమ్మసాని దంపతులు

గుంటూరు, జూన్ 11(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమం ముగిసిన అనంతరం కేంద్ర సహాయ మంత్రిగా పూర్తిస్థాయి బాధ్యతలు తీసుకుంటాను అని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ కేంద్ర సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్‌చౌహాన్, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి, కమ్యూనికేషన్స్ కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య ఎం.సింధియాను ఢిల్లీలో డాక్టర్ పెమ్మసాని విడివిడిగా మంగళవారం కలిశారు. తమను కలిసేందుకు వచ్చిన పెమ్మసానిని ఇరువురు కేంద్రమంత్రులు ఆత్మీయంగా ఆహ్వానించారు. కేంద్ర మంత్రులకు పుష్పగుచ్ఛం ఇచ్చిన అనంతరం పెమ్మసాని శాలువాతో చిరు సత్కారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ ఇరువురు నాయకులను కలుసుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ సమస్యలపై త్వరలోనే పూర్తి వివరాలు అందజేస్తానని అలాగే గ్రామీణ అభివృద్ధితో పాటు కమ్యూనికేషన్స్, గుంటూరు పార్లమెంట్ పురోగతి దిశగా పని చేస్తానని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బుధవారం జరగబోయే చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం తాను పూర్తిస్థాయిలో కేంద్ర సహాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తానని ఈ సందర్భంగా కేంద్ర మంత్రులకు పెమ్మసాని వివరించారు. ఈ కార్యక్రమంలో పెమ్మసానితో పాటు ఆయన సతీమణి డాక్టర్ పెమ్మసాని శ్రీరత్న కూడా ఉన్నారు.

వర్సిటీ ఎదుట ఫ్లెక్సీ రగడ

● ఎట్టకేలకు ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన అధ్యాపకులు
● పోలీసుల ద్వారా దౌర్జన్యానికి వీసీ ప్రయత్నం
● తిప్పికొట్టిన వర్సిటీ అధ్యాపకులు


వర్సిటీ ఎదుట అధ్యాపకులు ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీ

పెదకాకాని, జూన్ 11: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట ఫ్లెక్సీ ఏర్పాటు చేసే విషయంలో వీసీ, అధ్యాపకుల మధ్య రగడ జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార సందర్భంగా వర్సిటీ అధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు సంయుక్తంగా మంగళవారం వర్సిటీ ఎదుట భారీ ఫ్లెక్సీ ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారు. అయితే వర్సిటీ ఎదుట అప్పటికే వీసీ ఫ్లెక్సీ ఏర్పాటు చేసి ఉంచారు. దీనిపైనే వర్సిటీ అధ్యాపకులు నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు కట్టారు. తాను ఏర్పాటు చేసిన ఫ్లెక్సీపై మరో ఫ్లెక్సీని ఏర్పాటు చేయడంపై వీసీ ఆగ్రహించారు. పోలీసులను పంపించి హడావుడి చేయించారు. అయితే వర్సిటీ అధ్యాపకులు ఎక్కడ తగ్గకుండా దగ్గరుండి ఈ ఫ్లెక్సీని ఏర్పాటు చేయించారు.

మంత్రివర్గంలో.. జిల్లాకు ప్రాధాన్యం

● లోకేశ్, మనోహర్‌కు మంత్రి పదవుల ఖరారు

గుంటూరు, జూన్11(ఆంధ్రజ్యోతి): చంద్రబాబు మంత్రివర్గంలో ఉమ్మడి గుంటూరు జిల్లాకు ప్రాధాన్యం లభించింది. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి, మంగళగిరి నుంచి భారీ మెజార్టీతో ఎన్నికైన నారా లోకేష్, జనసేన తెనాలి ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్‌కి మంత్రి పదవులను మంగళవారం ఉదయమే చంద్రబాబు ఖరారు చేశారు. దీంతో టీడీపీ, జనసేన శ్రేణులు ఆనందోత్సాహాలు వ్యక్తపరుస్తున్నాయి.

● నారా లోకేష్ 2014కు ముందే పార్టీలో బాధ్యతలు చేపట్టి కార్యకర్తలకు సంక్షేమ నిధిని ఏర్పాటు చేయడంతో పాటు అత్యధికంగా సభ్యత్వ నమోదు చేయించారు. దాంతో ఆయనకు ఎమ్మెల్సీ పదవిని ఇచ్చి అప్పట్లో చంద్రబాబు మంత్రివర్గంలోకి తీసుకొన్నారు. పంచాయతీరాజ్, ఐటీ శాఖ మంత్రిగా కీలక బాధ్యతలను లోకేష్ నిర్వహించారు. 2019లో పార్టీ ఓటమి పాలైన తర్వాత వీరోచితంగా పోరాడారు. ఇక తాను నిర్వహించిన యువగళం పాదయాత్రకు రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన లభించింది. అప్పుడే వైసీపీ ఓటమి ఖరారైంది. పాదయాత్ర సాగిన అన్ని నియోజకవర్గాల్లో వైసీపీ ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జ్‌లను తనదైన శైలిలో ఏకి పారేశారు. ఎవరైతే టీడీపీ కార్యకర్తలను వేధింపులకు గురి చేశారో వారందరి పేర్లను రెడ్‌బుక్‌లో నోట్ చేసుకొంటున్నట్లు చెప్పి నూతనోత్తేజాన్ని నింపారు.

● నాదెండ్ల మనోహర్ 2004లో రాజకీయ తెరంగేట్రం చేశారు. మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావుకు వారసుడిగా తెనాలి నుంచి వరుసగా 2004, 2009లో కాంగ్రెస్ తరుపున పోటీ చేసి విజయం సాధించారు. ఉమ్మడి రాష్ట్రంలో డిప్యూటీ స్పీకర్‌గా, స్పీకర్‌గా బాధ్యతలు సమర్ధంగా నిర్వహించారు. తెనాలి నియోజకవర్గం అభివృద్ధికి బాటలు వేశారు. రాష్ట్ర విభజనానంతరం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి జనసేనలో చేరి ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌కి అండగా ఉంటూ వచ్చారు. 2019లో పోటీ చేసి ఓటమి పాలైనా పవన్ కల్యాణ్‌ని ఆయన వీడలేదు. తెలుగుదేశం, బీజేపీల సహాయ సహకారాలతో 48 వేల పైచిలుకు మెజార్టీతో తెనాలి నుంచి అఖండ విజయాన్ని మనోహర్ సాధించారు. ఆయనకు కూడా చంద్రబాబు తన మంత్రివర్గంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ సిఫార్సు మేరకు చోటు కల్పించారు.

అర్ధరాత్రి విడుదలైన మంత్రి పదవుల లిస్టులో అనగాని పేరు

లోకేష్, మనోహర్‌తో పాటు ఉమ్మడి గుంటూరు జిల్లాలో మరో ఇద్దరు ఎమ్మెల్యేలకు కూడా మంత్రి పదవులు లభించే అవకాశం ఉన్నట్లు మొదట వార్తలు వచ్చినప్పటికీ, రాత్రి ఒంటి గంట తర్వాత విడుదల చేసిన లిస్టులో రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్‌కు మంత్రి వర్గంలో చోటు కల్పించారు.

జగన్ హేళనే చంద్రబాబుకు ఆశీర్వాదం


జోసఫ్ మోసిగంటి

పొన్నూరుటౌన్, జూన్ 11: జగన్మోహన్‌రెడ్డి హేళన చంద్రబాబుకు ఆశీర్వాదంగా మారిందని జీసెఎస్ బిలీవర్స్ అసోసియేషన్ చైర్మన్ ప్రొఫెసర్ జోసఫ్ మోసిగంటి మంగళవారం అన్నారు. ఎన్నికల్లో విజయం సాధించిన చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు కక్ష తీర్చుకోకుండా ప్రజల అభీష్టం మేరకు పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఇంత గొప్ప విజయానికి ఇచ్చింది సేవ చేయటానికి మాత్రమేనన్నారు. కార్యకర్తలు కూడా అధినేతల అంతరంగాన్ని అర్థం చేసుకుని ప్రజలకు సేవ చేయాలన్నారు. జగన్మోహన్ రెడ్డి అహంకారం ప్రదర్శించినందుకు ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదన్నారు. అహంకారాన్ని, రౌడీయిజాని గానీ సహించే స్థితిలో ప్రజలు లేరన్నారు. ప్రజల అభీష్టం మేరకు పాలకులు కుల మతాలకు అతీతంగా పనిచేసి సమన్యాయం చేయాలని జోసఫ్ మోసిగంటి కోరారు.

ఈఏపీసెట్‌లో సత్తా

● ఇంజనీరింగ్‌లో 1, 2, 5, 10 ర్యాంకులు
● అగ్రికల్చరల్ ఫార్మశీలోనూ అత్యధిక ర్యాంకులు

గుంటూరు(విద్య), జూన్ 11: ఇంజనీరింగ్, ఫార్మశీ, అగ్రికల్చరల్ కళాశాలల్లో ప్రవేశం కోసం ఏపీ ఉన్నత విద్యామండలి మంగళ వారం విడుదల చేసి ఈఏపీసెట్ (ఆంధ్ర ప్రదేశ్ ఇంజనీరింగ్, అగ్రికల్చరల్ అండ్ ఫార్మశీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్)లో ఉమ్మడి గుంటూరు జిల్లా విద్యార్థులు సత్తాచాటారు. రాష్ట్రస్థాయిలో ఇంజనీరింగ్ విభాగంలో 1, 2, 5, 10 ర్యాంకులు సాధించారు. ఫార్మశీ, అగ్రికల్చరల్ విభాగాల్లోనూ 100లోపు అత్యధిక ర్యాంకులు సాధించారు. గుంటూరు జిల్లాకు చెందిన ఎం.జిష్ణుసాయి రాష్ట్రస్థాయిలో మొదటిర్యాంకు, ఎం.సాయి యశ్వంత్ రెడ్డి 2వ ర్యాంకు, కె.మనీష్‌చౌదరి 5వ ర్యాంకు, కె.ప్రభాస్ 10వ ర్యాంకు సాధించారు. అగ్రికల్చరల్, ఫార్మశీ విభాగంలో గుంటూరుకి చెందిన మోచర్ల శ్రీచరితసాయి 29వ ర్యాంకు, తాడేపల్లికి చెందిన గరువ వెంకటేశ్వరరెడ్డి 57వర్యాంకు, గుంటూరు ఎన్జీవో కాలనీకి చెందిన సయ్యద్ రాయన్ అహ్మద్ 88వ ర్యాంకు, ఏటీ అగ్రహారానికి చెందిన పులిజల స్వర్ణలహరి 95వ ర్యాంకు సాధించారు.

బాపట్ల జిల్లా నుంచి: అగ్రికల్చరల్, ఫార్మశీ విభాగంలో అమృతలూరు మండలం మొవర్రు గ్రామానికి చెందిన కోడాలి రామగోపాల్ 67వ ర్యాంకు, పాకనాటి ప్రమోద్‌చంద్ర(చినగంజాం) 80వ ర్యాంకు, రావిపాటి రాజశ్రీవర్ధన్ (చుండూరు) 83వ ర్యాంకు, నరహరి రోహిత్‌శివశంకర్(చినగంజాం) 95వ ర్యాంకు, చిలకల శరవర్ కుమార్‌రెడ్డి(చీరాల) 74 ర్యాంకు సాధించారు. ఇక పల్నాడు జిల్లా నుంచి చిటిమిటి జాహ్నవి(నరసరావుపేట) 84వ ర్యాంకు సాధించారు.

కోనూరు యువకుడు లండన్‌లో మృతి


గుంటుపల్లి సాయి రామ్(ఫైల్)

అచ్చంపేట, జూన్ 11: పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం కోనూరు గ్రామానికి చెందిన యువకుడు గుంటుపల్లి సాయి రామ్ లండన్‌లో మృతి చెందాడు. వివరాలు కింది విధంగా ఉన్నాయి.. కోనూరుకు చెందిన ఏడుకొండలు, అన్నపూర్ణమ్మ దంపతులకు కిరణ్ సాయి, సాయి రామ్ ఇద్దరు సంతానం. సాయిరామ్ 2021లో లండన్‌లోని హీట్‌ఫోర్డు షైర్ యూనివర్సిటీలో ఉన్నత చదువుల నిమిత్తం వెళ్ళాడు. ప్రస్తుతం మాంచస్టర్‌లోని స్టోర్‌లో పనిచేస్తున్నాడు. ఈ నెల 2న లండన్ బీచ్‌కి వెళ్ళి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. మృతదేహం అన్ని లాంఛనాలు పూర్తి చేసుకొని ఇండియాకు రావటానికి నాలుగు వారాలు పట్టే అవకాశం ఉందని బంధువులు తెలిపారు. కోనూరులో విషాద చాయలు అలముకున్నాయి.

వైసీపీ గెలుస్తుందని రూ.30లక్షల బెట్టింగ్

● కుటుంబ సభ్యులతో మనస్పర్థలు ● మనస్తాపంతో పురుగుమందు తాగి ఆత్మహత్య


ఆత్మహత్య చేసుకున్న వజ్రాల సుబ్బారెడ్డి

యడ్లపాడు, జూన్ 11: ఎన్నికల బెట్టింగ్‌కు ఓ వ్యక్తి బలైపోయాడు. వైసీపీ గెలుసుంతందని రూ.30లక్షలకు పైగా బెట్టింగ్ కాశాడు. పార్టీ ఓడిపోయి డబ్బులు పోవడంతో పాటు కుటుంబసభ్యుల సూటిపోటి మాటలకు తట్టుకోలేక మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళితే.. ప్రత్తిపాడు మండలం పాతమల్లాయపాలెంకు చెందిన వజ్రాల సుబ్బారెడ్డి(43)కి సుమారు 18ఏళ్ళ క్రిందట తాడికొండ మండలం పెదపరిమి గ్రామానికి చెందిన వరలక్ష్మితో వివాహం జరిగింది. ఏడేళ్ళ క్రిందట పాతమల్లాయపాలెం నుంచి పెదపరిమికి వలస వెళ్ళి అక్కడే నివాసం ఉంటూ వ్యవసాయం చేస్తున్నాడు. వైసీపీ అభిమాని అయిన ఆయన ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసీపీ గెలుస్తుందని సుమారు రూ.30లక్షలకు పైగా బెట్టింగ్ కట్టాడు. పార్టీ ఘోరంగా ఓడిపోవడంతో బెట్టింగ్‌లో పెట్టిన డబ్బులు పోయాయి. దీనితో మనస్తాపం చెందిన సుబ్బారెడ్డి సోమవారం ఉదయం పాతమల్లాయపాలెం వెళుతున్నానంటూ ఇంట్లో చెప్పి ద్విచక్రవాహనంపై బయలుదేరాడు. అయితే మంగళవారం ఉదయం యడ్లపాడు మండలం బోయపాలెం ఈద్గా సమీపంలోని కొండవీడు కొండల వద్ద ఓ బండరాయిపై విగత జీవిగా పడి ఉండడం స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, కుటుంబ సభ్యులు శీతలపానీయంలో పురుగుల మందు కలుపుకుని తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు గుర్తించారు. అయితే పోలీసులు మాత్రం గత కొంతకాలంగా ఆర్థికసమస్యలతో తన భర్త సతమతమవుతున్నాడని, ఈ నేపథ్యంలోనే ఆత్మహత్యకు పాల్పడినట్లు భార్య వరలక్ష్మి తమకు ఫిర్యాదు చేసిందని, ఆ మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎన్నికల ఘర్షణలో 41 మంది అరెస్టు

మాచర్లటౌన్, జూన్ 11: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మాచర్ల నియోజకవర్గంలో జరిగిన ఘర్షణలో 41 మందిని అరెస్టు చేసినట్లు మాచర్ల రూరల్ సీఐ సురేష్ తెలిపారు. వెల్దుర్తి మండలంలోని కొత్త పుల్లారెడ్డిగూడెం గ్రామంలో జరిగిన దాడుల్లో 143, 147, 427, 448, 324, 354, 506, 326, 307రైడ్149 ఐపీసీ సెక్షన్ల కింద 20 మందిపై కేసులు నమోదుచేసి నిందితులను కోర్టులో హాజరుపరిచి, నెల్లూరు సబ్‌జైల్‌కు రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. అలాగే గొట్టిపాళ్లలో ఐసీపీ సెక్షన్ 143, 147, 324, 427రైడ్149 ఐపీసీ సెక్షన్ 3(1), (ఆర్) (ఎస్), 3 (2) (వీఏ) ఎస్సీ, ఎస్టీ పీవోఏ యాక్ట్ 2015 కేసులో 9 మంది నిందితులను గురజాల డీఎస్పీ అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచామని, వీరిని నెల్లూరు సబ్‌జైల్‌కు రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. అలాగే మాచర్ల మండలం రూరల్‌స్టేషన్ పరిధిలోని కంభంపాడులో జరిగిన ఘర్షణలో క్రైం నంబరు 143, 147, 148, 324, 506 ఆర్‌బైడబ్ల్యూ 149 ఐపీసీ సెక్షన్ కింద 12 మందిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా వీరిని నెల్లూరి సబ్‌జైల్‌కు రిమాండ్‌కు తరలించినట్లు సీఐ సురేష్ చెప్పారు.

9 మంది వైసీపీ నేతల అరెస్టు

రెంటచింతల, జూన్ 11: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 9 మంది వైసీపీ నేతలను మంగళవారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ ఆంజనేయులు చెప్పారు. గత నెల 12వ తేదీన టీడీపీ తరఫున పోలింగ్ ఏజెంట్లు అయిన మల్లయ్య యాదవ్, సిద్ధయ్యలపై దాడి చేసిన ఘటనలో వీరంతా నిందితులన్నారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ కల్యాణ్ వీరందరికీ 14 రోజులపాటు గుంటూరు సబ్‌జైల్‌కు రిమాండ్ విధిస్తూ ఆదేశించినట్లు ఎస్ఐ ఆంజనేయులు చెప్పారు.

రేషన్ బియ్యం తరలింపును అడ్డుకున్న టీడీపీ నేతలు


పొన్నూరు పోలీసుల అదుపులో ఉన్న రేషన్ బియ్యం తరలిస్తున్న లారీ

పొన్నూరుటౌన్, జూన్11: అర్ధరాత్రి గుట్టుచప్పుడు కాకుండా రేషన్ బియ్యం తరలిస్తున్న లారీని గ్రామస్తులు, టీడీపీ నాయకులు అడ్డుకుని రూరల్ పోలీసులకు అప్పచెప్పిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం మండల పరిధిలోని మన్నవ గ్రామంలో రేషన్ బియ్యాన్ని అర్ధరాత్రి తరలిస్తున్నారనే సమాచారంతో గ్రామస్తుల సహకారంతో టీడీపీ నాయకులు అడ్డుకున్నారు. ఏపి 07 టిఎం 7816 నెంబరు గల లారీలో రేషన్ బియ్యం బస్తాలకు సంబంధించిన స్థానికులు లారీ డ్రైవర్‌ను నిలదీయగా పొన్నూరు తరిలిస్తున్నట్లు చెప్పాడు. వాహనాన్ని అడ్డుకున్న గ్రామస్తులు రూరల్ పోలీసులకు సమాచారం అందించారు. రూరల్ ఎస్సై భార్గవ్ లారీని అదుపులోకి తీసుకుని అందులో 54 క్వింటాల రేషన్ బియ్యం బస్తాలను గుర్తించారు. వాహనాన్ని రూరల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి నిర్వాహకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య


వెంకటేశ్వర్లు (ఫైల్)

వెల్దుర్తి, జూన్11: ఆర్థిక ఇబ్బందులు తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని రచ్చమలపాడులో మంగళవారం జరిగింది. గ్రామానికి చెందిన ఐటంరాజు వెంకటేశ్వర్లు(50) తనకున్న మూడెకరాలతోపాటు మరికొంత పొలాన్ని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేశాడు. మూడేళ్లుగా పత్తి, మిర్చి సాగు చేశాడు. పంట దిగుబడి సరిగా రాకపోవడంతో సుమారు 30 లక్షల మేర అప్పులు పేరుకుపోయాయి. దీంతో మనస్తాపం చెంది ఇంట్లో ఎవరూలేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా ప్రదేశానికి చేరుకొని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతునికి భార్య అంజమ్మ, ముగ్గురు సంతానం ఉన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.30 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	147, 156,167
చికెన్ విత్ స్కిన్	284.00
చికెన్ స్కిన్ లెస్	294.00

29,300 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, జూన్ 11(ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు మంగళవారం 34,438 టిక్కీల మిర్చి విక్రయానికి రాగా అందులో 29,300 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్‌కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 12,841 టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			తెల్లకాయలు	5000	10000
334	8000	18000	**ఏసీ కామన్ వెరైటీ**		
నెంబరు. 5	8000	16600	334	8000	17000
273	11000	15000	నెంబరు. 5	14000	14000
341	8000	17500	341	8000	16000
4884	--	--	4884	9000	18500
సూపర్ 10	--	--	సూపర్ 10	--	--
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			**ఏసీ స్పెషల్ వెరైటీ**		
తేజ	8000	19500	తేజ	8000	19500
బ్యాడిగి	8000	17500	బ్యాడిగి	11000	19000
దేవనూరుడీలక్స్	8000	15500	తెల్లకాయలు	6500	10000

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ


కేక్ కట్ చేస్తున్న మన్నవ మోహనకృష్ణ

మనసున్న మహారాజు నందమూరి బాలకృష్ణ

● టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ

గుంటూరు, జూన్ 11(ఆంధ్రజ్యోతి): ప్రజలకు సేవ చేయాలనే తపన తప్ప మరో ధ్యాస లేని మనసున్న మనిషి నందమూరి బాలకృష్ణ అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ అన్నారు. మన్నవ మోహనకృష్ణ యువసేన ఆధ్వర్యంలో బాలకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పుట్టినరోజు వేడుకలకు భారీగా హాజరైన అభిమానుల సమక్షంలో మోహనకృష్ణ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హ్యాట్రిక్ హీరో, హ్యాట్రిక్ ఎమ్మెల్యే అయ్యారని అన్నారు. భారతదేశంలోనే అగ్రగామిగా నిలిచిన బసవతారకం హాస్పిటల్లో ఎంతో మందికి వైద్యాన్ని అందించి, ఒక స్ఫూర్తిదాయకంగా అందరి మనస్సులో ఉండిపోయిన వ్యక్తి బాలకృష్ణ అని కొనియాడారు. సినీ, సేవా, రాజకీయ రంగంలో నందమూరి బాలకృష్ణ జైత్రయాత్ర ఇలానే కొనసాగాలని మన్నవ మోహనకృష్ణ ఆకాంక్షించారు.

చంద్రబాబు సీఎం కావడం ఆంధ్రుల అదృష్టం

● టీడీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు వేములకొండ

గుంటూరు, జూన్ 11(ఆంధ్రజ్యోతి): నిత్యకృషీవలుడైన చంద్రబాబునాయుడు రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఆంధ్రప్రదేశ్ ప్రజల అదృష్టమని టీడీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ అన్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రి అభ్యర్థిగా జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రకటించిన సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో బీసీ నాయకులు హిందూ కాలేజీ సెంటర్లోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల శ్రేయస్సుకై నిరంతరం తపించే నిత్య కృషీవలుడు నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి అభ్యర్థిగా పవన్ కళ్యాణ్ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేసారు. కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ బీసీ నాయకుడు డాక్టర్ నిమ్మల శేషయ్య, చావలి శ్రీనివాసరావు, హనుమంత రాజు, రాచకొండ లక్ష్మయ్య, సూరే శ్రీనివాస్, దేవేళ్ళ మల్లికార్జునరావు, వేంపాటి విజయలక్ష్మి, మేకపోతుల సోమశేఖర్, గుంటి నరసింహారావు, దాసరి రావణ్, మోకరాల రాము, నల్లమేకల శ్రీనివాసరావు, మహేంద్ర తదితర బీసీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు


చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న వేములకొండ శ్రీనివాస్, శేషయ్య తదితరులు

జగన్ పాలనలో ఉద్యోగులకు తీవ్ర నష్టం

● ప్రభుత్వ ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ చాంద్ బాషా

గుంటూరు(తూర్పు), జూన్ 11 : జగన్ పాలనలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు తీవ్ర ఆర్థిక నష్టం జరిగిందని ప్రభుత్వ ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ చాంద్ బాషా అన్నారు. మెడికల్ కళాశాల ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు జరిగిన నష్టాన్ని నూతన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భర్తీ చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా 2020లో పీఆర్సీలో మోసపూరిత హామీ వల్ల ఉద్యోగులు అన్ని విధాలుగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రివర్స్ పీఆర్సీ పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఒక ఇంక్రిమెంట్ ఇవ్వాలని ముఖ్యమంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సంఘ సభ్యులు శివారెడ్డి, కరీముల్లా, పెదరత్తయ్య, ముప్వ శ్రీనివాసరావు, జాన్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చాంద్‌బాషా, పాల్గొన్న సంఘ సభ్యులు

కూటమి విజయంతో నెరవేరిన ప్రజల ఆకాంక్ష

గుంటూరు, జూన్ 11 : ముఖ్యమంత్రిగా చంద్రబాబు వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్న ప్రజల ఆకాంక్ష కూటమి విజయంతో నెరవేరిందని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి అన్నారు. అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకుడిగా ఎంతో అనుభవం ఉన్న చంద్రబాబు సారథ్యంలో రాష్ట్ర అభివృద్ధి పథంలో దూసుకుపోతుందనటంలో ఎటువంటి సందేహం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పూర్తి కావటం సాధ్యమవుతుందన్నారు. గెలుపు నేర్పుతున్న పాఠాలను సక్రమంగా స్వీకరించి ముందడుగులు వేస్తే ప్రజలు ఇచ్చిన తీర్పుకి న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో చంద్రయ్య, సింగరయ్య, మల్లేశ్వరరావు తదితరులున్నారు.

దేపూరు భారతికి సీహెచ్ సాంబయ్య స్మారక పురస్కారం


దేపూరు భారతికి అవార్డును ప్రదానం చేస్తున్న నిర్వాహకులు

గుంటూరు (తూర్పు), జూన్ 11 : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై ఆత్మీయ ఆర్ట్స్ థియేటర్, సిహెచ్ సాంబయ్య స్మారక పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో 15వ వార్షికోత్సవం సాంబయ్య 30 వ వర్ధంతి సందర్భంగా మంగళవారం శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ దేపూరు భారతికి విద్యాదాత సీహెచ్ సాంబయ్య స్మారక అవార్డుతో సత్కార సభ జరిగింది. సభకు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సీహెచ్ భాస్కరరావు అధ్యక్షత వహించారు. అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఏఎస్ రామకృష్ణ, ఆలయ కమిటీ అధ్యక్షుడు సీహెచ్ మస్తానయ్య, రాష్ట్ర స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ (కో-ఆర్డినేషన్) పయ్యావుల పార్వతి, హిందీ పండితులు పారేపల్లి భార్గవరామ్ దుర్గాప్రసాద్, ప్రముఖ పారిశ్రామికవేత్త సీహెచ్ చైతన్య తదితరులు పాల్గొని దేపూరు భారతిని సాంబయ్య పురస్కారంతో ఘనంగా సత్కరించారు. సభలో ఇటీవల వెలువడిన పదో తరగతి పరీక్షా ఫలితాలలో రాష్ట్ర ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థిని ఆకుల వెంకట నాగసాయి మనస్వికి రూ.10 వేల నగదు పురస్కారంతో ఆత్మీయ సత్కారం జరిగింది. సభానంతరం నాట్యాచారిణి లేఖ్యాభరణి బృందం పలు కీర్తనలకు కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

ప్రభుత్వ కార్యాలయాలకు విద్యుత్ శోభ


విద్యుత్ కాంతులీనుతున్న జిల్లా పోలీసు కార్యాలయం

గుంటూరు సిటీ, జూన్ 11 : రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బుధవారం ఉదయం 11.27 నిమిషాలకు ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పండగ వాతావరణం ప్రతిబింబించేలా జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం, జిల్లా ఎస్పీ కార్యాలయం, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం, నగరపాలక సంస్థ కార్యాలయం, గాంధీ పార్క్‌తో పాటు వివిధ శాఖల కార్యాలయాలలో విద్యుత్ దీపాల ఏర్పాటుతో వెలుగులు కాంతులీనుతున్నాయి. అదేవిధంగా కృష్ణా జిల్లా గన్నవరం మండలం, కేసరపల్లి గ్రామంలోని ఐటి పార్క్ సమీపంలో జరిగే ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజలందరూ చూసేందుకు వీలుగా జిల్లాలోని ముఖ్య కూడళ్ళ, మున్సిపల్ కార్పొరేషన్, పురపాలక సంఘాలలోని ముఖ్య కూడళ్ళు , కళ్యాణ మండపాలలో ఎల్‌ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు.


విద్యుత్ వెలుగుల్లో మునిసిపల్ కార్పొరేషన్

ప్రమాణస్వీకారంపై ఎల్‌ఈడీ స్క్రీన్‌ల ఏర్పాటు

గుంటూరు(కార్పొరేషన్), జూన్ 11 : ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకార కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని ప్రజలు తిలకించేందుకు బుధవారం గుంటూరు నగరంలో 14 ప్రాంతాల్లో ఎల్‌ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేశామని నగర కమిషనర్ కీర్తి చేకూరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేయనున్నారని, ప్రమాణ స్వీకార కార్యకమాన్ని నగర ప్రజలు తిలకించడానికి వీలుగా గుంటూరు నగరంలోని ప్రధాన కూడళ్ళు అయిన బస్టాండ్ వద్ద గల ఎన్.టి.ఆర్. సర్కిల్, బారా ఇమాం పంజా సెంటర్, పొన్నూరు రోడ్‌లోని తూర్పు ఎమ్మెల్యే కార్యాలయం వద్ద, మాయా బజార్ సెంటర్, పాత గుంటూరు ఆంజనేయ స్వామి గుడి వద్ద, హిమని సెంటర్, ఏటుకూరు రోడ్డులోని కన్యకాపరమేశ్వరి అమ్మవారి గుడి వద్ద, నాజ్ సెంటర్, డొంకరోడ్‌లోని ఓంకారం గుడి వద్ద, ఎన్టీఆర్ స్టేడియం, శ్రీనివాసరావుపేటలోని పశ్చిమ నియోజకవర్గ ఎంఎల్‌ఏ కార్యాలయం వద్ద, గుజ్జనగుండ్ల సెంటర్, అమరావతి రోడ్డు, మిర్చి యార్డు వద్ద ఎల్‌ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం, గాంధీ పార్క్‌లను విద్యుత్ దీపాలతో అలంకరణ చేయడం జరిగిందన్నారు.


విద్యుత్ కాంతులతో జిల్లా పరిషత్ కార్యాలయం, జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయం

పూర్తిగా దెబ్బతిన్న భవన నిర్మాణరంగం

● ఆరు నెలలు గడిచినా భవన నిర్మాణానికి అనుమతులు రావడం లేదు
● ఓసీ రిలీజ్, మార్ట్‌గేజ్ రద్దుకు భారీగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారు
● మున్సిపల్ అధికారులు అవినీతి, అక్రమాలు భారీగా పెరిగిపోయాయి
● విలేకరుల సమావేశంలో నరేడ్కో, క్రెడాయ్ నాయకుల ఆవేదన

గుంటూరు(కార్పొరేషన్), జూన్ 11: గుంటూరులో భవన నిర్మాణరంగం పూర్తిగా దెబ్బతిని పోయిందని, అందుకు ప్రధాన కారణం గుంటూరు మున్సిపల్ శాఖ అధికారులు అని నరేడ్కో, క్రెడాయ్ నాయకులు ఆరోపించారు. మంగళవారం గుంటూరు నగరంలో ఓ హోటల్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రెండు అసోసియేషన్ల నాయకులు మాట్లాడుతూ గుంటూరు కార్పొరేషన్ పరిధిలో ఆరు నెలలు గడిచిన బిల్డింగ్ అనుమతులు రావటం లేదన్నారు. పూర్తయిన భవనానికి ఓసీ రిలీజ్ చేయడంలో నెలలు తరబడి ఎదురు చూడాలని పరిస్థితి నెలకొందని నాయకులు ఆవేదన చెందారు. ఓసీ రిలీజ్, మార్ట్‌గేజ్ రద్దుకు అధికారులు భారీగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారని అన్నారు. గుంటూరు నగరంలో టౌన్‌ప్లానింగ్ అధికారులు అవినీతి, అక్రమాలు భారీగా పెరిగిపోయాయని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా కొత్త నిబంధనలను గుంటూరు కార్పొరేషన్‌లో అమలు చేస్తున్నారని, దీనిపై టౌన్‌ప్లానింగ్ శాఖ డైరెక్టర్ విద్యుల్లత చెప్పినప్పటికీ ఇక్కడ అమలు కావటం లేదన్నారు. కమిషనర్ కీర్తి చేకూరి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి చాలా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. భవన నిర్మాణానికి 15 రోజుల్లోగా అనుమతులు ఇవ్వాల్సి ఉండగా సంవత్సరమైనా కూడా అనుమతులు రావడం లేదన్నారు. గత ప్రభుత్వంలో పూర్తిగా నిబంధన ఉల్లంఘించారని, బిల్డర్లను బాగా ఇబ్బంది పెట్టారన్నారు. సీఆర్‌డీఏ పరిధిలో ఓసి ఇచ్చిన రోజే మార్ట్‌గేజ్ రిలీజ్ చేస్తున్నారని అన్నారు. నిర్మాణరంగం వల్ల నగరానికి 20 నుంచి 25 శాతం ఆదాయం లభిస్తుందని, కీలకమైన నిర్మాణ రంగాన్ని కార్పొరేషన్ అధికారులు పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. వీటిపై న్యాయపోరాటం చేస్తామని, హైకోర్టులో ప్రత్యేక పిల్ వేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో నరేడ్కో అధ్యక్షుడు పి.నాగవంశీ, ఉపాధ్యక్షుడు యాగంటి దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఎం.సీతారామయ్య, సభ్యులు ఈవీ మల్లికార్జునరావు, డి.శ్రీనివాసరావు క్రెడాయ్ గుంటూరు చాప్టర్ అధ్యక్షులు మామిడి రాము, సతీష్‌రెడ్డి, దాసరి నాగశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న నరేడ్కో క్రెడాయ్ నాయకులు

ఆర్కా జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

గుంటూరు(విద్య), జూన్ 11 : ఉన్నత విద్యాశాఖ ప్రకటించిన ఏపీ ఈఏపీసెట్ ఫలితాల్లో ఆర్కా జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని డైరెక్టర్స్ అనిల్‌కుమార్, వాసుబాబు, డీఎస్ శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ విద్యార్థులు వెయ్యిలోపు ఇద్దరు, 5 వేల లోపు 14 మంది, 10 వేల లోపు 32 మంది, 15 వేల లోపు 65 మంది, 20 వేల లోపు 90 మంది ర్యాంకులు సాధించారని తెలిపారు. అదేవిధంగా అగ్రికల్చరల్, ఫార్మసీ విభాగంలో 500లోపు నాలుగు, వెయ్యిలోపు 8, 5 వేల లోపు 35 మంది, 10 వేల లోపు 80 మంది ర్యాంకులు సాధించారని తెలిపారు.


విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్లు అనిల్‌కుమార్, వాసుబాబు తదితరులు

సోర్సు సర్టిఫికెట్ చూపని విత్తనాల అమ్మకాలు నిలిపివేత

గుంటూరు సిటీ, జూన్ 11: సోర్సు సర్టిఫికెట్ చూపని విత్తనాల అమ్మకాలను నిలిపివేస్తూ వ్యవసాయ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. గుంటూరులోని రాజాగారితోటలో గల విత్తనాల దుకాణాల్లో తనిఖీ బృందం ఏడీఏ సునీత ఆధ్వర్యంలో మంగళవారం దాడులు నిర్వహించారు. శ్రీ వెంకట సాయి సీడ్స్ షాపులో సోర్సు సర్టిఫికెట్ లేకుండా అమ్మకాలు జరుపుతున్నట్లు గుర్తించి అమ్మకాలు నిలిపివేయాలని ఆదేశించారు. షాపు యజమానికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. పలు విత్తనాల షాపుల్లో రికార్డులను పరిశీలించి, గోడౌన్లలో తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల్లో సహాయ వ్యవసాయ సంచాలకులు సునీల్, అర్బన్ ఏవో అంజిరెడ్డి పాల్గొన్నారు.


గుంటూరు రాజాగారితోటలో తనిఖీలు నిర్వహిస్తున్న ఏడీఏ సునీత, సిబ్బంది


సమావేశంలో మాట్లాడుతున్న ముప్పాళ్ల నాగేశ్వరరావు, చిత్రంలో జంగాల తదితరులు

జగన్‌కు తగిన బుద్ధి చెప్పిన ప్రజలు

● సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు

గుంటూరు(తూర్పు), జూన్ 11 : దాడులు, బెదిరింపులతో అరాచక పాలన చేసిన జగన్‌కు రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్పారని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. గుంటూరు మల్లయ్యలింగం భవన్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ ఓటమికి వైఫల్యాలు తప్ప మరో కారణం లేదన్నారు. అమరావతి విచ్ఛిన్నం ప్రారంభించిన రోజే జగన్ పతనం మొదలైందన్నారు. ఎన్డీఏ గెలుపునకు, జగన్ ఓటమికి అమరావతి ఉద్యమం కీలకమైందని అభిప్రాయపడ్డారు. భూములు ఇచ్చిన రైతులకు కౌలు కూడా ఇవ్వకుండా జగన్ ప్రభుత్వం వేధించిందని గుర్తు చేశారు. గెలిచినవాడు రాజు అనే భ్రమలో ఉన్న జగన్‌కు ప్రజలు సరైన గుణపాఠం నేర్పారని అన్నారు. అమరావతి పోరాటంలో సీపీఐ అనేక ఉద్యమాలు చేసిందని గుర్తు చేశారు. అమరావతి రైతులకు రెండు సంవత్సరాల నుంచి రావాల్సిన దాదాపు రూ.380 కోట్ల కౌలు బకాయిలు మూడు దశల్లో నూతన ప్రభుత్వం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర, రాష్ట్ర నూతన ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవే ర్చాలని కోరారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, కోటా మాల్యాద్రి పాల్గొన్నారు.


చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న నసీర్


లోకేశ్‌ను అభినందిస్తున్న కంచర్ల శివరామయ్య

చంద్రబాబుకు తూర్పు ఎమ్మెల్యే నసీర్ శుభాకాంక్షలు

గుంటూరు, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు తూర్పు ఎమ్మెల్యే నసీర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిన నసీర్ ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా భారీ మెజారిటీతో గెలుపొందిన నసీర్‌ను చంద్రబాబు అభినందించారు

● మంగళగిరిలో ఎమ్మెల్యేగా గెలుపొందిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్‌కు టీడీపీ గుంటూరు జిల్లా కార్యాలయ కార్యదర్శి కంచర్ల శివరామయ్య శుభాకాంక్షలు తెలిపారు. ఉండవల్లిలోని ఆయన నివాసానికి వెళ్లి ఆయనను అభినందించారు. మంగళగిరి చరిత్రలో తిరుగులేని మెజార్టీ సాధించారని కొనియాడారు.

కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : ప్రమాదానికి గురై జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న పాతగుంటూరుకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త మల్లాది గోపీనాథ్‌ను తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ మంగళవారం పరామర్శించారు. జీజీహెచ్ సూపరింటెండెంట్‌ను కలిసి గోపి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గోపికి మెరుగైన వైద్యం అందించి ఎప్పటికప్పుడు అతడి ఆరోగ్య పరిస్థితిపై తనకు సమాచారం ఇవ్వాలని నసీర్ ఆదేశించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు జాగర్లమూడి శ్రీనివాస్, వేల్పూరి కిరణ్ తదితరులు ఉన్నారు.


బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే నసీర్

ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

గుంటూరు, జూన్ 11 : గత వైసీపీ ప్రభుత్వంలో ఎటువంటి పరిష్కారానికి నోచుకోని ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను సీఎంగా చంద్రబాబు నేతృత్వంలో పరిష్కారం కావాలని ఔట్ సోర్సింగ్ మాల ఉద్యోగుల జిల్లా కన్వీనర్ బండికల్ల జయచంద్ర ఒక ప్రకటనలో కోరారు. సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తున్న చంద్రబాబు, కూటమి ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 30కి పైగా ఉన్న శాఖల్లో 1500 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులున్నారని, గత ప్రభుత్వం ఆప్కాస్ కార్పొరేషన్ పెట్టినప్పటికీ ఎటువంటి ఉపయోగం లేదన్నారు. నూతన ప్రభుత్వం ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

నీట్ పరీక్ష ఆరోపణలపై విచారణ జరిపించాలి

గుంటూరు(విద్య), జూన్ 11 : నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ)ను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్ డిమాండ్ చేశారు నీట్ యూజీ 2024 ఫలితాల్లో హర్యానాకు చెందిన ఒకే పరీక్షా కేంద్రంలో ఏడుగురు విద్యార్థులకు ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ రావడం, వారందరికీ 720/720 మార్కులు రావడంతో ఎన్నో అనుమానాలు వస్తున్నాయని, అదే సెంటర్లో ఎగ్జామ్ రాసిన జాన్వీ అనే విద్యార్థిని 179 ప్రశ్నలను అటెంప్ట్ చేయగా అందులో 163 కరెక్ట్ అయ్యాయి. ఆమెకు 636 మార్కులు రావాలి కానీ 720/720 ఎలా వచ్చాయంటూ ప్రశ్నలు లేవనెత్తుతున్నాయని పేర్కొన్నారు. ఇదిలా వుంటే మొదటిసారి జూన్ 14న ఫలితాలు విడుదల చేస్తామని ప్రకటించి ఎన్నికల కౌంటింగ్ రోజున (జూన్ 4) పరీక్షా ఫలితాలు విడుదల చేయటంతో ఎన్నో సందేహాలు లేవనెత్తాయి. నేషనల్ టెస్ట్ ఏజెన్సీ నిర్వహించిన పరీక్షలన్నింటిపై విచారణ జరిపించా లని, పరీక్ష నిర్వహణలో వైఫల్యం చెందినందుకు ఈ ఏజెన్సీని రద్దు చేయాలని కోరారు.

లక్ష్మీపురం రోడ్డుపై ఆక్రమణల తొలగింపు


ఎన్టీఆర్‌స్టేడియం ఎదుట ఉన్న ఆక్రమణలు తొలగిస్తున్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది

గుంటూరు (కార్పొరేషన్), జూన్ 11 : నగరంలోని లక్ష్మీపురం మెయిన్ రోడ్డులో గల ఆక్రమణలు మంగళవారం టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగించారు. గత రెండు రోజులుగా ఈ ఆక్రమణపై టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదులు అందాయి. దీంతో టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎన్టీఆర్ స్టేడియం ఎదుట రోడ్డుపై ఉన్న అక్రమలను తొలగించారు.

ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

కొత్త కూర్పు

నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్రంలో మూడోసారి ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడింది. కొత్త మంత్రివర్గం 71 మందిలో ముప్పైమందికి కేబినెట్ హోదా లభించింది. ఐదుగురు స్వతంత్ర, ముప్పై ఆరుగురు సహాయ మంత్రులు ఉన్నారు. మిత్రపక్షాల కరుణాకటాక్షాల ఆధారంగా దేశాన్ని ఏలాల్సిన స్థితిలో ఉన్నప్పటికీ, నరేంద్రమోదీ ఈ మంత్రివర్గ కూర్పులో తనదే పైచేయి అనిపించుకున్నారని, ఊతమిస్తున్నవారి ఒత్తిళ్ళకు పెద్దగా లొంగ లేదని కొందరి విశ్లేషణ. కొందరు పాతవారు పోయి, శాఖల్లోనూ మార్పు చేర్పులు ఉన్నా, అధికంగా గత మంత్రులే ఉన్నందున మార్పు ప్రభావ వంతంగా అగుపించడం లేదు. సొంతబలం లేకున్నా కూడా, గతకాలపు కొనసాగింపుగానే కనిపించాలన్న ప్రత్యేక ప్రయత్నం ఈ మంత్రివర్గం కూర్పులో అత్యధికులకు కనిపిస్తున్నది.

ఆర్థికం, హోం, రక్షణ, విదేశీవ్యవహారాలు, రోడ్ ట్రాన్స్‌పోర్ట్, రైల్వేల వంటి కీలకమైన శాఖల్లో ఏ మార్పూలేదు. ఈ మారు కూడా మంత్రుల్లో ముస్లింలు లేరు. ఏడుగురు ఎస్సీలు, ముగ్గురు ఎస్టీలు, ఏడుగురు మహిళలకు మోదీ టీంలో చోటుదక్కింది. యూపీ నేర్పిన గుణపాఠం వల్ల కాబోలు, ఓబీసీల ప్రాతినిధ్యం కూడా గట్టిగానే ఉంది. పంజాబ్‌లో బలంగా ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీతోనూ, కేరళలో ఎల్‌డీఎఫ్‌తోనూ యుద్ధం కొనసాగించాలి కనుక, తమిళనాడులో ఎదురుదెబ్బ తిన్నా విస్తరణయత్నాలు ఆగకూడదు కనుక ఆ రాష్ట్రాలనుంచి ఓడినవారికి కూడా ప్రాతినిధ్యం లభించింది. ఖలిస్తానీ ఉగ్రవాదుల చేతిలో హతమైన కాంగ్రెస్ మాజీ ముఖ్యమంత్రి బియాంత్ సింగ్ మనుమడు రవ్‌నీత్‌సింగ్ బిట్టూ ద్వారా పంజాబ్‌లో ఎదగాలన్నది బీజేపీ ప్రయత్నం. ఒక్కసీటూ గెలవకపోయినా ఆప్, కాంగ్రెస్ తరువాత ఓట్లవాటాలో మూడోస్థానంలో ఉన్నందున బీజేపీ ఆశని కాదనలేం. కేరళలో ఒక్కసీటు గెలిచి ఖాతా తెరిచిన సంతోషంలో ఆ రాష్ట్రానికి రెండు పదవులు ఇచ్చినా, నటుడు సురేష్ గోపి అలగడం, రాజీ పడటం తప్పలేదు. కేరళలో ఈ ఎన్నికల్లో బీజేపీ ఓట్లవాటా 17శాతం తాకి, 11 అసెంబ్లీ సెగ్మెంట్లలో మంచి బలాన్ని ప్రదర్శించిన నేపథ్యంలో, జార్జి కురియన్ ఎంపిక క్రైస్తవులకు సానుకూల సంకేతం పంపేందుకు ఉపకరిస్తుంది. తమిళనాట వీరోచిత పోరాటం చేసిన ప్రస్తుత పార్టీ అధ్యక్షుడు అన్నామలై కాక, గతకాలపు నేత లోగనాథన్ మురుగన్‌ను మంత్రిగా తీసుకోవడం వెనుక దళిత ఉపకుల రాజకీయం ఉన్నదని అంటారు. ఇప్పుడు అంతగా ఆదరించనప్పటికీ, రాబోయే రోజుల్లో ఈ రాష్ట్రాల ప్రజల మనసులను గెలుచుకోవడానికి ఈ పందేరం ఉపకరిస్తుంది.

కొత్త మంత్రివర్గాన్ని యువతరం, అనుభవజ్ఞులతో ఎంతో చక్కగా గుదిగుచ్చామని ప్రధానమంత్రి చెప్పుకున్నారు. ఐదుగురు తెలుగువారికి కేంద్రంలో చోటు దక్కడం అటుంచితే, మిత్రపక్షాలకు మొత్తంగా పదకొండు, ఐదుపార్టీలకు ఒక్కటి చొప్పున పదవులు దక్కాయి. బిహార్‌లో ముగ్గురు మిత్రులకు నాలుగు పదవులు ఇచ్చినా, మహారాష్ట్రలో ఎన్సీపీని చీల్చి, అత్యధిక సంఖ్యలో ఎమ్మెల్యేలను తెచ్చిన అజిత్‌పవార్‌తో ఇక అవసరం తీరిపోయిందని బీజేపీ భావిస్తున్నట్టుగా చర్చ జరుగుతోంది. ఎన్సీపీ మినహా అన్ని మిత్రపక్షాలకు మంత్రివర్గంలో స్థానం దక్కింది. ఇక, ఈ ఏడాది ఎన్నికలు ఉన్నందున మహారాష్ట్ర, హర్యానాలకు తగిన ప్రాతినిధ్యమే దక్కింది. ఖట్టర్‌ను తీసుకోవడం, మూడు పదవులు ఇవ్వడంలో హర్యానాను జారవిడుచుకోకూడదన్న ప్రయత్నం బలంగా కనిపిస్తున్నది. మహారాష్ట్ర కంటే, ఢిల్లీ పొరుగున ఉన్న హర్యానాలో ఓడిపోతే ఆ ప్రభావం నైతికంగా కేంద్రప్రభుత్వం మీద పనిచేస్తుంది.

గత ప్రభుత్వంలోని కీలకమైన మంత్రులను అదేశాఖలో కొనసాగించడం, నడ్డావంటివారిని కొత్తగా తేవడం వంటివి గమనించినప్పుడు మంత్రివర్గ కూర్పులో బీజేపీ ముద్ర విశేషంగా కనిపిస్తుంది. మిత్రపక్షాల అవసరం ఎంత ఉన్నప్పటికీ, వారిని కొంతమేరకే సంతృప్తిపరచి తనదే పైచేయి అనిపించుకుంది. కేబినెట్ మంత్రుల్లో పాతికమంది బీజేపీవారే అయినప్పటికీ, మిత్రపక్షాల ప్రాతినిధ్యం ఈ దేశ వైవిధ్యానికి ప్రతీకగా నిలుస్తుంది. దేశంలోని వేర్వేరు ప్రాంతాలనుంచి వచ్చినవారు మంత్రివర్గం పనితీరు మరింత మెరుగుపడేందుకు ఉపకరిస్తారు. భవిష్యత్తులో మంత్రివర్గాన్ని విస్తరించుకొనే వెసులుబాటు ఇంకా మిగిలివున్నందున, రాజకీయంగానో, సామాజిక కారణాలరీత్యానో స్వపక్షంనుంచో, మిత్రపక్షాలనుంచో మరికొందరికి చోటుకల్పించే అవకాశాలైతే లేకపోలేదు. అప్పుడు మరిన్ని వింతలూ విశేషాలు చూడవచ్చు.

నెహ్రూ హయాం నుండి ఇప్పటి వరకు విదేశాంగ విధానం అనేది పూర్తిగా కేంద్ర అంశం, అందులో రాష్ట్రాల ప్రమేయం ఉండదు. విదేశీ పర్యటనలు, ప్రముఖులతో సమావేశాలు, పెట్టుబడులు వగైరా అన్నీ విదేశాంగ మంత్రిత్వ శాఖే నిర్ణయిస్తుంది. కానీ దీనికి మినహాయింపుగా స్వాతంత్ర్య భారతంలో ప్రప్రథమంగా నారా చంద్రబాబు నాయుడు విదేశీ పర్యటనలతో, ప్రతినిధి బృందాలతో, పెట్టుబడులు తెస్తూ కొత్త ఒరవడిని నెలకొల్పారు.

రాష్ట్రాన్ని గ్లోబల్ ఎకానమీలో నిలిపిన నిపుణుడు


విశ్వసనీయత, అంకితభావంతో పాటు దార్శనికత కలిగిన నాయకులు ప్రజా జీవన ప్రమాణాలలో పరివర్తన తీసుకురాగలుగుతారు కానీ వర్తమాన భారతవనిలో ఈ తరహా నాయకులు అరుదు. స్థానికాంశాలలో మాత్రమే నిమగ్నమై ఉండే రాష్ట్ర స్థాయి నాయకులే తప్ప దూరదృష్టితో, అంతర్జాతీయ దృక్పథంతో, విదేశాల సౌజన్యంతో తమ రాష్ట్రాల అభివృద్ధి గూర్చి ఆలోచించేవారు బహు అరుదు.

నెహ్రూ హయాం నుండి ఇప్పటి వరకు విదేశాంగ విధానం అనేది పూర్తిగా కేంద్ర అంశం, అందులో రాష్ట్రాల ప్రమేయం ఉండదు. విదేశీ పర్యటనలు, ప్రముఖులతో సమావేశాలు, పెట్టుబడులు వగైరా అన్నీ విదేశాంగ మంత్రిత్వ శాఖే నిర్ణయిస్తుంది. కానీ దీనికి మినహాయింపుగా స్వాతంత్ర్య భారతంలో ప్రప్రథమంగా నారా చంద్రబాబు నాయుడు విదేశీ పర్యటనలతో, ప్రతినిధి బృందాలతో, పెట్టుబడులు తెస్తూ కొత్త ఒరవడిని నెలకొల్పారు.

1990లో శస్త్రచికిత్స కోసం 59 రోజులపాటు అమెరికాకు వెళ్ళిన అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ప్రపంచ బ్యాంకు నుంచి వరదల పునరావాస చర్యల కొరకు రూ.2800కోట్ల రుణాన్ని తీసుకు రావడం గురించి, న్యూయార్క్ నుండి ఫాక్స్ ద్వారా జీవోలు జారీ చేయడాన్ని గురించి అప్పట్లో గొప్పగా చెప్పుకున్నారు. ఈ నేపథ్యంలో ఆ తర్వాత, కొన్నాళ్ళకు ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు నాయుడు దేశ విదేశాంగ విధాన తీరులో సమూల మార్పును తీసుకోవచ్చారు. అప్పటి వరకు రాష్ట్రాలతో సంబంధం లేకుండా నడిచిన విదేశాంగ విధానంలో రాష్ట్రాలకు కూడా పాత్ర ఉండాలంటూ ముఖ్యమంత్రిగా ఆయన చేసిన వాదనకు జాతి ప్రయోజనాల దృష్ట్యా అందరి నుంచి ఆమోదం లభించింది. ఇప్పుడు 25ఏళ్ళ తర్వాత ఆయన తనయుడు లోకేశ్ కూడా బలమైన రాష్ట్రాలు లేకుండా భారత వికాసం ఎలా అంటూ అడుగుతుండడం ముదావహం.

గల్ఫ్ లేఖ

చంద్రబాబు దార్శనికత గూర్చి ఇక్కడ ప్రస్తావించాలి. ఇప్పుడు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లు నిత్య జీవితంలో ఒక భాగమే, కానీ రెండు దశాబ్దాల క్రితం అనేక వర్ధమాన దేశాలలో సైతం ఈ-కామర్స్ గురించి పెద్దగా తెలియని కాలంలో చంద్రబాబు నాయుడు దుబాయిలో ఈ-కామర్స్ కేంద్రంగా పురుడు పోసుకుంటున్న ఇంటర్నెట్ సిటీని పర్యటిస్తానని ప్రత్యేకంగా ఆసక్తి చూపారు. అప్పట్లో దీనిపై ఇటు భారతీయ దౌత్యవేత్తలతో పాటు, అప్పటి దుబాయి యువరాజు, ప్రస్తుత రాజు అయిన షేక్ మోహమ్మద్ రాషేద్ ఆల్ మోఖ్తుం అశ్చర్యపోయారు. భవిష్యత్తు పట్ల ఇంత దార్శనికత కలిగిన ఈ భారతీయ నాయకుడు ఎవరా అని అరబ్బులు ఆసక్తిగా గమనించారు. అప్పటికి ఇంకా బాలుడిగా ఉన్న నారా లోకేశ్‌తో కలిసి ఆయన దుబాయిలోని ఇంటర్నెట్ సిటీని పర్యటించి దాని తీరుతెన్నులను పరిశీలించి సైబరాబాద్‌లోని హైటెక్ టవర్ల నిర్మాణంలో దానికి అనుగుణంగా కొన్ని సూచనలు చేసారు.



పెరుగుతున్న ప్రపంచీకరణ నేపథ్యంలో విమానయాన రాకపోకలు లేకుండా అభివృద్ధి సాధ్యం కాదని గ్రహించిన చంద్రబాబు నాయుడు శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి శ్రీకారం చుట్టడమే గాక అందులో విమానాలను నడపడానికి ఎయిర్ లైన్స్ చుట్టు తిరిగారు. సంప్రదాయకంగా ఇరుదేశాల మధ్య జనవరిలో జరిగే ద్వైపాక్షిక విమానాల రాకపోకల ఒప్పందాలకు భిన్నంగా చంద్రబాబు నాయుడు ఏమిరేట్స్ ఎయిర్‌లైన్స్‌కు హైదరాబాద్‌లో ప్రత్యేక అనుమతి ఇప్పించారు. దాంతో 2001 జూలై 2న ప్రప్రథమ ఏమిరేట్స్ విమానం హైదరాబాద్‌లో దిగింది. అందులో దుబాయి నుంచి వచ్చిన ఏమిరేట్స్ ఎయిర్‌లైన్స్ అత్యున్నత అధికారి ఘయిత్ అల్ ఘయిత్ ఈ విమానం హైదరాబాద్‌కు రావడానికి కేవలం చంద్రబాబు నాయుడు కారణమని ప్రశంసించారు. ఈ విమానం ద్వారా దుబాయి మీదుగా అమెరికా, ఐరోపాలతో సహా ప్రపంచానికి హైదరాబాద్‌కు విమాన సౌకర్యం విరివిగా అందుబాటులో వచ్చింది.

ఆ తర్వాత వ్యూహాత్మకంగా హైదరాబాద్‌లో అమెరికన్ సాఫ్ట్‌వేర్ దిగ్గజాలను ఆకర్షించిన చంద్రబాబు నగరంలో అమెరికా కాన్సులేటు నెలకొల్పడానికి నిర్విరామంగా చేసిన ప్రయత్నాలు చూసి సాక్షాత్తూ అమెరికా విదేశాంగ శాఖ సైతం నివ్వెరపోయింది. స్వాతంత్ర భారత చరిత్రలో అమెరికా ప్రప్రథమంగా నెలకొల్పిన కాన్సులేటు ఇదేనని అని చాలమందికి తెలియదు.

దశాబ్దకాలంగా కేవలం ప్రచారానికి మాత్రమే పరిమితమైన విదేశాంగ శాఖలోని 'లుక్ ఈస్ట్' విధానాన్ని చంద్రబాబు తన చేతల ద్వారా దేశానికి చూపించారు. చైనా, సింగపూర్, దక్షిణా కొరియాలతో వ్యూహాత్మక ఆర్థిక ప్రయోజనాలు సాధించారు.

2014లో జపాన్‌లో ఎన్నికలలో నిమగ్నమై ఉన్న ప్రధాని షింజో అబే, విశ్వఖ్యాత ఎలక్ట్రానిక్స్ సంస్థ పానసోనిక్ యాజమాన్యంతో సమావేశమవడానికి సందర్శిస్తానని చంద్రబాబు విజ్ఞప్తి చేయడంతో దౌత్యవేత్తలు ఒకింత అశ్చర్యం వ్యక్తం చేసారు. కానీ అవతలి వైపు నుండి వచ్చిన సానుకూలతతో వారిద్దరితో చంద్రబాబు నాయుడు మాట్లాడిన తీరు జపాన్‌లోని భారత రాయబారి దీపా వాధ్వాతో పాటు జపానీ పారిశ్రామికవేత్తలను అబ్బురపర్చింది. మైక్రోసాఫ్ట్ మొదలు కియా మోటర్స్ వరకు అనేక బహుళజాతి బ్రాండ్లను రాష్ట్రానికి తెచ్చిన తీరు దౌత్యవేత్తలకు సైతం మార్గదర్శకంగా నిలించింది.

అదే విధంగా, సాధారణంగా రాష్ట్రాల స్థాయి నాయకులను కలవని యూఏఈ అధ్యక్షుడు, అబుధాబి రాజు శేఖ్ మోహమ్మద్ బిన్ జాయద్ కూడ 2018లో చంద్రబాబుతో సమావేశమై తాను నవ్యాంధ్ర ప్రదేశ్‌లో పెట్టుబడులు పెడుతానని చెప్పినా ఆ తర్వాత ప్రభుత్వ మార్పిడితో అడుగు ముందుకు పడలేదు.

అర్థిక ప్రయోజనాలే కాకుండ సగటు ప్రవాసీయుల సమస్యలపై కూడా ఆయన స్పందించారు. గల్ఫ్‌లో మృతదేహాల పెండింగ్ గూర్చి ఈ ప్రతినిధి 1995లో వ్రాసిన ఒక వ్యాసంపై అప్పుడే అధికారం చేపట్టిన చంద్రబాబు నాయుడు స్పందించిన తీరు సౌత్ బ్లాక్‌లో కదలిక తీసుకువచ్చింది. ఈ రకమైన దార్శనికత, అంకితభావం కలిగిన చంద్రబాబు నాయుడి నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ మళ్ళీ అభివృద్ధిబాటపై పయనిస్తుందని ఆశించవచ్చు.

■ **మొహమ్మద్ ఇర్ఫాన్**
(ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి)

ఈ మార్పు ప్రజలు ఆశించిందేనా?



■ ఎ. కృష్ణారావు

ఇండియాగేట్

'ఒక అమ్మాయి తన తల్లిదండ్రుల వద్ద ఉన్నంత కాలం స్వేచ్ఛగా, పెద్దగా బరువు బాధ్యతలు లేకుండా ఉంటుంది. అయితే వివాహం చేసుకుని మరో ఇంట్లో అడుగు పెట్టాక అక్కడి పరిస్థితులకు అనుగుణంగా ఉండవలసి వస్తుంది. అన్నింటినీ ఆకళింపు చేసుకుని తన బాధ్యతలేమిటో అర్థం చేసుకోవల్సి ఉంటుంది. మన వెంకయ్యనాయుడు కూడా ఇప్పటి వరకూ పార్లమెంట్ సభ్యుడుగా, కేంద్రమంత్రిగా అనేక పదవులు నిర్వహించారు. ఉభయ సభల్లోనూ, ఇతర సమావేశాల్లోనూ అనర్గళంగా మాట్లాడారు. కాని ఇప్పుడు ఆయన ఉపరాష్ట్రపతి. అది ఒక రాజ్యాంగ హోదా. రాజ్యసభ ఛైర్మన్‌గా కూడా ఆయన బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది. కనుక ఆయన కూడా పుట్టింటి నుంచి మెట్టినింటికి వచ్చినట్లు కొత్త పరిస్థితులకు అనుగుణంగా మారవలసి ఉంటుంది. అది ఆయనకు తెలుసు' అని 2017 ఆగస్టు మొదటి వారంలో ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన వెంకయ్యనాయుడును పార్టీ ఎంపీల సమావేశంలో అభినందిస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నప్పుడు హాజరైనవారందరూ నవ్వుల వర్షం కురిపించారు. 'మోదీ ఎంత సహజమైన ఉదాహరణనిచ్చారు!' అని ఒకరిద్దరు వ్యాఖ్యానించారు.

2001 నుంచి 2014 వరకు గుజరాత్ ముఖ్యమంత్రిగా, 2014 నుంచి ఇప్పటి వరకూ ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న నరేంద్రమోదీ కూడా ఇప్పుడు ఒక కొత్త వాతావరణంలోకి అడుగుపెట్టారు. ఇప్పటి వరకూ ఆయన సారథ్యంలో బీజేపీ ఎన్నిసార్లు పోటీ చేసినా అన్నిసార్లు అత్యధిక మెజారిటీ సాధించింది. 13 సంవత్సరాలు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నా, 10 సంవత్సరాలు దేశ ప్రధానమంత్రిగా ఉన్నా ఎప్పుడూ ఇతర పార్టీల బలంపై ఆధారపడవలసిన అవసరం ఆయనకు రాలేదు. ఈ ఎన్నికల్లో ఎన్డీఏకు పూర్తి మెజారిటీ వచ్చినా, ఆయన స్వంత పార్టీ బీజేపీకి పూర్తి సంఖ్యాబలం రాలేదు. ఎన్నికలకు ముందే ఒక కూటమిగా ఏర్పడిన ఎన్డీఏకు సారథిగా కూడా మోదీయే ఉన్నందువల్ల ఆయన నాయకత్వానికి వచ్చిన ఢోకా ఏమీ లేదు కాని ఒక రకంగా గత 23 సంవత్సరాల ఆయన అనుభవంతో పోలిస్తే ఇప్పుడు ఆయన నిర్వహించేది కొత్త సంసారమే అని చెప్పక తప్పదు. ఎందుకంటే గతంలో మోదీ ఎప్పుడూ సంకీర్ణ ప్రభుత్వాన్ని నిర్వహించలేదు.

అయితే 1999–2004 మధ్య అటల్ బిహారీ వాజపేయి నేతృత్వంలో బీజేపీ ఏర్పర్చిన సంకీర్ణ ప్రభుత్వానికీ, ఇప్పుడు మోదీ నాయకత్వంలో ఏర్పాటు చేసిన సంకీర్ణ ప్రభుత్వానికీ కొన్ని పోలికలు ఉన్నాయి. నిజానికి అప్పుడు ఎన్డీఏ ఇప్పటి ఎన్డీఏ కంటే ఆరు సీట్లు ఎక్కువ సాధించింది. కాంగ్రెస్ ప్రధానుల తర్వాత అయిదేళ్లు పాలించిన తొలి కాంగ్రెసేతర ప్రధానిగా గుర్తింపు పొందిన వాజపేయి సారథ్యంలో నాడు ఎన్డీఏకు 299 సీట్లు రాగా ఇప్పుడు మోదీ సారథ్యంలోని ఎన్డీఏకు 293 సీట్లు లభించాయి. నాడు కూడా కాంగ్రెస్ కేవలం 112 సీట్లతో చాలా బలహీనంగా ఉండేది. 1999లో కాంగ్రెస్, దాని మిత్రపక్షాల సంఖ్యాబలం 134 మాత్రమే. ఇప్పుడు 232 సీట్లు సాధించిన ఇండియా కూటమి కంటే ఈ బలం ఎంతో తక్కువ. బీజేపీకి రెండుసార్లు మెజారిటీ సాధించి పెట్టి పదేళ్లు ప్రభుత్వాన్ని తిరుగులేకుండా నిర్వహించిన మోదీ ఇప్పటికే చరిత్రలో నిలిచిపోయారు. అయితే ఒక సంకీర్ణ ప్రభుత్వానికి సారథిగా అయిదేళ్లు పాలనను నిర్వహించిన పీవీ, వాజపేయి, పదేళ్ల పాటు యూపీఏ ప్రభుత్వాన్ని నిర్వహించిన మన్మోహన్ సింగ్ కూడా చరిత్రలో నిలిచిపోయిన నాయకులే. జాతీయ స్థాయిలో మెజారిటీ సంఖ్యాబలంతో ప్రభుత్వాన్ని పదేళ్లు నిర్వహించిన వ్యక్తే సంకీర్ణ ప్రభుత్వాన్ని నిర్వహించవలసి వచ్చిన ఉదంతాలు భారతదేశంలో లేవు. అయినప్పటికీ మోదీ ఈ బాధ్యతను అవలీలగా నిర్వహిస్తారన్న విషయంలో అనుమానాలు అక్కరలేదు. అందుకు అనేక కారణాలున్నాయి.

ఒకటి, ఎన్డీఏలో బీజేపీ ఇప్పుడు 240 సీట్లు సాధించిన బలమైన పక్షం. కేవలం 32 సీట్లు అదనంగా ఉంటే చాలు ఆయన మెజారిటీకీ ఢోకా ఉండదు. పైపెచ్చు వాజపేయి లాగా ఆయనకు ఎన్డీఏలో బలమైన మద్దతు ఉన్నది. అప్పుడు 29 సీట్లతో మెజారిటీ మిత్రపక్షంగా తెలుగుదేశం, ఆ తర్వాత 20 సీట్లతో జేడీ (యు), డీఎంకే వంటి ఇతర పార్టీలు మద్దతు నిచ్చినందువల్ల వాజపేయి అయిదేళ్లు తనదైన శైలిలో పాలనను నిర్వహించారు. ఇప్పుడు కూడా తెలుగుదేశం, జనతాదళ్ (యు)తో పాటు ఇతర పార్టీలు మోదీకి ఎన్నికల ముందే మద్దతు ప్రకటించి, బీజేపీతో పాటు మెజారిటీ సీట్లు గెలుచుకున్నాయి. అంతేకాక, ఇండియా కూటమికి 232 సీట్లు లభించినప్పటికీ అది పలు పార్టీల సముదాయం. అది ఏ కోశానా ఈ అయిదేళ్లలో మోదీ ప్రభుత్వానికి ఢోకా కల్పించే అవకాశాలు లేవు. ఒకసారి 145, రెండోసారి 206 సీట్లు సాధించిన కాంగ్రెసే పదేళ్ల పరిపాలన నిర్వహించగలిగినప్పుడు 240 సీట్లు సాధించిన మోదీ ఎందుకు సమర్థంగా పరిపాలన నిర్వహించలేరు?

అతి కష్టమ్మీద వంద సీట్లు సాధించిన కాంగ్రెస్ పార్టీ మరో 30, 40 సీట్లను అదనంగా సాధించి ఉంటే పరిస్థితులు వేరుగా ఉండేవి. కాని ప్రజలు భిన్నంగా తీర్పునిచ్చారు. ప్రతిపక్షాలను బలంగా ఏకం చేయగలిగిన జయప్రకాశ్ నారాయణ్, సూర్జిత్ వంటి నేతలు లేనందువల్ల అది కలిసికట్టుగా పోటీ చేయలేక పోయింది. నాయకత్వ లోపం స్పష్టంగా కనిపించినప్పటికీ కాంగ్రెస్, ఇతర పక్షాలు సామాజిక సమీకరణలు తమకు అనుకూలంగా మారేందుకు గట్టిగానే కృషి చేశాయని చెప్పవచ్చు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి గెలిచిన వందకు పైగా ఎంపీల్లో 37 మంది ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందినవారు కావడం గమనార్హం. వీరిలో అత్యధికులు 50 శాతం పైగా ఓట్లను సాధించారు. ఆశ్చర్యకరమేమంటే 5 జనరల్ సీట్లలో ఈ వర్గాలు గెలిచాయి. క్రమంగా కాంగ్రెస్ తన మూలాల్లోకి ప్రవేశిస్తున్నదనడానికి ఇది ఉదాహరణ. ఇక గత లోక్‌సభ ఎన్నికల్లో కేవలం అయిదు సీట్లు సాధించిన సమాజ్‌వాదీ పార్టీ ఈ సారి 37 సీట్లు సాధించడానికి ప్రధాన కారణం పెద్ద సంఖ్యలో దళితులు కూడా బీఎస్పీని వదిలి ఎస్పీ వైపు మొగ్గుచూపడం. యూపీలో ఇండియా కూటమికి యాదవ, ముస్లిం ఓట్లు సంఘటితం కావడం మాత్రమే కాక దళితులు కూడా అధిక సంఖ్యలో మద్దతునీయడం బీజేపీ విస్మరించదగిన పరిణామం కాదు. బీజేపీ గతంలో 224 సీట్లలో 50 శాతం పైగా ఓట్లను సాధిస్తే ఈ సారి కేవలం 156 సీట్లలోనే 50 శాతం పైగా ఓట్లు సాధించడం కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన విషయమే.



ఎన్డీయే భారతీయ ఆత్మ అని ప్రకటించిన మోదీ, జాతీయ ప్రయోజనాలతో ప్రాంతీయ ఆకాంక్షలు ముఖ్యమని చెప్పిన చంద్రబాబు అభివృద్ధి ఎజెండాలు పరస్పరం భిన్నమైనవి కావు. వారిద్దరి ఎజెండా ప్రపంచంలో అనేక అభివృద్ధి చెందిన దేశాలు అనుసరిస్తున్న ఎజెండాకు భిన్నంగా ఏమీ లేదు. అందుకు ప్రత్యామ్నాయ ఎజెండా ఎక్కడా విజయవంతమైన దాఖలాలు లేవు. ప్రజల తీర్పుకు అనుగుణంగా వ్యవహరించడం మంచిదని గ్రహించినందువల్లనేమో ఎన్డీఏ నేతల మధ్య సఖ్యత చాలా సహజంగా కనిపిస్తోంది.

బిహార్‌లో నితీశ్, చిరాగ్ పశ్వాన్, జితన్ రాంమాంఝీ వంటి సామాజిక శక్తులు లేకపోతే ఇవాళ ఆ రాష్ట్రంలో ఎన్డీఏ మెజారిటీ సీట్లు సాధించగలిగేది కాదనేది స్పష్టం. బహుశా ఈ విషయం గమనించినందువల్లే మోదీ యూపీ, బిహార్‌కు కేంద్ర కేబినెట్‌లో అత్యధిక మంత్రి పదవులు కల్పించి ఉండవచ్చు.

అయితే కాంగ్రెస్ విజయంతో ఆ పార్టీ నేతలు ఉబ్బితబ్బిబ్బు కానక్కర్లేదు. 2019లో కంటే అది కేవలం రెండున్నరశాతం ఓట్లను అధికంగా సాధిస్తే, బీజేపీ ఒక శాతం కంటే తక్కువ ఓట్లను కోల్పోయింది. సామాజిక న్యాయ ఎజెండాతో ఎన్నికల్లో ప్రవేశించిన ఇండియా కూటమి ఈ ఎజెండాను అన్ని చోట్లా ప్రజల్లోకి తీసుకువెళ్లలేకపోయినందువల్ల అనుకున్న ఫలితాలను సాధించలేకపోయింది. తెలంగాణలాంటి చోట్ల బీజేపీ ఉధృతిని అరికట్టలేకపోయింది. దాదాపు 40 శాతం మేరకు దళితులు, ఆదివాసీలు ఉన్న ఒడిషాలో బిజూజనతాదళ్‌కు ప్రత్యామ్నాయంగా బీజేపీని ఆదరిస్తున్న విషయం తెలిసినప్పటికీ కాంగ్రెస్ ప్రేక్షక పాత్ర పోషించింది. 35 శాతం దళితులు, ఆదివాసీలు ఉన్న మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ తుడిచిపెట్టుకుపోతున్నా, ఆపగలిగే నేతలు ఆ పార్టీలో లేరు. ఛింద్వారా వంటి కాంగ్రెస్ కంచుకోటలో కూడా బీజేపీ విజయం సాధించింది.

సామాజిక పరిస్థితులు పూర్తిగా పరిపక్వం కాకుండా సమాజంలో ఏ మార్పూ సంభవం కాదని. మార్పుకు దోహదం చేసే శక్తులు ఇంకా బలహీనంగా ఉన్నాయని ఈ ఎన్నికలు నిరూపించాయి. అందువల్లే బహుశా భారత ప్రజలు మోదీని పూర్తిగా తిరస్కరించాలని అనుకోలేదని రుజువయింది. మోదీ ఆకర్షణ, ఆయన భావజాలం, ఆయన హావభావాలు, విన్యాసాలు ఆయన పట్ల ప్రజల్లో పూర్తిగా వికర్షణ కల్పించలేకపోయాయి. అయితే ఈ ఎన్నికల ఫలితాలు ఆయనకు కూడా ఒక సందేశాన్ని ఇచ్చాయనడంలో అతిశయోక్తి లేదు. ఈ ప్రజాస్వామిక పోరు పూర్తిగా మోదీ పేరుపైనే జరిగినందువల్ల ఎన్నికల ఫలితాలు కూడా ప్రజలు మోదీని దృష్టిలో ఉంచుకున్నవే అని చెప్పక తప్పదు. ఆ విషయం గ్రహించినందువల్లే మోదీ ఎన్నికల ఫలితాలు వచ్చినప్పటి నుంచీ పూర్తిగా మారిపోయినట్లు వ్యవహరిస్తున్నారు. బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం ఏర్పాటు చేయడానికి బదులు నేరుగా ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశం ఏర్పాటు చేశారు. ప్రధానమంత్రి తన నివాసంలోనూ, సెంట్రల్ హాలులోను చంద్రబాబు పక్కన కూర్చుని చెణుకులు విసురుతూ, నవ్వుతూ వ్యవహరించిన తీరు, మిత్రపక్షాల పట్ల ప్రదర్శించిన స్నేహశీలత విస్మరించదగిన దృశ్యాలు కావు. ఎన్డీయే భారతీయ ఆత్మ అని ప్రకటించిన మోదీ, జాతీయ ప్రయోజనాలతో ప్రాంతీయ ఆకాంక్షలు ముఖ్యమని చెప్పిన చంద్రబాబు అభివృద్ధి ఎజెండాలు పరస్పరం భిన్నమైనవి కావు. వారిద్దరి ఎజెండా ప్రపంచంలో అనేక అభివృద్ధి చెందిన దేశాలు అనుసరిస్తున్న ఎజెండాకు భిన్నంగా ఏమీ లేదు. అందుకు ప్రత్యామ్నాయ ఎజెండా ఎక్కడా విజయవంతమైన దాఖలాలు లేవు. ప్రజల తీర్పుకు అనుగుణంగా వ్యవహరించడం మంచిదని గ్రహించినందువల్లనేమో ఎన్డీఏ నేతల మధ్య సఖ్యత చాలా సహజంగా కనిపిస్తోంది.

(ఆంధ్రజ్యోతి ఢిల్లీ ప్రతినిధి)

బీజేపీ ఎలా ఓడిపోయింది?

తీర్పు 2024 – 2



■ యోగేంద్ర యాదవ్

ఇటీవలి లోక్‌సభ ఎన్నికల ఫలితాలు పాలక పక్షం భారతీయ జనతా పార్టీకి వ్యతిరేకంగా వచ్చిన ప్రజా తీర్పుగా అర్థం చేసుకోవడం సబబేనా? సబబేనని మాలో ఒకరు (యోగేంద్ర యాదవ్) గట్టిగా వాదించారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన సంఖ్యా బలం ఎన్డీఏకు సమకూరింది. అయితే బీజేపీ తన మెజారిటీని కోల్పోవడమే కాదు, ప్రజామోదాన్ని పొందడంలో కూడా విఫలమయింది. ప్రత్యర్థి పక్షం ఏదీ తన దరి దాపుల్లోకి రాని రీతిలో ఏకైక పెద్ద పక్షంగా బీజేపీ ఆవిర్భవించింది. అయితే 400కి పైగా సీట్లను గెలవాలని, 50 శాతానికి పైగా ఓట్లను కైవసం చేసుకోవాలని స్వయంగా నిర్దేశించుకున్న లక్ష్యాల వెలుగులో బీజేపీ సంఖ్యా బలాన్ని పరిశీలించవలసి వున్నది. అంతకంటే ముఖ్యంగా ఎన్నికల ఫలితాలను వాటి రాజకీయ సందర్భంలో చూడవలసి ఉంది. ఈ సార్వత్రిక ఎన్నికలలో ధన బలం, మీడియా మద్దతు, ప్రభుత్వ యంత్రాంగం, మరీ ముఖ్యంగా ఎన్నికల సంఘం మొదలైనవన్నీ ప్రతిపక్షానికి వ్యతిరేకంగా ఉన్నాయన్న కఠోర వాస్తవం నేపథ్యంలో బీజేపీ జయాపజయాలను అంచనా వేయవలసి ఉంది.

ఈ అవగాహనకు ఒక సంభావ్య వ్యతిరేక వాదన బీజేపీ ఓట్ల వాటా కథ. పాలక పక్షం ఓట్ల వాటా 37.4 శాతం నుంచి 36.6 శాతానికి మాత్రమే పడిపోయింది. నిజానికి ఇది ఉపేక్షణీయమైనది. ఒడిషాలో బీజేపీ ఆశ్చర్యకరంగా జయపతాక నెగురవేసింది. కేరళలో పలు అవరోధాలను అధిగమించి తన ఉనికిని నెలకొల్పుకున్నది. ఆంధ్ర, పంజాబ్‌లలో తన ఉనికిని మెరుగు పరచుకున్నది. మొత్తం మీద దేశవ్యాప్తంగా తన ఉనికిని సుస్థిర పరచుకోవడంలో బీజేపీ పూర్తిగా సఫలమయింది అన్ని రాష్ట్రాలలోను రెండంకెల శాతంలో ఓట్ల వాటాను సాధించుకున్నది. ఈ వాస్తవాల ప్రాతిపదికన సార్వత్రిక ఎన్నికలలో బీజేపీ విజయం సాధించిందని ఆ పార్టీ మద్దతుదారులు వాదిస్తున్నారు. స్వతంత్ర పరిశీలకులు వారితో ఏకీభవించడం లేదు.

రాష్ట్ర స్థాయి ఓట్ల వాటాలను నిశితంగా పరిశీలిస్తే పాలక పక్షాలు కొన్ని ప్రాంతాలలో ఓడిపోయి, మిగతా ప్రాంతాలలో లబ్ధి పొందిన కథ కాదని అర్థమవుతుంది. నిజానికి బీజేపీ పాలక పక్షంగా లేని ప్రతి చోటా ఓటర్లు అక్కడి పాలకపక్షానికి వ్యతిరేకంగా ఓటు వేశారు. ఈ సార్వత్రిక ఎన్నికలలో రెండు విభిన్న బీజేపీలు పోటీ చేశాయి. ఒకటి పాలకపక్ష బీజేపీ, రెండు ప్రతిపక్ష బీజేపీ. పాలకపక్ష బీజేపీ ఈ ఎన్నికలలో తీవ్రంగా నష్టపోగా సవాల్‌దార్ బీజేపీ గణనీయంగా లబ్ధి పొందింది. పాలకపక్షాలు, రాజకీయ ఆధిపత్య వర్గాలకు వ్యతిరేకంగా వేసిన ఓటుతో కొన్ని రాష్ట్రాలలో బీజేపీ బాగా లబ్ధి పొందింది. అయితే బీజేపీకి దక్కిన ఈ లబ్ధి జాతీయ స్థాయిలో ప్రజా తీర్పు ఆ పార్టీకి వ్యతిరేకంగా ఉందన్న వాస్తవాన్ని పాక్షికంగా కప్పిపుచ్చింది దీని వల్ల బీజేపీ దీర్ఘకాలిక లబ్ధి పొందే అవకాశం లేదు.

దేశ వ్యాప్తంగా మూడింట రెండు వంతుల నియోజకవర్గాలలో (కచ్చితంగా చెప్పాలంటే 356 సీట్లు) బీజేపీ ప్రాబల్య రాజకీయ పక్షంగా ఉన్నది. రాష్ట్ర పాలక పక్షంగా లేని చోట్ల కూడా అది ఆధిపత్య పార్టీగా ఉన్నది. బీజేపీ ప్రాబల్య నియోజక వర్గాలు పశ్చిమాన మహారాష్ట్ర, గుజరాత్ నుంచి తూర్పున బిహార్, జార్ఖండ్ దాకా విస్తరించి వున్నాయి. బీజేపీ ప్రస్తుతం పాలకపక్షంగా లేని కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్‌లు కూడా ఈ పరిధిలోకి వస్తాయి. ఈ రాష్ట్రాలలో తీవ్ర నష్టాలను చవి చూసింది. దాని రాజకీయ గుత్తాధిపత్యానికి తీవ్ర విఘాతమేర్పడింది. గత సార్వత్రిక ఎన్నికలలో గెలుచుకున్న 271 నియోజకవర్గాలలో 75ను ఈ సారి కోల్పోయింది అయితే మిగతా రాష్ట్రాలు, ప్రాంతాలలో (187 సీట్లు) బీజేపీ పాలక పక్షాల, రాజకీయ ఆధిపత్య వర్గాల వ్యతిరేక శక్తిగా ఎన్నికల గోదాలోకి దిగింది. అధికారంలో ఉన్న లేదా ప్రాబల్య రాజకీయ పక్షాలను సవాల్ చేసింది. ఒడిషాలో బిజూ జనతాదళ్, ఆంధ్రలో వైసీపీ, బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీని బీజేపీ సవాల్ చేసింది. ఇలా ఆయా రాష్ట్రాలలోని పాలక పక్షాలను సవాల్ చేయడం ద్వారా బీజేపీ లబ్ధి పొందింది. ఈ 187 సీట్లలో గతంలో గెలుచుకున్న వాటి కంటే ఈ సారి 12 సీట్లను అదనంగా కైవసం చేసుకున్నది. మరింత ముఖ్యమైన విషయమేమిటంటే బీజేపీకి 6 శాతం ఓట్లు పెరిగాయి. ఈ మొగ్గు జాతీయ స్థాయిలో ఓట్ల వాటా తగ్గుదలను 1 శాతం మేరకు నివారించింది.

బీజేపీ ఓట్ల వాటా పైకి కనిపించిన దాని కంటే అధ్వాన్నంగా ఉన్నది. 2019లోను, 2024లోను పోటీ చేసిన నియోజకవర్గాలు 399 ఉన్నాయి. వీటిలో 274 నియోజకవర్గాలలో ఓట్ల శాతం బాగా పడిపోయింది. మహారాష్ట్ర, రాజస్థాన్, బిహార్, జార్ఖండ్, హర్యానా, హిమాచల్, పంజాబ్, జమ్ము–కశ్మీర్‌లలో బీజేపీ పోటీ చేసిన అన్ని నియోజకవర్గాలలోను ఆ పార్టీ ఓట్ల వాటా తగ్గిపోయింది. యూపీలో రెండు స్థానాలలో మినహా మిగతా నియోజకవర్గాలు అన్నిటిలోను బీజేపీ ఓట్ల వాటా గణనీయంగా తగ్గింది 20 శాతానికి పైగా ఓట్లతో గెలిచిన స్థానాల సంఖ్య 151 నుంచి 77కి తగ్గిపోయింది. బీజేపీ, కాంగ్రెస్ మధ్య ముఖాముఖీ పోటీ జరిగిన 215 స్థానాలలో బీజేపీకి పడిన ఓట్ల పెరుగుదలను చూద్దాం. గత సార్వత్రిక ఎన్నికలలో ఈ నియోజకవర్గాలలో 90 శాతానికి పైగా కైవసం చేసుకున్నది. ఈ సారి బీజేపీ 153 స్థానాలలో మాత్రమే విజయం సాధించింది. 62 స్థానాలను కాంగ్రెస్‌కు కోల్పోయింది. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఈ నియోజకవర్గాలలో బీజేపీ వ్యతిరేక ఓట్లు 5.5 శాతం పెరిగాయి. ఇది బీజేపీకి తీవ్ర పరాజయమని చెప్పక తప్పదు.

భారతీయ జనతా పార్టీ ఇటీవలి సార్వత్రిక ఎన్నికలలో, పాలకపక్షంగా ఉన్న రాష్ట్రాలలో తీవ్ర నష్టాలను చవిచూసింది. పాలకపక్షాలుగా ఉన్న ప్రత్యర్థి పార్టీలను సవాల్ చేసిన రాష్ట్రాలలో గణనీయమైన లబ్ధి పొందింది. వెన్వెంటనే కాకపోయినా సమీప భవిష్యత్తులో, కాంగ్రెస్‌కు పట్టిన గతి తనకు పట్టకుండా ఉండేందుకు దోహదం చేసే మార్గాలను బీజేపీ కనుగొనవలసి ఉన్నది. పైగా నరేంద్ర మోదీ ప్రజాకర్షణ శక్తి క్షీణించిపోతున్న తరుణమిది. తిరుగులేని భవిష్యత్తును నిర్మించుకునే విషయంలో బీజేపీకి ప్రస్తుత సార్వత్రిక ఎన్నికలు అంతగా నమ్మకాన్ని, భరోసాను ఇవ్వలేవు.



బీజేపీ పాలకపక్షంగా ఉన్న రాష్ట్రాలలో ఆ పార్టీ పోటీ చేసిన స్థానాలలో దానికి వ్యతిరేకంగా పడిన ఓట్ల శాతం గణనీయమైన స్థాయిలో ఉన్నది. ఈ నెగెటివ్ ఓటు రాజస్థాన్‌లో 12 శాతం, హర్యానాలో 12 శాతం, హిమాచల్‌లో 13 శాతం మేరకు ఉన్నది. ఇదే రాష్ట్రాలలో బీజేపీ గత అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలుపొందింది. అయితే ప్రస్తుత ఎన్నికలలో రాజస్థాన్, హర్యానాలలోని కొన్ని ప్రాంతాలలో బీజేపీ పట్ల తీవ్ర వ్యతిరేకత పెరిగిపోవడంతో ఆ పార్టీ గణనీయమైన సంఖ్యలో సీట్లను కోల్పోయింది. ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ తీవ్రంగా నష్టపోయింది ఈ రాష్ట్రంలో బీజేపీకి వ్యతిరేకంగా పడిన ఓట్ల శాతం (6.8శాతం), దాని ఇరుగు పొరుగు రాష్ట్రాలలో నమోదైన బీజేపీ వ్యతిరేక ఓటుతో ఇంచుమించు సమరీతిలో ఉండడం గమనార్హం. బీజేపీ వ్యతిరేక ఓటు బిహార్‌లో 6.9 శాతం మేరకు, జార్ఖండ్‌లో అది 7 శాతం మేరకు ఉన్నది.

బీజేపీ ఓట్ల వాటాలో స్వల్పస్థాయి తగ్గుదల కర్ణాటక, అస్సాం, ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లో చోటుచేసుకున్నది. ఈ అన్ని రాష్ట్రాలలో (కర్ణాటక మినహా) పాలకపక్షం తన సీట్లను చాలావరకు కాపాడుకోగలిగింది. కర్ణాటకలో బీజేపీ వ్యతిరేక ఓటు కొన్ని ప్రాంతాలలో మాత్రమే కేంద్రీకృతమైనప్పటికీ బీజేపీ చాలా సీట్లను కోల్పోయింది. పాలకపక్ష బీజేపీ నష్టపోని రాష్ట్రాలు గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ మాత్రమే. ఈ రాష్ట్రాలలో ప్రతిపక్షం బలహీనంగా ఉండంతో బీజేపీ లబ్ధి పొందింది. బీజేపీ ఓట్లను కొల్లగొట్టడంలో ప్రతిపక్షం పూర్తిగా విఫలమయింది.

బీజేపీ ప్రతిపక్ష పాత్ర నిర్వహించిన రాష్ట్రాలలో పాలకపక్షాల పట్ల వ్యతిరేకత జాతీయ పాలకపక్షానికి సానుకూలంగా పరిణమించింది. తెలంగాణలో బీఆర్ఎస్ పరోక్ష మద్దతు కారణంగా బీజేపీ తన ఓట్ల వాటాను 15.7 శాతం మేరకు అదనంగా పెంచుకున్నది. ఒడిషాలో 7 శాతం అదనపు ఓట్ల పెరుగుదలతో అత్యధిక లోక్‌సభ స్థానాలను గెలుచుకోవడంతో పాటు ఆ రాష్ట్రంలో అధికార పీఠాన్ని కూడా కైవసం చేసుకుంది. కేరళలో 3 శాతం అదనపు ఓట్ల పెరుగుదలతో ఆ రాష్ట్రంలో తన మొదటి లోక్‌సభా స్థానాన్ని బీజేపీ గెలుచుకున్నది. తమిళనాడు, పంజాబ్‌లలో ఒక కీలక భాగస్వామ్య పక్షాన్ని కోల్పోయిన కారణంగా ఆ మాజీ మిత్రపక్షానికి అనుకూలంగా ఉండే సామాజికవర్గాల మద్దతును బీజేపీ కోల్పోయింది. ఆ రాష్ట్రాలలో గతంలో కంటే ఎక్కువ సీట్లలో పోటీ చేసిన కారణంగా బీజేపీ తన ఓట్ల వాటాను మొత్తంగా పెంచుకున్నప్పటికీ విడివిడి నియోజకవర్గాలలో దాని ఓట్ల వాటా స్వల్పంగా తగ్గిపోయింది. ఈ ధోరణికి పశ్చిమ బెంగాల్ ఒక మినహాయింపుగా కనిపిస్తున్నది. ఈ రాష్ట్రంలో పాలక తృణమల్ కాంగ్రెస్‌ను బీజేపీ గట్టిగా ఎదుర్కొన్నది. అయితే ఓట్ల వాటాలో 1.3 శాతాన్ని కోల్పోయింది. అసెంబ్లీ ఎన్నికలలో ఎదురైన పరాజయం నుంచి బీజేపీ ఇప్పటికీ కోలుకోలేదని ఆ ఓట్ల వాటా తగ్గుదల స్పష్టం చేసింది.

భారతీయ జనతా పార్టీ ప్రజామోదాన్ని పొందిందా అన్నది ఈ సార్వత్రిక ఎన్నికల అసలు ప్రశ్నగా చెప్పి తీరాలి. 400కు పైగా సీట్లను, 50 శాతానికి పైగా ఓట్లను గెలుచుకోవాలన్న లక్ష్యాన్ని బీజేపీ తనకుతాను నిర్దేశించుకున్నది. ఆ రికార్డు స్థాయి సీట్లు, ఓట్లు సాధిస్తాననే ఆత్మవిశ్వాసాన్ని ఆ పార్టీ పదేపదే వ్యక్తం చేసింది. ఎన్నికల షెడ్యూలును ప్రకటించక ముందే బీజేపీనే మళ్లీ విజేత అని సర్వత్రా భావించడం జరిగింది. ఆ పార్టీ శ్రేణులకైతే ఈ విషయంలో ఇసుమంత సందేహం కూడా లేదు. బీజేపీ ప్రత్యర్థి పక్షాల సంఖ్యా బలం గురించి ఎవరూ పట్టించుకోలేదు. బీజేపీ మిత్రపక్షాల సంఖ్యా బలంపై కూడా ఎవరూ శ్రద్ధ చూపలేదు మోదీ, ఆయన పార్టీ కేంద్రంగా జరిగిన అధికార క్రీడలో ఆ అంశాలన్నీ యాదృచ్ఛికమైనవేనని భావించడం జరిగింది.

బీజేపీ భవిష్యత్తుకు సంబంధించిన నిజమైన ప్రశ్న: పాలకపక్ష బీజేపీని ప్రతిపక్ష బీజేపీ ఎలా రక్షించగలుగుతుంది? బీజేపీ ఎదుగుదలకు ఆస్కారమున్న రాష్ట్రాలు ఇప్పుడు ఎన్నో లేవు. వివిధ రాష్ట్రాలలో పాలకపక్షాలను సవాల్ చేసిన రాజకీయ శక్తిగా బీజేపీకి సమకూరిన సానుకూలతలు సుదీర్ఘకాలం పాటు కొనసాగవు. ఇది స్పష్టం. వెన్వెంటనే కాకపోయినా సమీప భవిష్యత్తులో, కాంగ్రెస్‌కు పట్టిన గతి తనకు పట్టకుండా ఉండేందుకు దోహదం చేసే మార్గాలను పాలకపక్ష బీజేపీ కనుగొనవలసి ఉన్నది. పైగా నరేంద్ర మోదీ ప్రజాకర్షణ శక్తి క్షీణించిపోతున్న తరుణమిది. తిరుగులేని భవిష్యత్తును నిర్మించుకునే విషయంలో బీజేపీకి ప్రస్తుత సార్వత్రిక ఎన్నికలు అంతగా నమ్మకాన్ని, భరోసాను ఇవ్వలేవు.

(శ్రేయాస్ సర్దేశాయి, రాహుల్ శాస్త్రి సహకారంతో)

(ఇటీవలి లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై ప్రముఖ విశ్లేషకుడు, భారత్ జోడో అభియాన్ జాతీయ కన్వీనర్ యోగేంద్రయాదవ్ అందిస్తున్న ఐదు వ్యాసాల పరంపరలో ఇది రెండవది)

వ్యాసాలు, ఉత్తరాలు పంపవలసిన చిరునామా: ఎడిటోపేజీ, ఆంధ్రజ్యోతి, ప్లాట్–76, అశ్వినీ లే ఔట్, హుడా హైట్స్, రోడ్ నంబరు–70, జూబ్లీహిల్స్, హైదరాబాద్–500033. మెయిల్: editpage@andhrajyothy.com

వర్షాకాలం వేసుకునే రెయిన్ కోట్స్ ఆకర్షణీయమైన రంగుల్లో, అందమైన మోడళ్లలో తయారవుతున్నాయి. వేసుకునే దుస్తులకు తగ్గట్టు రకరకాల మోడల్స్‌లో దొరుకుతున్న రెయిన్ కోట్స్ మీద ఓ లుక్కేద్దామా?



పాంచో రెయిన్‌కోట్: ఈ రెయిన్‌కోట్ ప్లాస్టిక్‌తో తయారవుతుంది. తేలికగా ఉండే ఈ రెయిన్‌కోట్‌ను సునాయాసంగా మడత పెట్టేసి, వెంట తీసుకెళ్లిపోవచ్చు.

పాకెట్ రెయిన్‌కోట్: రెయిన్‌కోట్ కోసం ప్రత్యేకమైన సంచిని కేటాయించ లేనివాళ్లు, ఉపయోగించని సమయాల్లో దాన్ని భద్రంగా దాచాలనుకునేవాళ్లకు అనువైన రెయిన్ కోట్ ఇది. లైట్ వెయిట్, రీయూజబుల్ మెటీరియల్‌తో తయారయ్యే ఈ రెయిన్‌కోట్‌ను చిన్నపాటి పాచ్‌లో, లేదా జేబులో దాచేయవచ్చు.

వాటర్ ప్రూఫ్ రెయిన్‌కోట్: వాటర్‌ప్రూఫ్ రెయిన్‌కోట్స్, వాటర్ రిపెల్లెంట్ రెయిన్‌కోట్స్ కంటే మంచివి. వాటర్ రిపెల్లెంట్ రెయిన్ కోట్స్ తయారీలో నీటిని అంటుకోనివ్వకుండా చేసే రసాయనాలను ఉపయోగిస్తారు. కాబట్టి వాటర్ ప్రూఫ్ తరహా రెయిన్‌కోట్స్‌నే ఎంచుకోవాలి.

సాధారణంగా రెయిన్ కోట్స్ పాలియెస్టర్, రెయాన్ మెటీరియల్స్‌తో తయారవుతూ ఉంటాయి. నైలాన్‌తో పోలిస్తే పాలియెస్టర్ మెటీరియల్ తడిని సమర్థంగా ఆపుతుంది. అలాగే రెయిన్‌కోట్స్ డిజైన్ ఆధారంగా వాటికి వేర్వేరు పేర్లు కూడా ఉన్నాయి.




లవ్లీ రెయిన్‌కోట్స్

క్రీ.శ 1200వ శతాబ్దంలో అమేజాన్ ప్రాంతాల్లో మొట్టమొదటిసారిగా రెయిన్‌కోట్స్‌ను ఉపయోగించిన చారిత్రక ఆధారాలున్నాయి. పాలను పోలిన జిగట పదార్థంతో (రబ్బర్ చెట్ల జిగురు) అప్పట్లో రెయిన్‌కోట్లను తయారుచేసేవారు. యూరోపియన్లు, అన్వేషకులు, అమెరికాస్‌కు ప్రయాణించినప్పుడు, వాన నీళ్లకు తడిచిపోకుండా కాపాడే ఈ రెయిన్‌కోట్లను వాళ్లు కనుగొన్నారు. అమేజాన్ ప్రాంత ప్రజలు రబ్బరు పాలతో రెయిన్‌కోట్లను తయారుచేసుకున్న విధానాన్ని, యూరోపియన్లు, 1700 శతాబ్దంలో కనిపెట్టగలిగారు. అలా అప్పటి నుంచి మెరుగైన రెయిన్‌కోట్ల తయారీ పరిశోధనలు మొదలయ్యాయి. 1824లో, స్కాట్‌ల్యాండ్ కెమిస్ట్, మొట్టమొదటి ఆధునిక రెయిన్‌కోట్‌ను తయారుచేశాడు. దాని తయారీకి ఉపయోగించిన టార్పాలిన్ వస్త్రాన్ని, ఇండియన్ రబ్బర్ క్లాత్ అని అతను సంబోధించేవాడు. అలా అప్పటి నుంచి రెయిన్‌కోట్లు ఎన్నో మార్పులకు గురవుతూ, ఫ్యాషన్ ప్రపంచంలో సైతం ఉనికిని చాటుకోగలిగే స్థాయికి ఎదిగాయి.

విన్నర్

మట్టి కోట మహారాణి



రికార్డులు బద్దలు కొట్టడం ఆమెకు కొత్త కాదు.
పంథొమ్మిదేళ్ల వయసులోనే 'రొలాండ్ గారోస్'ను ముద్దాడింది.
దిగ్గజాలు తలపడే గ్రాండ్‌స్లామ్‌ల్లో విజయాలూ తక్కువేం లేవు.
నాలుగేళ్లలో ఐదు టైటిళ్లు సాధించింది.
ఇప్పుడు... వరుసగా మూడోసారి 'ఫ్రెంచ్ ఓపెన్' నెగ్గి...
మట్టి కోట మహారాణిగా పూలాభిషేకం అందుకొంటోంది.
పోలెండ్ టెన్నిస్ సంచలనం... ప్రపంచ నెంబర్ వన్...
23 ఏళ్ల ఇగా స్వియాటెక్ జైత్రయాత్ర ఇది...

రాకెట్ పట్టి... టెన్నిస్ కోర్టులో అడుగుపెట్టే ఎవరైనా కనే ఒకే ఒక్క కల... గ్రాండ్‌స్లామ్ టైటిల్. మహామహులు తలపడే ఈ మహాసంగ్రామంలో ప్రతి గెలుపు వెనుకా స్ఫూర్తి నింపే జీవిత కథలు ఎన్నో ఉంటాయి. అలుపెరుగని కృషి, పట్టుదల ఉంటాయి. అలాంటి ఒక కథే ఇగా స్వియాటెక్‌ది. పోలెండ్ దేశం వార్సాలో పుట్టింది. ఆమె తండ్రి టోమజ్ కూడా క్రీడాకారుడే. 1988 సియోల్ ఒలింపిక్స్‌లో జాతీయ రోయింగ్ జట్టుకు ప్రాతినిథ్యం వహించారు. తల్లి డొరోటా వైద్యురాలు. అక్క అగట డెంటిస్ట్. తన ఇద్దరు కూతుళ్లను క్రీడాకారులుగా చూడాలనేది టోమజ్ ఆకాంక్ష. దానికి తగినట్టుగానే అగట స్విమ్మింగ్ మొదలుపెట్టింది. కొన్ని కారణాలవల్ల కొన్నాళ్లకు టెన్నిస్‌ను ఎంచుకుంది. అక్కను చూసి స్వియాటెక్ టెన్నిస్ రాకెట్ పట్టుకుంది. ఎందుకంటే అక్కను ఓడించాలని. అయితే ఐటీఎఫ్ జూనియర్ సర్క్యూట్ వరకు పోటీపడిన అగట... గాయాల కారణంగా పదిహేనేళ్ల వయసులో ఆట నుంచి తప్పుకుంది. కానీ స్వియాటెక్ మాత్రం ఎన్ని అవరోధాలు ఎదురైనా పట్టిన రాకెట్ వదల్లేదు. దృఢ సంకల్పంతో ముందుకు సాగింది. పదమూడేళ్లకే ప్రొఫెషనల్ టెన్నిస్ అకాడమీకి వెళ్లి... కఠోర సాధన ప్రారంభించింది.

గెలుపు బాట...

2015 నుంచి ఐటీఎఫ్ జూనియర్ స్థాయిలో పోటీపడిన స్వియాటెక్... ఆ ఏడాది నాలుగు టైటిళ్లు గెలుచుకుంది. ఆ మరుసటి సంవత్సరం జూనియర్ గ్రాండ్‌స్లామ్‌లోకి అడుగుపెట్టి... 'ఫ్రెంచ్ ఓపెన్' డబుల్స్, సింగిల్స్‌లో క్వార్టర్‌ఫైనల్ వరకు వెళ్లింది. 2018లో కాటీ మెక్‌నలీతో కలిసి 'ఫ్రెంచ్ ఓపెన్' బాలికల డబుల్స్ టైటిల్ సాధించిన స్వియాటెక్... అదే ఏడాది 'వింబుల్డన్' గర్ల్స్ సింగిల్స్ విజేతగా నిలిచింది. అప్పటికి ఆమె కెరీర్‌లో అతిపెద్ద విజయం అది. ఇక నాటి నుంచి వెనుదిరిగి చూసుకోలేదు. ఆ విజయాలు ఇచ్చిన ఆత్మవిశ్వాసంతో 'డబ్ల్యూటీఏ' (ఉమెన్స్ టెన్నిస్ అసోసియేషన్) టూర్‌లో పాల్గొంది. పద్దెనిమిదేళ్ల వయసులో... గ్రాండ్‌స్లామ్స్‌లోకి ప్రవేశించింది. 'ఆస్ట్రేలియన్ ఓపెన్', 'ఫ్రెంచ్ ఓపెన్'లలో పోటీపడింది.

సంచలనాలకు చిరునామా...

సంచలనాలకు చిరునామా... స్వియాటెక్ కెరీర్. 2016 నుంచి 2018 వరకు రెండేళ్ల కాలంలో ఆడిన ఏడు ఐటీఎఫ్ సర్క్యూట్ ఫైనల్స్‌లో ఓటమి ఎరుగని క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించింది. ఒక టోర్నీ సెమీఫైనల్ మ్యాచ్‌లో ఆమె కొట్టిన క్రాస్ కోర్ట్ ఫోర్‌హ్యాండ్ డ్రాప్ షాట్... 'డబ్ల్యూటీఏ షాట్ ఆఫ్ ద ఇయర్' (2019)గా ఎంపికైంది. తొలిసారి 'టాప్ 100'లో చోటు సంపాదించింది. అయితే ఆ తరువాత జరిగిన 'వింబుల్డన్', 'యూఎస్ ఓపెన్', 'కెనడియన్ ఓపెన్'లలో వరుస ఓటములు ఎదురయ్యాయి. కానీ ఆమె నిరాశ చెందలేదు. రెట్టించిన ఉత్సాహంతో... మరింత కఠోర సాధనతో... తిరిగి పుంజుకుంది. తనకంటే మెరుగైన సీడ్స్‌ను మట్టి కరిపిస్తూ... ప్రపంచ మహిళల ర్యాంకింగ్స్‌లో 'టాప్ 50'లోకి దూసుకుపోయింది. అదే సమయంలో కాలి గాయం ఆమెను కొన్నాళ్లు ఆటకు దూరం చేసింది.



హ్యాట్రిక్ కొట్టి...

పాదానికి శస్త్రచికిత్స తరువాత స్వియాటెక్ మళ్లీ కోర్టులోకి అడుగుపెట్టింది. 54వ ర్యాంకర్‌గా 2020 'ఫ్రెంచ్ ఓపెన్' బరిలోకి దిగిన ఆమె... సంచలన విజయాలు నమోదు చేసింది. 2019 రన్నరప్, ప్రపంచ 19వ ర్యాంకర్ మార్కెటా వోండ్రొసోవాను తొలి రౌండ్‌లో ఇంటికి పంపించిన స్వియాటెక్... నాలుగో రౌండ్‌లో టాప్‌సీడ్, టైటిల్ ఫేవరెట్ సిమోనా హలెప్‌కు షాకిచ్చింది. తద్వారా సిమోనా 17 వరుస విజయాల జైత్రయాత్రకు బ్రేక్ పడింది. అంతిమ పోరులో ప్రపంచ ఆరో ర్యాంకర్ సోఫియా కెనిన్‌ను ఓడించి తొలి గ్రాండ్‌స్లామ్ గెలిచిన పోలెండ్ క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించింది. అంతేకాదు... 'ఫ్రెంచ్ ఓపెన్' సింగిల్స్ టైటిల్ సాధించిన పిన్న వయస్కురాలిగా రికార్డును తిరగరాసింది. 2022 ఆమె కెరీర్‌లోనే ప్రత్యేకం. ఆ ఏడాది రెండు గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు (ఫ్రెంచ్, యూఎస్ ఓపెన్) ఆమె ఖాతాలో చేరాయి. మరుసటి సంవత్సరం కూడా 'ఫ్రెంచ్ ఓపెన్' సొంతం చేసుకున్న స్వియాటెక్... ఈసారి కూడా టైటిల్‌ను నిలబెట్టుకుంది. గతవారం ముగిసిన టోర్నీ ఫైనల్‌లో 6-2, 6-1తో పన్నెండో సీడ్ పొలినీని చిత్తు చేసి, మట్టి కోటలో హ్యాట్రిక్ టైటిల్స్ సాధించింది. 'రొలాండ్ గారోస్'లో హెనిన్, మోనికా సెలెస్ తరువాత వరుసగా మూడు టైటిల్స్ గెలిచిన మూడో క్రీడాకారిణి స్వియాటెక్.

> **పుస్తకాలు అద్భుత నేస్తాలు...**
>
> నేను టెన్నిస్ కోర్టులో హోరాహోరీగా పోరాడతాను. దూకుడుగా ఆడతాను. ప్రతి పాయింట్‌నూ, దానికి ప్రేక్షకులు కొట్టే చప్పట్లను ఆస్వాదిస్తాను. కానీ కోర్టు బయటకు వెళితే నేను పూర్తి భిన్నమైన వ్యక్తిని. ప్రశాంతంగా గడపడానికి ఇష్టపడతాను. రణగొణ ధ్వనులు, జనసమర్థమైన ప్రదేశాలు నచ్చవు. ఒంటరిగా కూర్చొని 'నేషనల్ జియోగ్రఫిక్' చానల్ చూస్తుంటాను. పుస్తకాలు బాగా చదువుతాను. ఇవాళ ప్రతిఒక్కరూ సామాజిక మాధ్యమాల్లో గంటల తరబడి గడిపి, విలువైన సమయం వృథా చేస్తున్నారు. పుస్తక పఠనం మరిచిపోయారు. సామాజిక మాధ్యమాలే కాదు... ఖాళీ సమయంలో పుస్తకాలు కూడా అద్భుత నేస్తాలు.

అంచనాలు పెరుగుతున్నాయి...

ఇప్పటి వరకు మొత్తం 22 సింగిల్స్ టైటిల్స్ సాధించిన స్వియాటెక్‌పై అంచనాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. 'గత ఏడాది దాదాపు ఆడిన అన్ని టోర్నీలు గెలవడంతో... ప్రతిసారీ అదే స్థాయిలో ఆడగలనని ప్రతిఒక్కరూ ఊహిస్తున్నారు. అది సాధ్యం కాదు. ఎందుకంటే ప్రొఫెషనల్ క్రీడాకారులు అందరూ అద్భుతమైన ప్రతిభ గలవారే. అయితే ఎవరైతే ఒత్తిడి పరిస్థితులను తట్టుకొని మానసికంగా దృఢంగా ఉండగలరో వారే చాంపియన్లు అవుతారు' అంటున్న స్వియాటెక్ ఎక్కడికి వెళ్లినా ఒక స్పోర్ట్స్ సైకాలజిస్ట్‌ను వెంట తీసుకువెళుతుంది. మానసిక ఆరోగ్యానికి ఆమె అంతగా ప్రాధాన్యతనిస్తుంది. 'కెరీర్ ఆరంభం రోజులతో పోలిస్తే నా జీవితం సమూలంగా మారిపోయింది. అయినా ఇవాల్టికీ నేను అదే మనిషిని. నాలో ఎలాంటి మార్పూ రాలేదు. కారణం... మానసిక పరివర్తన. చిన్నప్పటి నుంచి నాతో సైకాలజిస్ట్ ఉంటున్నారు. తను నా క్లిష్ట పరిస్థితులు, అలాగే గెలుపు క్షణాలు దగ్గర నుంచి గమనిస్తుంటుంది. నాకేంకావాలో చెబుతుంది' అంటున్న ఈ పోలెండ్ స్టార్... అపజయాన్నే కాదు, విజయాన్ని ఎదుర్కోవడం కూడా అంత సులువు కాదని చెబుతోంది. ఎంత ఎదిగినా... ఇంటికి ఎన్ని గ్రాండ్‌స్లామ్ ట్రోఫీలు తీసుకెళ్లినా... స్వియాటెక్‌లో ఇసుమంతైనా గర్వం కనిపించదు. అదే ఆమె ప్రత్యేకత.

ఆటకు ముందు సంగీతం...

మ్యాచ్‌కు ముందు ఇంపైన సంగీతం ఆస్వాదించడం స్వియాటెక్‌కు అలవాటు మాత్రమే కాదు... సెంటిమెంట్ కూడా. "గన్స్ ఎన్ రోజెస్, లెడ్ జెప్పెలిన్, జానిస్ జోప్లిన్, లెన్నీ క్రావిట్జ్ సంగీతం తరచూ వింటుంటాను. మొదట్లో మ్యాచ్‌లకు ముందు 'వెల్కమ్ టూ జంగిల్' పాప్ సాంగ్స్ వినేదాన్ని. ఎప్పుడూ ఒకే సంగీతం కాకుండా... ఎప్పటికప్పుడు మారుస్తుంటాను. లేకపోతే అది ఒక మూఢనమ్మకంలా మారిపోతుంది" అంటుంది స్వియాటెక్.

చాలామంది జీవితంలో చిన్న పరీక్షలు, ఇబ్బందులు వచ్చినా ఇట్టే డీలా పడిపోతారు. కొందరు మాత్రం ఎన్ని సమస్యలొచ్చినా ముందుకే అడుగులేస్తారు. అలాంటి కోవలోకే అంచల్ భటేజా చెందుతుంది. పదో తరగతి పరీక్షల ముందు కంటిచూపు కోల్పోయిన అంచల్ ఆ తర్వాత అచంచలమైన విశ్వాసంతో లాయరైంది. ఆమె ప్రస్థానమిదే..

స్ఫూర్తిదాయకం.. అంచల్ కథ



ఈ ప్రపంచాన్ని చూడటానికి కళ్లు కావాలి. కళ్లు లేకపోతే ప్రపంచమే లేదు. అంచల్ భటేజాకు కళ్ల జబ్బు ఉందని.. ఎప్పుడైనా కళ్లు కనిపించకుండా పోవచ్చనే విషయం తల్లితండ్రులకు ముందే తెలుసు. కానీ మంచి ఆహారం.. మందులు- ఇలా వీలైనన్ని శ్రద్ధలు తీసుకున్నారు. కానీ 10వ తరగతికి వచ్చేసరికి- అంచల్‌కు దృష్టి మందగించటం మొదలైంది. డాక్టర్ దగ్గరకు వెళ్తే చూపు కోల్పోయే సమయం వచ్చిందని చెప్పారు. 10వ తరగతి పరీక్షల ముందు అంచల్‌కు చూపు పూర్తిగా పోయింది. దానితో తన తరపున పరీక్షలు రాయటానికి సహాయకులను పెట్టుకొని పదో తరగతి పాస్ అయింది. కాలేజీలో కూడా చేరింది. అంచల్‌కు అసలైన సవాలు అప్పుడు ఎదురయింది. సాధారణంగా విన్న విషయాల కన్నా చదివిన విషయాలను మన మెదడు గుర్తుపెట్టుకుంటుంది. అయితే చూపు లేనివారిలో గ్రహణ శక్తి బాగా పెరుగుతుంది. అంచల్ ఇలా తన సామర్థ్యాన్ని పెంచుకోవాలనుకుంది. చూపు లేని వారి కోసం ప్రత్యేకంగా బ్రెయిలీ లిపిలో తయారుచేసిన పుస్తకాలు చదవటం ప్రారంభించింది. ప్రత్యేకమైన రీడింగ్ టూల్స్‌ను నేర్చుకొని ప్రాక్టీసు చేయటం మొదలుపెట్టింది. అందరూ అంచల్ ఏకాగ్రతను చూసి ఆశ్చర్యపోయేవారు. కళ్లు లేవు కాబట్టి పరీక్షలు రాయటానికి ఒక సహాయకుడిని ఇచ్చేవారు. అంచల్ వారి ద్వారా పరీక్షలు రాసేది. ఎంత ఏకాగ్రతతో పరీక్షలు రాసేదంటే- మిగిలిన వారి కన్నా ఆమె అరగంట ముందే సమాధానాలు రాసేది. ఇలాగే పోటీ పరీక్షలు కూడా రాయటం ప్రారంభించింది. కానీ ఆమెకు టెక్నాలజీని ఉపయోగించుకోవటం ద్వారా మరిన్ని మంచి ఫలితాలు ఉంటాయనిపించింది. దీనితో అంధుల కోసం ప్రత్యేకంగా తయారుచేసిన లాప్‌టాప్‌ను ఉపయోగించటం ప్రారంభించింది. ఈ సమయంలోనే అంచల్- కామన్ లా అడ్మిషన్ టెస్ట్(సీలాట్)ను రాసి బెంగుళూరులోని ప్రతిష్టాత్మకమైన నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ (ఎన్ఎల్ఎస్ఐయూ)లో సీటు సంపాదించింది. ఈ యూనివర్సిటీలో సీటు సంపాదించిన తొలి అంధ విద్యార్థి అంచల్ కావటం ఒక విశేషం!

అదే ప్రారంభం...

లా కాలేజీలో సీటు సంపాదించటంతో అంచల్ ఆగిపోలేదు. ఆమె కథ అక్కడే మొదలయింది. లా చదువుతున్న సమయంలో తొలి ఏడాదే లాప్‌టాప్‌లో పరీక్షలు రాయటం ప్రారంభించింది. సాధారణంగా అంధ విద్యార్థులకు పరీక్షలు రాయటానికి ఒక అరగంట సమయం ఎక్కువగా ఇస్తారు. "కానీ నాకు ఎప్పుడూ ఆ అవసరం రాలేదు. మిగిలిన వారి కన్నా తక్కువ సమయంలోనే పరీక్షలు రాసేదాన్ని. లాప్‌టాప్‌ను సమర్థంగా వినియోగించుకోవటం వల్ల సమయం కలిసొచ్చేది" అంటారు అంచల్. చదువు పూర్తి కాగానే ఆమె ప్రస్తుత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ దగ్గర ఇంటర్న్‌గా చేరింది. "నా ఇంటర్న్‌షిప్ పూర్తయిన వెంటనే చంద్రచూడ్ నాకో ఉత్తరం రాశారు. ఒక ఇంటర్న్‌గా నేను బ్రీఫ్‌లు రాయాల్సి ఉంటుంది. నేను తయారుచేసిన అలాంటి బ్రీఫ్‌లలో తనకు ఎటువంటి సమస్యలు రాలేదని ఆయన పేర్కొన్నారు.. నాకు అంత కన్నా పెద్ద ప్రశంస ఏముంటుంది" అంటారు అంచల్. ఇంటర్న్‌షిప్ తర్వాత అంచల్‌కు దేశంలోనే అత్యున్నత లా సంస్థలో ఉద్యోగమొచ్చింది. ఉద్యోగంలో చేరిన తర్వాత డిజిటల్ ప్రపంచంలో లభించే సమాచారం అంధులకు అందుబాటులో లేదనే విషయం అర్థమయింది. "ప్రతి రోజు కోర్టుకు అనేక పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. వీటి కోసం చాలా పరిశోధన చేయాల్సి ఉంటుంది. ఆ సమాచారమంతా డిజిటల్ ప్రపంచంలో ఉంటుంది. దానిని సేకరించాలంటే మొదట్లో చాలా కష్టంగా ఉండేది. ఎందుకంటే- చాలా వెబ్‌సైట్లు అంధులకు సహకరించే విధంగా ఉండవు..అందువల్ల మొదట్లో నేను ఇతరుల సాయం తీసుకొనేదాన్ని. ఆ తర్వాత నాకు ఆ అవసరం లేకుండా అయిపోయింది" అంటారు అంచల్. దీని కోసం తాను పోరాటం చేయాల్సిన పరిస్థితులు ఉన్నాయని ఆమె గుర్తించింది. దీని కోసం ఆమె తన ప్రయత్నాలు ప్రారంభించింది. అంచల్ కథ- జీవితంలో ఎదురయ్యే కఠిన పరిస్థితులను తట్టుకొని కూడా ఎలా నిలబడవచ్చనటానికి ఒక పెద్ద ఉదాహరణ. మన చుట్టూ ఉన్న సమాజంలో కూడా అనేక మంది అంచల్‌లు ఉన్నారు. వారికి కొద్ది ఊతం ఇస్తే చాలు. తిరుగులేని శక్తిగా ఎదుగుతారు.




వ్యాధి నిరోధక శక్తినిచ్చే...

● విటమిన్స్, మినరల్స్ సపోటాలో పుష్కలం. ఓ రెండు సపోటాలు తింటే జీర్ణక్రియ సాఫీగా జరుగుతుంది. దీనివల్ల పొట్ట సమస్యలు దరిచేరవు.

● ఈ పండులో పీచుపదార్థం ఎక్కువగా ఉంటుంది. దీంతో పాటు పొటాషియం ఉండటం వల్ల రక్తప్రసరణ సాఫీగా జరుగుతుంది. గుండె సంబంధిత ఇబ్బందులు రాకుండా కాపాడుతుంది.

● ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ చర్మ సౌందర్యానికి మేలు చేస్తాయి. ముఖ్యంగా ఎ- విటమిన్ వల్ల చర్మం మీద మృతకణాలు తొలగిపోయిన వెంటనే కొత్త కణాలు వస్తాయి.

● వంద గ్రాముల సపోటాలను తింటే అందులో 83 కేలరీలు అందుతాయి. ఇందువల్ల కడుపు నిండినట్లు ఉంటుంది. అనారోగ్యానికి గురిచేసే ఇతర ఆహారాన్ని తినాలనుకోరు. అందుకే బరువు తగ్గాలనుకునేవాళ్లకు సపోటా సపోర్టుగా పని చేస్తుంది. వారి మెనూలో సపోటాను చేర్చుకోవాల్సిందే.



● కాల్షియం, పాస్ఫరస్ వల్ల ఎముకల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అంతేనా జుట్టు ఆరోగ్యానికి మంచిది.

● ఇందులో చక్కెరశాతం ఉండటం వల్ల త్వరగా శక్తి వస్తుంది. ఈ చక్కెర శరీరానికి ఎలాంటి హాని చేయదు. ఇకపోతే ఎ, సి విటమిన్స్ వల్ల తెల్లరక్తకణాల వృద్ధికి దోహదపడతాయి. వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి.

● సపోటాలు తినటం వల్ల నిద్ర పడుతుంది. మెదడు మీద ప్రభావం చూపడటం వల్లనే నిద్రవస్తుంది. దీనివల్ల ఒత్తిడి తగ్గిపోతుంది.

● డయాబెటిక్ బారిన పడినవాళ్లు ఈ సపోటాను ఎంచక్కా తినొచ్చు.

Printed and Published by **Koganti Venkata Seshagiri Rao**,on behalf of Aamoda Publications Pvt.Ltd Printed and Published at Aamoda Press, Door no.1078, Vengalayapalem village, Guntur Rural Mandal,Guntur, Editor: **K. Srinivas**. Phone No: (0863)2512379,2512376 ,
RNI no.APTEL/2003/9781. **Managing Director : Vemuri Radha Krishna**. Founder: K.L.N.Prasad.


ఆంధ్రప్రదేశ్ పునఃనిర్మాణ
సంకల్ప దీక్షాదక్షుడు
గౌరవనీయులైన
శ్రీ నారా చంద్రబాబు
నాయుడు గారు...
జనచైతన్య రథసారథి
శ్రీ పవన్ కల్యాణ్ గారు
కమల వికాసం సృష్టించిన
శ్రీమతి పురందరేశ్వరి గారు
యువగళ గర్జనతో ఘీంకరించిన
శ్రీ లోకేష్ గారు
ఇతర మంత్రులతో నేడు
కొలువవుతున్న శుభసందర్భాన
మా హార్థికాభినందనలు
with Best Compliments from
NAVAYUGA
Navayuga Engineering Company Ltd.
AN ISO 9001:2015-QMS, AN ISO 14001:2015-EMS, AN ISO 45001:2018-QHSMS COMPANY

నీట్ పరీక్ష ఆరోపణలపై విచారణ జరిపించాలి

గుంటూరు(విద్య), జూన్ 11 : నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ)ను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్ డిమాండ్ చేశారు నీట్ యూజీ 2024 ఫలితాల్లో హర్యానాకు చెందిన ఒకే పరీక్షా కేంద్రంలో ఏడుగురు విద్యార్థులకు ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ రావడం, వారందరికీ 720/720 మార్కులు రావడంతో ఎన్నో అనుమానాలు వస్తున్నాయని, అదే సెంటర్లో ఎగ్జామ్ రాసిన జాన్వీ అనే విద్యార్థిని 179 ప్రశ్నలను అటెంప్ట్ చేయగా అందులో 163 కరెక్ట్ అయ్యాయి. ఆమెకు 636 మార్కులు రావాలి కానీ 720/720 ఎలా వచ్చాయంటూ ప్రశ్నలు లేవనెత్తుతున్నాయని పేర్కొన్నారు. ఇదిలా వుంటే మొదటిసారి జూన్ 14న ఫలితాలు విడుదల చేస్తామని ప్రకటించి ఎన్నికల కౌంటింగ్ రోజున (జూన్ 4) పరీక్షా ఫలితాలు విడుదల చేయటంతో ఎన్నో సందేహాలు లేవనెత్తాయి. నేషనల్ టెస్ట్ ఏజెన్సీ నిర్వహించిన పరీక్షలన్నింటిపై విచారణ జరిపించాలని, పరీక్ష నిర్వహణలో వైఫల్యం చెందినందుకు ఈ ఏజెన్సీని రద్దు చేయాలని కోరారు.

లక్ష్మీపురం రోడ్డుపై ఆక్రమణల తొలగింపు



ఎన్టీఆర్‌స్టేడియం ఎదుట ఉన్న ఆక్రమణలు తొలగిస్తున్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది

గుంటూరు (కార్పొరేషన్), జూన్ 11: నగరంలోని లక్ష్మీపురం మెయిన్ రోడ్డులో గల ఆక్రమణలు మంగళవారం టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగించారు. గత రెండు రోజులుగా ఈ ఆక్రమణపై టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదులు అందాయి. దీంతో టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎన్టీఆర్ స్టేడియం ఎదుట రోడ్డుపై ఉన్న అక్రమలను తొలగించారు.

జగన్‌కు తగిన బుద్ధి చెప్పిన ప్రజలు

● సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు



సమావేశంలో మాట్లాడుతున్న ముప్పాళ్ల నాగేశ్వరరావు, చిత్రంలో జంగాల తదితరులు

గుంటూరు(తూర్పు), జూన్ 11 : దాడులు, బెదిరింపులతో అరాచక పాలన చేసిన జగన్‌కు రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్పారని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. గుంటూరు మల్లయ్యలింగం భవన్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ ఓటమికి వైఫల్యాలు తప్ప మరో కారణం లేదన్నారు. అమరావతి విచ్ఛిన్నం ప్రారంభించిన రోజే జగన్ పతనం మొదలైందన్నారు. ఎన్డీఏ గెలుపునకు, జగన్ ఓటమికి అమరావతి ఉద్యమం కీలకమైం దని అభిప్రాయపడ్డారు. భూములు ఇచ్చిన రైతులకు కౌలు కూడా ఇవ్వకుండా జగన్ ప్రభుత్వం వేధించిందని గుర్తు చేశారు. గెలిచినవాడు రాజు అనే భ్రమలో ఉన్న జగన్‌కు ప్రజలు సరైన గుణపాఠం నేర్పారని అన్నారు. అమ రావతి పోరాటంలో సీపీఐ అనేక ఉద్యమాలు చేసిందని గుర్తు చేశా రు. అమరావతి రైతులకు రెండు సంవత్సరాల నుంచి రావాల్సిన దాదాపు రూ.380 కోట్ల కౌలు బకా యిలు మూడు దశల్లో నూతన ప్రభుత్వం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర, రాష్ట్ర నూతన ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవే ర్చాలని కోరారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, కోటా మాల్యాద్రి పాల్గొన్నారు.

ఆర్కా జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్లు అనిల్‌కుమార్, వాసుబాబు తదితరులు

గుంటూరు(విద్య), జూన్ 11: ఉన్నత విద్యాశాఖ ప్రకటించిన ఏపీ ఈఏపీ సెట్ ఫలితాల్లో ఆర్కా జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని డైరెక్టర్స్ అనిల్‌కుమార్, వాసుబాబు, డీన్ శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ విద్యార్థులు వెయ్యిలోపు ఇద్దరు, 5 వేల లోపు 14 మంది, 10 వేల లోపు 32 మంది, 15 వేల లోపు 65 మంది, 20 వేల లోపు 90 మంది ర్యాంకులు సాధించారని తెలిపారు. అదేవిధంగా అగ్రికల్చరల్, ఫార్మసీ విభాగంలో 500లోపు నాలుగు, వెయ్యిలోపు 8, 5 వేల లోపు 35 మంది, 10వేల లోపు 80 మంది ర్యాంకులు సాధించారని తెలిపారు.


ప్రమాణస్వీకారం వీక్షించేందుకు ఎల్ఈడీ స్క్రీన్‌లు

తెనాలి రూరల్, జూన్ 11: రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు బుధవారం కృష్ణాజిల్లా గన్నవరం మండలం కేసనపల్లిలోని ఐటీ పార్క్ సమీపంలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ నేపథ్యంలో ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రజలందరూ వీక్షించేలా తెనాలిలోని పలు ప్రాంతాల్లో ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయనున్నారు. తెనాలి పట్టణంలోని మునిసిపల్ మార్కెట్ ప్రాంతంలోని పురవేదిక, గాంధీచౌక్, రైల్వేస్టేషన్, ఆర్టీసీ బస్‌స్టాండ్, చిట్టిఆంజనేయస్వామి గుడి వద్ద ప్రత్యేకప్రసారం ద్వారా ఉదయం 10 గంటలనుండి వీక్షించేలా ఏర్పాట్లు చేశారు.

ప్రభుత్వ కార్యాలయాలకు విద్యుత్ శోభ



విద్యుత్ కాంతులీనుతున్న జిల్లా పోలీసు కార్యాలయం



విద్యుత్ వెలుగుల్లో మునిసిపల్ కార్పొరేషన్

గుంటూరు సిటీ, జూన్ 11 : రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బుధవారం ఉదయం 11.27 నిమిషాలకు ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పండగ వాతా వరణం ప్రతిబింబించేలా జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంక రించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం, జిల్లా ఎస్పీ కార్యాలయం, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం, నగరపాలక సంస్థ కార్యాలయం, గాంధీ పార్క్‌తో పాటు వివిధ శాఖల కార్యాల యాలలో విద్యుత్ దీపాల ఏర్పాటుతో వెలుగులు కాంతులీనుతున్నాయి. అదేవి ధంగా కృష్ణా జిల్లా గన్నవరం మండలం, కేసరపల్లి గ్రామంలోని ఐటి పార్క్ సమీపంలో జరిగే ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజలందరూ చూసేందుకు వీలుగా జిల్లాలోని ముఖ్య కూడళ్ళు, మున్సిపల్ కార్పొరేషన్, పురపాలక సంఘాలలోని ముఖ్య కూడళ్ళు , కళ్యాణ మండపాలలో ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు.

ప్రమాణస్వీకారంపై ఎల్ఈడీ స్క్రీన్‌ల ఏర్పాటు

గుంటూరు(కార్పొరేషన్), జూన్ 11 : ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకార కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని ప్రజలు తిలకించేందుకు బుధవారం గుంటూరు నగరంలో 14 ప్రాంతాల్లో ఎల్ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేశామని నగర కమిషనర్ కీర్తి చేకూరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రిగా చంద్రబా బునాయుడు ప్రమాణ స్వీకారం చేయనున్నారని, ప్రమాణ స్వీకార కార్యకమాన్ని నగర ప్రజలు తిలకించడానికి వీలుగా గుంటూరు నగరంలోని ప్రధాన కూడళ్ళు అయిన బస్టాండ్ వద్ద గల ఎన్.టి.ఆర్. సర్కిల్, బారా ఇమాం పంజా సెంటర్, పొన్నూరు రోడ్‌లోని తూర్పు ఎమ్మెల్యే కార్యాలయం వద్ద, మాయా బజార్ సెంటర్, పాత గుంటూరు అంజనేయ స్వామి గుడి వద్ద, హిమని సెంటర్, ఏటుకూరు రోడ్డులోని కన్యకాపరమేశ్వరి అమ్మవారి గుడి వద్ద, నాజ్ సెంటర్, డొంకరోడ్‌లోని ఓంకారం గుడి వద్ద, ఎన్టీఆర్ స్టేడియం, శ్రీనివాసరావుపేటలోని పశ్చిమ నియోజకవర్గ ఎంఎల్ఏ కార్యాలయం వద్ద, గుజ్జనగుండ్ల సెంటర్, అమరావతి రోడ్డు, మిర్చి యార్డు వద్ద ఎల్ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం, గాంధీ పార్క్‌లను విద్యుత్ దీపాలతో అలంకరణ చేయడం జరిగిందన్నారు.

పూర్తిగా దెబ్బతిన్న భవన నిర్మాణరంగం

● ఆరు నెలలు గడిచినా భవన నిర్మాణానికి అనుమతులు రావడం లేదు
● ఓసీ రిలీజ్, మార్ట్‌గేజ్ రద్దుకు భారీగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారు
● మున్సిపల్ అధికారులు అవినీతి, అక్రమాలు భారీగా పెరిగిపోయాయి
● విలేకరుల సమావేశంలో నరేడ్కో క్రెడాయ్ నాయకుల ఆవేదన



సమావేశంలో ప్రసంగిస్తున్న నరేడ్కో క్రెడాయ్ నాయకులు

గుంటూరు(కార్పొరేషన్), జూన్ 11: గుంటూరు లో భవన నిర్మాణరంగం పూర్తిగా దెబ్బతిని పోయిందని, అందుకు ప్రధాన కారణం గుంటూరు మున్సిపల్ శాఖ అధికారులు అని నరేడ్కో, క్రెడాయ్ నాయకులు ఆరోపించారు. మంగళవారం గుంటూ రు నగరంలో ఓ హోటల్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రెండు అసోసియేషన్ల నాయకులు మాట్లాడుతూ గుంటూరు కార్పొరేషన్ పరిధిలో ఆరు నెలలు గడిచిన బిల్డింగ్ అనుమతులు రావటం లేదన్నారు. పూర్తయిన భవనానికి ఓసీ రిలీజ్ చేయడంలో నెలలు తరబడి ఎదురు చూడాలని పరిస్థితి నెలకొందని నాయకులు ఆవేదన చెందారు. ఓసీ రిలీజ్, మార్ట్‌గేజ్ రద్దుకు అధికారులు భారీగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారని అన్నారు. గుంటూరు నగరంలో టౌన్‌ప్లానింగ్ అధికారులు అవినీతి, అక్రమాలు భారీగా పెరిగిపోయాయని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా కొత్త నిబంధనలను గుంటూరు కార్పొరేషన్‌లో అమలు చేస్తున్నారని, దీనిపై టౌన్ ప్లానింగ్ శాఖ డైరెక్టర్ విద్యుల్లత చెప్పినప్పటికీ ఇక్కడ అమలు కావటం లేదన్నారు. కమిషనర్ కీర్తి చేకూరి బాధ్యతలు చేపట్టిన పుటి నుంచి చాలా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. భవన నిర్మాణానికి 15 రోజుల్లోగా అనుమతులు ఇవ్వాల్సి ఉండగా సంవత్సరమైనా కూడా అనుమతులు రావడం లేదన్నారు. గత ప్రభుత్వంలో పూర్తిగా నిబంధన ఉల్లంఘించారని, బిల్డర్లను బాగా ఇబ్బంది పెట్టారన్నారు. సీఆర్‌డీఏ పరిధిలో ఓసి ఇచ్చిన రోజే మార్ట్‌గేజ్ రిలీజ్ చేస్తున్నారని అన్నారు. నిర్మాణరంగం వల్ల నగరానికి 20 నుంచి 25 శాతం ఆదాయం లభిస్తుందని, కీలకమైన నిర్మాణ రంగాన్ని కార్పొరేషన్ అధికారులు పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. వీటిపై న్యాయపోరాటం చేస్తామని, హైకోర్టులో ప్రత్యేక పిల్ వేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో నరేడ్కో అధ్యక్షుడు పి.నాగవంశీ, ఉపాధ్యక్షుడు యాగంటి దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఎం.సీతారామయ్య, సభ్యులు ఈవీ మల్లికార్జునరావు, డి.శ్రీనివాసరావు క్రెడాయ్ గుంటూరు చాప్టర్ అధ్యక్షులు మామిడి రాము, సతీష్‌రెడ్డి, దాసరి నాగశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాత కక్షలతో కత్తితో దాడి

● రాజకీయ రంగుపూసేందుకు శివకుమార్ యత్నం
● బాధితుడు వైసీపీ సానుభూతిపరుడు
● గతంలో ఇరువురూ టీడీపీ వారే
● రాజకీయాలకు సంబంధం లేదన్న సీఐ

తెనాలి క్రైం , జూన్ 11: పాత కక్షల నేపథ్యంలో ఒకరిపై కత్తితో దాడి జరిగిన సంఘటన తెనాలిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం మంగళవారం పట్టణంలోని బోస్‌రోడ్డులో ఓ హోటల్‌లో అల్పాహారం తీసుకొని ద్విచక్రవాహనంపై వెళుతున్న కాళిదాసు సత్యనారాయణను రేషన్ డీలర్ అబ్దుల్ అడ్డగించి అతడి వద్ద ఉన్న కత్తితో దాడికి పాల్పడ్డాడు. ఇది గమనించిన పరిసర ప్రాంతాల్లోని ప్రజలు అతడిని అడ్డుకున్నారు. దాడిలో కాళిదాసు సత్యానికి పలుచోట్ల రక్తగాయాలవడంతో అతడిని స్థానికులు తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యులు చికిత్స అందించి ప్రాణాపాయం లేదని వెల్లడించారు. కేసుపై వన్‌టౌన్ సీఐ దశరధరామారావు విచారణ చేపట్టారు. విచారణలో ఇరువురి మధ్య రేషన్ షాపు వ్యవహారంలో అబ్దుల్‌ను కాళిదాసు సత్యనారాయణ అనేక విధాలుగా వేధింపులకు గురిచేశాడని ఈ నేపథ్యంలోనే హత్యాయత్నం జరిగిందని తమ విచారణలో వెల్లడైందని చెప్పారు. ఇందులో రాజకీయ కోణం ఏ మాత్రం లేదని సీఐ స్పష్టం చేశారు. కొందరు దీనిని రాజకీయంగా మలుస్తూ తెనాలి ప్రాంతంలో అలజడి సృష్టించేందుకు కొందరు యత్నిస్తున్నారని కేవలం వ్యక్తిగత గొడవల వల్లే ఈ ఘర్షణ చోటుచేసుకుందని ప్రజలందరూ గమనించాలని కోరారు. గతంలో వీరిద్దరు తెలుగుదేశం పార్టీ సానుభూతి పరులన్నారు. గత ఐదేళ్లలో కాళిదాసు సత్యనారాయణ (అలియాస్ సత్యం) టీడీపీని వీడి వైసీపీలో చేరాడు. అయితే అబ్దుల్ తెలుగుదేశంలోనే కొనసాగాడు. వైసీపీలో ఉన్న కాళిదాసు సత్యనారాయణ అధికారాన్ని అడ్డుపెట్టుకుని టీడీపీ సానుభూతి పరుడైన అబ్దుల్ నిర్వహిస్తున్న రేషన్ దుకాణాన్ని మూయించేందుకు అనేక ప్రయత్నాలు చేశాడు. కాగా టీడీపీ అధికారంలోకి వచ్చినా కాళిదాసు సత్యం వేధింపులు ఆపకపోవడంతో అబ్దుల్ అతడిపై దాడి చేశాడు.

బాధితుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని

వైసీపీ నాయకుడిపై కత్తితో దాడిచేశారని తెలిసిన వెంటనే మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ స్పందించారు. హుటాహుటిన తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు చేరుకున్న ఆయన బాధితుడిని పరామర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ



దాడి జరిగిన అనంతరం నడుచుకుంటూ వెళుతున్న బాధితుడు కాళిదాసు సత్యనారాయణ

టీడీపీ అధికార మదంతో తమ పార్టీకి చెందిన నాయకుడు కాళిదాసు సత్యంపై హత్యాయత్నం చేశారని ఆరోపించారు. ఇందుకు కూటమి ఎమ్మెల్యే బాధ్యత వహించాలన్నారు. లేనిపక్షంలో వైసీపీ క్యాడర్ కూడా రోడ్డుపైకి వస్తుందన్నారు. తొలిలోనే ఈ విధానానికి ముగింపు పలకడం మంచిదని శివకుమార్ పేర్కొన్నారు.

కూటమిని అప్రదిష్టపాలు చేసేందుకు యత్నం

మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ కాళిదాసు సత్యనారాయణ అలియాస్ సత్యంపై జరిగిన దాడిని రాజకీయ కోణంలో కూటమిని అప్రదిష్టపాలు చేసేందుకు ప్రయత్నం చేసినట్లు పలువురు టీడీపీ నాయకులు ఆరోపించారు.

సర్టిఫికెట్ చూపని విత్తనాల అమ్మకాలు నిలిపివేత

గుంటూరు సిటీ, జూన్ 11: సోర్సు సర్టిఫికెట్ చూపని విత్తనాల అమ్మకాలను నిలిపివేస్తూ వ్యవసాయ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. గుంటూరులోని రాజాగారితోటలో గల విత్తనాల దుకాణాల్లో తనిఖీ బృందం ఏడీఏ సునీత ఆధ్వర్యంలో మంగళవారం దాడులు నిర్వహించారు. శ్రీ వెంకట సాయి సీడ్స్ షాపులో సోర్సు సర్టిఫికెట్ లేకుండా అమ్మకాలు జరుపుతున్నట్లు గుర్తించి అమ్మకాలు నిలిపివేయాలని ఆదేశించారు. షాపు యజమానికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. పలు విత్తనాల షాపుల్లో రికార్డులను పరిశీలించి, గోడౌన్లలో తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల్లో సహాయ వ్యవసాయ సంచాలకులు సునీల్, అర్బన్ ఏవో అంజిరెడ్డి పాల్గొన్నారు.



గుంటూరు రాజాగారితోటలో తనిఖీలు నిర్వహిస్తున్న ఏడీఏ సునీత, సిబ్బంది

Printed and Published by Koganti Venkata Seshagiri Rao,on behalf of Aamoda Publications Pvt.Ltd Printed and Published at Aamoda Press, Door no.1078, Vengalayapalem village, Guntur Rural Mandal,Guntur, Editor: K. Srinivas. Phone No: (0863)2512379,2512376 , RNI no.APTEL/2003/9781. Managing Director : Vemuri Radha Krishna. Founder: K.L.N.Prasad.

నారాయణకు అమరావతి రైతుల అభినందన



నారాయణను సన్మానిస్తున్న అమరావతి జేఏసీ నాయకులు

మంగళగిరి, జూన్ 11: నెల్లూరు సిటీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పొంగూరు నారాయణను అమరావతి రైతులు, జేఏసీ ప్రతినిధులు మంగళవారం కలిసి అభినందనలు తెలియజేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి భారీ విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ నారాయణను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమరావతి జేఏసీ ప్రతినిధులు ఆకుల ఉమామహేశ్వరరావు, ఆకుల పానకాలరావు, పాలకాయల శివనాగేశ్వరరావు, గడదాసు రంగారావు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ.. ఇకపై ఎన్టీఆర్ వైద్య సేవ!



ఆరోగ్యశ్రీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ వైద్య సేవ ఫ్లెక్సీ

మంగళగిరి సిటీ, జూన్ 11: మంగళగిరి బైపాస్ రోడ్డులోని వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్టు పేరును తెలుగు తమ్ముళ్లు ఎన్టీఆర్ వైద్య సేవా కేంద్రంగా మార్చేశారు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎన్టీఆర్ వైద్య సేవ పేరిట వున్న ట్రస్టును వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీగా మార్చింది. దీనికి బదులుగా ఇప్పుడు టీడీపీ నేతలు వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పేరును తొలగించి ఎన్టీఆర్ వైద్య సేవగా మార్చారు. గుంటూరుకు చెందిన టీడీపీ నేతలు కసుకుర్తి హనుమంతరావు, పొదిలి వాసు, సురేంద్రబాబు తదితరులు మంగళవారం మంగళగిరిలోని ఆరోగ్యశ్రీ ట్రస్టు కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. అనంతరం కార్యాలయంపై వున్న వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ట్రస్టు పేరు స్థానంలో ఎన్టీఆర్ వైద్య సేవ కేంద్ర కార్యాలయం ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు.



టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఆంధ్రరాష్ట్రంలో తిరుగులేని మెజార్టీతో అధికారంలోకి వచ్చిన సందర్భంగా వాషింగ్టన్ డీసీలో ఉంటున్న దుగ్గిరాలకు చెందిన డాక్టర్ రంగారావు కుమార్తె నందూరి తులసీప్రసాద్ దంపతులు, తెనాలి ప్రాంతానికి చెందిన ఎన్నారైలు, కేకు కట్‌చేసి, ఆంధ్రరాష్ట్రంలో అమరావతి ప్రాంతాన్ని ప్రపంచంలో ప్రసిద్ధి చెందిన రాజధానిగా నిర్మించాలని ఆకాంక్ష వ్యక్తం చేస్తూ తెలుగువారందరికీ అభినందనలు తెలిపారు. **(దుగ్గిరాల)**

అధ్వానంగా చిలువూరు, పెనుమూలి-నంబూరు రోడ్లు

- రూ.4 కోట్లకు పైగా నిధులతో నిర్మించిన రోడ్డు
- రెండేళ్లైనా కాకమునుపే గుంతలమయం

దుగ్గిరాల, జూన్ 11:రోడ్డు నిర్మించి రెండేళ్లు నిండక ముందే అగాధాలను తలపించే గుంతలు ఏర్పడటంతో అటుగా వెళ్లే వాహనదారులు, రైతులు నానా అవస్థలు పడుతున్నారు. వర్షాకాలం రాకమునుపే రోడ్లు కొద్దిపాటి వర్షానికే నీరు నిలిచి పోతుండటంతో రోడ్లు పూర్తిగా దెబ్బతిని పోయాయి. గత వైసీపీ ప్రభుత్వంలో పెనుమూలి నుంచి నంబూరు వరకూ రూ.2 కోట్లకు పైగా నిధులతో, అదేవిధంగా చిలువూరు నుంచి నంబూరు వరకూ సుమారు 2.5కోట్లతోనూ నిర్మించిన రోడ్లు నేడు గుంతలమయమై ప్రయాణం ప్రమాదకరంగా మారింది. కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చించి నిర్మించిన రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో ఆమార్గం గుండా వెళ్లే వారికి ఇబ్బందులు తప్పడం లేదు. 2022 నవంబరులో ప్రారంభోత్సవం జరుపుకున్న రోడ్డు అనేక చోట్ల దెబ్బతిన్నప్పటికీ కనీస మరమ్మతులు చేపట్టిన దాఖలాల్లేవని రైతులు, వాహనదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొల్లిపర, దుగ్గిరాల మండలాల నుంచి సెక్రటేరియట్‌కు వెళ్లే ఉద్యోగులు, రాజధాని ప్రాంతాని వెళ్లే ప్రయాణికులు, ఎక్కువగా నంబూరు-చిలువూరు మార్గం గుండా ప్రయాణిస్తుంటారు. అదేవిధంగా మినుము, జొన్న, తదితర వాణిజ్య పంటలతోపాటు వరి, మొక్కజొన్న తదితర 5వేల ఎకరాలకు పైగా పంటలను చిలువూరు, నంబూరు, పెనుమూలి, కేఆర్‌కొండూరు, చిలువూరు, దుగ్గిరాల గ్రామాలకు చెందిన రైతులు తమపంటలను లారీలు, ట్రాక్టర్‌లలో ఇదేమార్గం గుండా తరలిస్తుంటారు. రోడ్డుపూర్తిగా సుమారు కిలోమీటరు పొడవున ఒకవైపు కుంగిపోవడంతో లోడుతో వెళ్లే వాహనాలు ఒకవైపుకు ఒరిగిపోతూ ఎక్కడ పల్టీకొడతాయో అన్న భయం గుప్పెట్లో ప్రయాణం కొనసాగిస్తున్నారు. రానున్న వర్షాకాలంలోగా మరమ్మతులు చేపట్టకుంటే రోడ్డు పూర్తిగా దెబ్బతినిపోతుందని, ద్విచక్రవాహనాల ప్రయాణం కూడా కష్టమయ్యే పరిస్థితులు నెలకొనడం ఖాయమంటున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవతీసుకుని కనీస మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులులేకుండా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



నంబూరు - పెనుమూలి - నంబూరు రోడ్డు



భారీగుంతలతో చిలువూరు-నంబూరు ఆర్అండ్‌బీ రోడ్డు

ప్రభుత్వ కార్యాలయాలు కళకళ

మంగళగిరి సిటీ, జూన్ 11: చాలా సంవత్సరాల తరువాత మంగళగిరిలో ప్రభుత్వ కార్యాలయాలు నూతన శోభను సంతరించుకున్నాయి. వైసీపీ పాలనలో వెలవెలబోయిన ప్రభుత్వ కార్యాలయాలు చంద్రబాబు రాకతో మళ్లీ కళకళలాడుతున్నాయి. అమరావతి రాజధాని ముఖద్వారంగా ఉన్న మంగళగిరిలో 2014 నుంచి 2019 వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు నిత్యం ప్రజలకు అందుబాటులో వుంటూ విద్యుద్దీపాలంకరణతో శోభిల్లేవి. ఏపీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు బుధవారం ప్రమాణస్వీకారం చేయనున్న నేపథ్యంలో మంగళగిరిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు నూతన శోభను సంతరించుకున్నాయి. మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయం, విద్యుత్ శాఖ కార్యాలయాలతోపాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయ భవనాలను విద్యుద్దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు.



విద్యుద్దీపాలంకరణలో విద్యుత్‌శాఖ ఏఈ కార్యాలయం



విద్యుద్దీపాలంకరణలో ఎంపీఎంసీ కార్యాలయం

వట్టిచెరుకూరు, కాకుమాను, జూన్ 11: ఉమ్మడి కూటమి అభ్యర్థులు ప్రమాణ స్వీకారం నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల కేంద్రాలైన కాకుమాను, వట్టిచెరుకూరు మండలాల్లో తహసీల్దార్ కార్యాలయాలకు మంగళవారం రాత్రి భారీ ఎత్తున విద్యుద్దీపాలతో కార్యాలయాలను సర్వాంగ సుందరంగా అలంకరించారు. కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించడం పట్ల స్థానికులు ఆసక్తిగా చూస్తున్నారు. రాష్ట్రానికి, పంచాయతీలకు శోభ వస్తుందనడానికి ఇదే నిదర్శనం అవుతాయని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.

మండలంలో రెచ్చిపోతున్న అల్లరిమూకలు

కాకుమాను, జూన్ 11: ఎన్నికల ఫలితాల్లో టీడీపీ గెలుపును జీర్ణించుకోలేని కొన్ని అల్లరిమూకలు మండలంలో భీభత్స వాతావరణానిన సృష్టిస్తున్నాయి. మండల పరిధిలోని అప్పాపురంలో గ్రామ సచివాలయంలో కిటికీకి ఉన్న అద్దాన్ని గుర్తు తెలియని దుండగులు సోమవారం అర్ధరాత్రి సమయంలో పగలకొట్టారు. ఈ సంఘటనపై స్థానిక సర్పంచ్ పొందుగల ఆచారి, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావులు సమాచారాన్ని కాకుమాను పోలీసులకు అందించారు. బాపట్ల పెదనందిపాడు ప్రధాన రహదారి వెంట ఉన్న ప్రభుత్వ కార్యాలయాలపై దాడులు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, జన సంచారం ఉన్న ప్రాంతాల్లోనే ఇటువంటి సంఘటనలు జరిగితే జన సంచారం లేని ప్రాంతాల్లో ఉన్న బవనాల పరిస్థితి ఏంటని వారు అంటున్నారు. గ్రామాల్లో పోలీస్ బందోబస్తు నిర్వహించి అల్లరిమూకల ఆటలను అడ్డుకట్ట వేయాలని ప్రజాప్రతినిధులు, అధికారులు కోరుకుంటున్నారు. అలాగే కొమ్మూరులో ఎన్నికల ఫలితాలు వెలువడిన నాటి నుంచి ప్రతి రోజు తగాదాలు, కొట్లాటలు జరుగుతున్నాయి. సంబంధిత అధికారులు చొరవ తీసుకుని గ్రామాల్లో ప్రశాంత వాతావరణానికి కృషి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

రాజధాని నిర్మాణ పనులపై సీఆర్‌డీఏ కమిషనర్‌తో ఎమ్మెల్యే శ్రావణ్ సమీక్ష



వివేక్ యాదవ్‌తో మాట్లాడుతున్న శ్రావణ్‌కుమార్

తాడికొండ, జూన్ 11: అమరావతి రాజధాని నిర్మాణ పనులపై తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ సీఆర్‌డీఏ కమిషనర్ వివేక్ యాదవ్‌తో సమీక్ష సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. రాజధానిలో ప్రస్తుతం జరుగుతున్న పనులపై, భవిష్యత్తులో జరగాల్సిన పనులపై కమిషనర్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ రాజధానిలో జరుగుతున్న జంగిల్ క్లియరెన్స్ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. గడిచిన ఐదు సంవత్సరాల్లో వైసీపీ ప్రభుత్వం రాజధాని నిర్మాణ పనులను పూర్తిగా నిర్లక్ష్యం చేయటంతో పాటు, ఆడవిని తలపించేలా పిచ్చి మొక్కలు పెరిగిన తొలగించకుండా రాక్షస అనందాన్ని పొందారన్నారు. అమరావతి అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందనే విషయాన్ని వైసీపీ ప్రభుత్వం గ్రహించలేకపోయిందన్నారు. రాజధాని నిర్మాణానికి భూములు త్యాగాలు చేసిన రైతులు, మహిళల కన్నీళ్ల ఫలితమే వైసీపీకి ఎన్నికల్లో ఇలాంటి ఫలితం దక్కిందన్నారు.

రాజధానిలో పేదలకు స్వీట్ల పంపిణీ



తుళ్లూరులో పేద వర్గాల ప్రజలకు స్వీట్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నేతలు

తుళ్లూరు, జూన్ 11: రాజధాని గ్రామం తుళ్లూరులో పేద కుటుంబాలకు మంగళవారం టీడీపీ నేతలు స్వీట్లు పంపిణీ చేశారు. వైసీపీ ప్రభుత్వంలో చేసుకోవటానికి పని లేకుండా పేద వర్గాలు పస్తులున్నారని అన్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిందని.. ప్రతి ఒక్కరికి కావాల్సినంత పని ఉంటుందని, వారి ఆర్థిక స్తోమత పెరుగుతుందన్నారు. ఓట్లు వేసి గెలిపించిన పేద ప్రజలకు నోరు తీపి చేయాలనే ఉద్దేశంతో ప్రతి కుటుంబానికి స్వీట్లు పంపిణీ చేస్తున్నామని మాజీ ఎంపీటీసీ జొన్నలగడ్డ కిరణ్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు జమ్ముల కిరణ్ బండ్ల పట్టాభిరామయ్య, జమ్ముల అనిల్, బీజేపీ నేత కంతేటి బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాపు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా గంధం



గంధం శ్రీనివాసరావు

తాడేపల్లి, జూన్ 11: కాపు సంక్షేమ సేవాసంఘం గుంటూరు జిల్లా అధ్యక్షుడిగా తాడేపల్లి మండలం కుంచనపల్లికి చెందిన హైకోర్టు న్యాయవాది, విజయవాడ బార్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి గంధం శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీరాములు ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీనివాసరావు గత 25 ఏళ్లుగా బెజవాడ బార్ అసోసియేషన్ సభ్యుడిగా ఉంటూ 2022-23లో జరిగిన ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. సంఘం ఆశయాలకు అనుగుణంగా పని చేయాలని కాపుల ఐక్యతకు కృషి చేయాలని, జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేయాలని పులి శ్రీరాములు శ్రీనివాసరావుకు సూచించారు. జిల్లా అధ్యక్షుడిగా ఎంపికైన శ్రీనివాసరావును పలువురు కాపు నేతలు అభినందించారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

కాకుమాను, జూన్ 11: మండల పరిధిలోని గార్లపాడులో గుర్తు తెలియని కుళ్లిన మృతదేహం లభ్యమైంది. ఎస్ఐ రవీంద్ర తెలిపిన వివరాల ప్రకారం గార్లపాడు శివారులో కుళ్లిపోయిన అస్థిపంజరం బయట పడడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ మృతుడి వయస్సు సుమారు 45 ఏళ్ల వరకు ఉంటాయని వివరించారు. ఆచూకీ తెలిసిన వారు కాకుమాను పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు. వీఆర్వో నవీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : ప్రమాదానికి గురై జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న పాతగుంటూరుకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త మల్లాది గోపీనాథ్‌ను తూర్పు ఎమ్మెల్యే నసీర్ మంగళవారం పరామర్శించారు. జీజీహెచ్ సూపరింటెండెంట్‌ను కలిసి గోపి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గోపికి మెరుగైన వైద్యం అందించి ఎప్పటికప్పుడు అతడి ఆరోగ్య పరిస్థితిపై తనకు సమాచారం ఇవ్వాలని నసీర్ ఆదేశించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు జాగర్లమూడి శ్రీనివాస్, వేల్పూరి కిరణ్ తదితరులు ఉన్నారు.



బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే నసీర్

మహిళ ప్రాణం కాపాడిన టీఎన్ఎస్ఎఫ్ నేతలు

తాడేపల్లి టౌన్, జూన్ 11: అత్యవసర సమయంలో రక్తాన్ని ఇచ్చి ఓ మహిళ ప్రాణాన్ని తాడేపల్లి పట్టణ టీఎన్ఎస్ఎఫ్ నేతలు కాపాడారు. వివరాల్లోకి వెళితే.. తాడేపల్లి 20వ వార్డు కౌన్సిలర్ ఇట్టా భాస్కర్ సోదరి కట్టా వరలక్ష్మికి మణిపాల్ ఆస్పత్రిలో అత్యవసర గుండె ఆపరేషన్ చేయాల్సి వచ్చింది. ఇందుకు రక్తం అవసరం కాగా విషయం తెలుసుకున్న టీడీపీ పట్టణ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు పిలుపు మేరకు టీఎన్ఎస్ఎఫ్ నాయకులు దర్శి హరికృష్ణ, మాగంటి కల్యాణ్, కంభం సాయిచంద్, దేవినేని సృజన్, రాజేష్‌లు హార్ట్ సర్జరీకి రక్తమిచ్చి సదరు మహిళ ప్రాణాలు కాపాడారు. వీరికి టిడిపి ఎస్సీ సెల్ పార్లమెంట్ కార్యదర్శి బెజ్జం రామకృష్ణ, కౌన్సిలర్ ఇట్టా భాస్కర్ కృతజ్ఞతలు తెలిపి వారి సేవలను కొనియాడారు.

ఏ నోట విన్నా రాజధాని మాటే

● జరుగుతున్న జంగిల్ క్లియరెన్స్ పనులు

తాడేపల్లి, జూన్ 11: టీడీపీ అధినేత చంద్రబాబు మరోసారి సీఎం కాబోతున్న క్రమంలో, టీడీపీ కూటమి భారీ మెజారిటి సాధించిన దశలో ఏ నోట విన్నా రాజధాని మాటే వినిపిస్తోంది. ఇప్పటి వరకు రాజధానిని పట్టించుకోకుండా ముళ్లపొదల మయం చేసి అభివృద్ధి లేకుండా చేసిన జగన్ ప్రభుత్వం ఓటమి చెందడం అనంతరం కూటమి అధికారంలోకి రావడంతో రాజధాని నిర్మాణం ఊపందుకుంటుందని ప్రతి ఒక్కరూ వ్యాఖ్యానిస్తున్నారు. తదనుగుణంగానే రాజధాని ఏరియాలో ప్లాట్ల వద్ద ఇబ్బడిముబ్బడిగా పెరిగిన ముళ్ల కంపలను జేసీబీలతో యుద్ధ ప్రాతిపదికన క్లియర్ చేసే పనులు ప్రారంభం కావడం సీడ్ యాక్సెస్, హైకోర్టు రహదారి ప్రాంతంలో ఉన్న చెట్లను తొలగించడం, పనులు జరుగుతుండడంతో ఈ ఐదేళ్లలో రాజధాని నిర్మాణం ఓ కొలిక్కి వస్తుందని ప్రతి ఒక్కరూ వ్యాఖ్యానిస్తున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు, నారా లోకేశ్‌లు సైతం రాజధాని నిర్మాణం ప్రారంభిస్తామని చెప్పడమే కాకుండా ఆచరణాత్మకంగా పనులు మొదలు పెట్టించడంతో రాజధాని వాసుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఇన్నేళ్లు తాము పడిన కష్టాన్ని తలుచుకుంటూ ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధిని గమనిస్తున్న రాజధాని వాసులు తమ కష్టాలు గట్టెక్కుతాయని రాజధానికి పొలాలు ఇచ్చిన రైతులు, ప్లాట్లు పొందిన వారు సైతం సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. తమ బిడ్డల భవిష్యత్తు భావితరాల భవిష్యత్తు రాజధాని నిర్మాణంతో ముడిపడి వుందని రాజధాని నిర్మాణం జరిగితే రాష్ట్రాభివృద్ధి కూడా భారీ స్థాయిలో ఉంటుందని సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రజల మనసులు గెలుచుకున్న నేత చంద్రబాబుకు ధన్యవాదాలు అంటున్నారు.

పెరుగుతున్న భూముల రేట్లు..

రాజధాని ప్రాంతంలో నిర్మాణ పనులు జంగిల్ క్లియరెన్స్ పనులు ఆగమేఘాల మీద ప్రారంభమవుతూ ఒక రూపు దిద్దుకుంటున్న నేపథ్యంలో రాజధాని ప్రాంతంలో భూముల రేట్లకు రెక్కలు వచ్చాయి. ఇప్పటి వరకు గజం సుమారు రూ.15లుగా ఉన్న రేట్లు రూ.30 వేల నుంచి రూ.40వేల వరకు పెరిగాయి. సీఆర్‌డీఏ అధికారులు కూడా పనులను స్పీడ్‌గా జరిపిస్తుండడంతో అమరావతి రాజధాని నిర్మాణంపై ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. కొద్దిరోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని రిజిస్ట్రేషన్లు కూడా ఊపందుకుంటాయని పలువురు వ్యాఖ్యానిస్తు న్నారు.



అమరావతి వ్యూ

రాజధాని అభివృద్ధి తథ్యం

● బొప్పన సాంబయ్య, పెనుమాక రైతు



చంద్రబాబు ప్రభుత్వం రావడంతో ఎట్టకేలకు రాజధాని అభివృద్ధికి మార్గం సుగమమయింది. రైతులు తాము పడ్డ కష్టాలకు నేడు ఫలితం దక్కుతుందని భావితరాలకు మంచి భవిష్యత్తు ఉంటుందని పెనుమాక రైతు బొప్పన సాంబయ్య అన్నారు. తాను కూడా రాజధానికి మూడు ఎకరాలు ఇచ్చానని తెలిపారు. గత ప్రభుత్వం వల్ల అభివృద్ధి 20 ఏళ్ల వెనక్కు వెళ్లిందని ప్రస్తుతం చంద్రబాబు దార్శనికతతో జెట్ స్పీడ్‌లో రాజధాని నిర్మాణం జరుగుతుందని రైతుల శ్రమకు ఫలితం దక్కుతుందని చెప్పారు.

మనసున్న మహారాజు నందమూరి బాలకృష్ణ

● టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ

గుంటూరు, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు సేవ చేయాలనే తపన తప్ప మరో ధ్యాస లేని మనసున్న మనిషి నందమూరి బాలకృష్ణ అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహన కృష్ణ అన్నారు. మన్నవ మోహనకృష్ణ యువసేన ఆధ్వర్యంలో బాలకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పుట్టినరోజు వేడుకలకు భారీగా హాజరైన అభిమానుల సమక్షంలో మోహనకృష్ణ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హ్యాట్రిక్ హీరో, హ్యాట్రిక్ ఎమ్మెల్యే అయ్యారని అన్నారు. భారతదేశంలోనే అగ్రగామిగా నిలిచిన బసవతారకం హాస్పిటల్లో ఎంతో మందికి వైద్యాన్ని అందించి, ఒక స్ఫూర్తిదాయ కంగా అందరి మనస్సులో ఉండిపోయిన వ్యక్తి బాలకృష్ణ అని కొనియాడారు. సినీ, సేవా, రాజకీయ రంగంలో నందమూరి బాలకృష్ణ జైత్రయాత్ర ఇలానే కొనసాగాలని మన్నవ మోహనకృష్ణ ఆకాంక్షించారు.



కేక్ కట్ చేస్తున్న మన్నవ మోహనకృష్ణ

జగన్ పాలనలో ఉద్యోగులకు తీవ్ర నష్టం

● ప్రభుత్వ ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ చాంద్ బాషా

గుంటూరు(తూర్పు), జూన్ 11 : జగన్ పాలనలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు తీవ్ర ఆర్థిక నష్టం జరిగిందని ప్రభుత్వ ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ చాంద్ బాషా అన్నారు. మెడికల్ కళాశాల అవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు జరిగిన నష్టాన్ని నూతన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భర్తీ చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా 2020లో పీఆర్సీలో మోసపూరిత హామీ వల్ల ఉద్యోగులు అన్ని విధాలుగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రివర్స్ పీఆర్సీ పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఒక ఇంక్రిమెంట్ ఇవ్వాలని ముఖ్యమంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సంఘ సభ్యులు శివారెడ్డి, కరీముల్లా, పెదరత్తయ్య, ముప్వ శ్రీనివాసరావు, జాన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చాంద్‌బాషా, పాల్గొన్న సంఘ సభ్యులు

చంద్రబాబు సీఎం కావడం ఆంధ్రుల అదృష్టం

● టీడీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు వేములకొండ

గుంటూరు, జూన్ 11(ఆంధ్ర జ్యోతి): నిత్యకృషీవలుడైన చంద్రబాబునాయుడు రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఆంధ్రప్రదేశ్ ప్రజల అదృష్టమని టీడీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ అన్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రి అభ్యర్థిగా జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రకటించిన సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో బీసీ నాయకులు హిందూ కాలేజీ సెంటర్లోని జ్యోతి రావు పూలే విగ్రహం వద్ద చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల శ్రేయస్సుకై నిరంతరం తపించే నిత్య కృషీవలుడు నారా చంద్రబాబు నా యుడును ముఖ్యమంత్రి అభ్యర్థిగా పవన్ కళ్యాణ్ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేసారు. కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ బీసీ నాయకుడు డాక్టర్ నిమ్మల శేషయ్య, చావలి శ్రీనివాసరావు, హనుమంత రాజు, రాచకొండ లక్ష్మయ్య, సూరే శ్రీనివాస్, దేవెళ్ళ మల్లికార్జునరావు, వేంపాటి విజయలక్ష్మి, మేకపోతుల సోమశేఖర్, గుంటి నరసింహారావు, దాసరి రావణ్, మోకరాల రాము, నల్లమేకల శ్రీనివాసరావు, మహేంద్ర తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు



చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న వేములకొండ శ్రీనివాస్, శేషయ్య తదితరులు

దేవూరు భారతికి సీహెచ్ సాంబయ్య స్మారక పురస్కారం

గుంటూరు (తూర్పు), జూన్ 11 : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై ఆత్మీయ ఆర్ట్స్ థియేటర్, సిహెచ్ సాంబయ్య స్మారక పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో 15వ వార్షికోత్సవం సాంబయ్య 30 వ వర్ధంతి సందర్భంగా మంగళవారం శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ దేవూరు భారతికి విద్యాదాత సీహెచ్ సాంబయ్య స్మారక అవార్డుతో సత్కార సభ జరిగింది. సభకు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సీహెచ్ భాస్కరరావు అధ్యక్షత వహించారు. అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఏఎస్ రామకృష్ణ, ఆలయ కమిటీ అధ్యక్షుడు సీహెచ్ మస్తానయ్య, రాష్ట్ర స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ (కో-ఆర్డినేషన్) పయ్యావుల పార్వతి, హిందీ పండితులు పారేపల్లి భార్గవరామ్ దుర్గాప్రసాద్, ప్రముఖ పారిశ్రామికవేత్త సీహెచ్ చైతన్య తదితరులు పాల్గొని దేవూరు భారతిని సాంబయ్య పురస్కారంతో ఘనంగా సత్కరించారు. సభలో ఇటీవల వెలువడిన పదో తరగతి పరీక్షా ఫలితాలలో రాష్ట్ర ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థిని ఆకుల వెంకట నాగసాయి మనస్వికి రూ.10 వేల నగదు పురస్కారంతో ఆత్మీయ సత్కారం జరిగింది. సభానంతరం నాట్యాచారిణి లేఖ్యాభరణి బృందం పలు కీర్తనలకు కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.



దేవూరు భారతికి అవార్డును ప్రదానం చేస్తున్న నిర్వాహకులు

ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

గుంటూరు, జూన్ 11 : గత వైసీపీ ప్రభుత్వంలో ఎటువంటి పరిష్కారానికి నోచుకోని ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను సీఎంగా చంద్రబాబు నేతృత్వం లో పరిష్కారం కావాలని ఔట్ సోర్సింగ్ మాల ఉద్యోగుల జిల్లా కన్వీనర్ బండికల్ల జయచంద్ర ఒక ప్రకటనలో కోరారు. సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తున్న చంద్రబాబు, కూటమి ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

జిల్లాలో 30కి పైగా ఉన్న శాఖల్లో 1500 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులున్నారని, గత ప్రభుత్వం ఆప్కాస్ కార్పొరేషన్ పెట్టినప్పటికీ ఎటువంటి ఉపయోగం లేదన్నారు. నూతన ప్రభుత్వం ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

చంద్రబాబుకు తూర్పు ఎమ్మెల్యే నసీర్ శుభాకాంక్షలు



చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న నసీర్



లోకేశ్‌ను అభినందిస్తున్న కంచర్ల శివరామయ్య

గుంటూరు, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు తూర్పు ఎమ్మెల్యే నసీర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిన నసీర్ ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా భారీ మెజారిటీతో గెలుపొందిన నసీర్‌ను చంద్రబాబు అభినందించారు

● మంగళగిరిలో ఎమ్మెల్యేగా గెలుపొందిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్‌కు టీడీపీ గుంటూరు జిల్లా కార్యాలయ కార్యదర్శి కంచర్ల శివరామయ్య శుభాకాంక్షలు తెలిపారు. ఉండవల్లిలోని ఆయన నివాసానికి వెళ్లి ఆయనను అభినందించారు. మంగళగిరి చరిత్రలో తిరుగులేని మెజార్టీ సాధించారని కొనియాడారు.


స్వర్గీయ కళ్లం పానకాలరెడ్డి
జననేతలకు
హృదయపూర్వక
శుభాకాంక్షలు
మొన్నటి నిరంకుశ ప్రభుత్వ,
ఆ పాలకుల ఆరాచకాలు,
దౌర్జన్యాలకు
వ్యతిరేకంగా పోరాడి...
ప్రజాక్షేత్రంలో మరోమారు
తిరుగులేని నేతగా...
పొన్నూరు నియోజకవర్గానికి
ఆరవసారి శాసనసభ్యునిగా ఎన్నికైన
మా అన్న... డైనమిక్ లీడర్
శ్రీ ధూళిపాళ్ళ నరేంద్ర గారికి
హృదయపూర్వక
శుభాకాంక్షలు
కొమ్మారెడ్డి కిరణ్
మండల టిడిపి మాజీ అధ్యక్షులు, తాడేపల్లి
కళ్లం రాజశేఖరరెడ్డి (రాజా)
తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు, గుంటూరు

తెనాలి వార్తలు



నాదెండ్ల మనోహరాన్ని, ఆమె సోదరుడు సుబ్బారావును సత్కరిస్తున్న వీరవల్లి మురళి, నాగభూషణం తదితరులు

కూటమి విజయానికి మనోహరం కృషి అభినందనీయం

● వీరవల్లి మురళి

తెనాలి రూరల్, జూన్ 11: సార్వత్రిక ఎన్నికల్లో కూటమి విజయానికి తెనాలి ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్ సతీమణి డాక్టర్ మనోహరం చేసిన కృషి అభినందనీయమని గణేష్ యూత్ కన్వీనర్, టీడీపీ సీనియర్ నాయకులు వీరవల్లి మురళి అన్నారు. మంగళవారం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో వీరవల్లి మురళి, అంగలకుదురు ఉపసర్పంచ్ కనగాల నాగభూషణంల ఆధ్వర్యంలో డాక్టర్ మనోహరాన్ని, ఆమె సోదరుడు సుబ్బారావును గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ కూటమి విజయానికి మనోహరం చేసిన ప్రచారం ప్రజలను ఆలోచింపజేసిందన్నారు. అంగలకుదురు గ్రామ ఉపసర్పంచ్ కనగాల నాగభూషణం మాట్లాడుతూ జనసేన, టీడీపీ ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలతో మమేకమై ఐకమత్యంతో ఎన్నికల ప్రచారం నిర్వహించారన్నారు. నియోజకవర్గంలో మనోహరం తనదైన శైలిలో ప్రజల ఆదరణ పొందారని ఆమెను సత్కరించడం సంతోషంగా ఉందన్నారు. పట్టణంలోని 29వ వార్డు నుంచి పెద్దసంఖ్యలో టీడీపీ, జనసేన పార్టీ నాయకులు పాల్గొని మనోహరానికి శుభాకాంక్షలు తెలిపారు. గణేష్ యూత్ సభ్యులు ఎల్ఎమ్ఎల్ ఖాదర్, నిజాముద్దీన్, సలాం, మంచుమర్తి భాస్కరరావు, శంకర్‌నాయక్, మహేష్ నాయక్, బిట్రాయుగుంధర్, బత్తుల శ్రీనివాసరరావు, ఎలీషా, మంచాల అంకారావు, హనుమంతరరావు, అనీల్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణస్వీకారం వీక్షించేందుకు ఎల్ఈడీ స్క్రీన్‌లు

తెనాలి రూరల్, జూన్ 11: రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు బుధవారం కృష్ణాజిల్లా గన్నవరం మండలం కేసనపల్లిలోని ఐటీ పార్క్ సమీపంలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ నేపథ్యంలో ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రజలందరూ వీక్షించేలా తెనాలిలోని పలు ప్రాంతాల్లో ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయనున్నారు. తెనాలి పట్టణంలోని మునిసిపల్ మార్కెట్ ప్రాంతంలోని పురవేదిక, గాంధీచౌక్, రైల్వేస్టేషన్, ఆర్టీసీ బస్‌స్టాండ్, చిట్టిఆంజనేయస్వామి గుడి వద్ద ప్రత్యక్షప్రసారం ద్వారా ఉదయం 10 గంటలనుండి వీక్షించేలా ఏర్పాట్లు చేశారు.

చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ

తెనాలి, మారీసుపేట జూన్ 11: స్థానిక బోసురోడ్డులోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద అన్నదాత సుఖీభవ తెనాలి వారి ఆధ్వర్యంలో చలివేంద్రంలో చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. మంగళవారం అన్నదాత సుఖీభవ సభ్యుల సహకారంతో చల్లని మజ్జిగను, తాగునీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యుడు కుర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 50 రోజులుగా చలివేంద్రంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి దాతల సహకారంతో సుమారు రూ.1లక్ష50 వేల రూపాయలతో మజ్జిగ, తాగునీరు అందించామని, ఆ సేవలు నేటితో ముగిసాయని తెలిపారు. కార్యక్రమంలో తుల్లిమిల్లి పోతరాజు, కొత్తగొర్ల శ్రీనివాసరావు, ఏవీ ప్రతాప్, దొబ సందీప్, జీవీ నారాయణ, ధూళిపూడి శ్రీరామూర్తి, శిఖరం వరప్రతాప్, రాచకొండ మురళికృష్ణ కుమార్, బాలు నాయక్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.



పూర్ణాహుతి నిర్వహిస్తున్న అర్చకులు

ముగిసిన పంచముఖ ఆంజనేయస్వామి వార్షికోత్సవాలు

తెనాలి అర్బన్, జూన్ 11: షరాఫ్ బజారులోని పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న వార్షికోత్సవాలు మంగళవారం ముగిశాయి. శ్రీసువర్చలా సమేత పంచముఖ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. గాయత్రి హోమం, హనుమాన్ చాలీసా, విశేష అర్చన, పూర్ణాహుతి, ఉంజల్ సేవ కార్యక్రమాలను కన్నుల పండువగా జరిపారు. భక్తులు చేపట్టిన లక్ష హనుమాన్ చాలీసా కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేశారు అర్చకులు రొంపిచర్ల శ్రీనివాసమూర్తి, నాగమారుతీ, కిరణ్, సురేష్ పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. ఈవో శ్రీనివాసరెడ్డి, ఎస్‌బి శివ, బాలకృష్ణ, నిఖిల్, త్రిమూర్తి, వెంకటేశ్వరరావు, అనురాధ తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ కాంతులతో విరాజిల్లుతున్న బాపట్ల తహసీల్దార్ కార్యాలయం

విద్యుత్ కాంతులతో ప్రభుత్వ కార్యాలయాలు

● సీఎం ప్రమాణస్వీకారం ఎల్ఈడీల ద్వారా వీక్షించే ఏర్పాట్లు

బాపట్ల, జూన్ 11: నియోజకవర్గంలోని బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాలలో, బాపట్ల పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు మొత్తం విద్యుత్ దీపాలతో అలంకరించారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు బుధవారం ప్రమాణస్వీకారం చేయనున్న నేపథ్యంలో ఈ విధంగా పెద్దఎత్తున విద్యుత్ దీపాలు అలంకరించి నూతన ప్రభుత్వానికి స్వాగతం పలుకుతున్నారు. బాపట్ల తహసీల్దార్ కార్యాలయంతోపాటు ఐసీడీఎస్, మున్సిపల్, సచివాలయాలు, మండల పరిషత్ కార్యాలయాలు మొత్తం అలంకరించారు. అదేవిధంగా బుధవారం ముఖ్యమంత్రి ప్రమాణస్వీకార మహోత్సవాన్ని వీక్షించేందుకు బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ఆధ్వర్యంలో అతిపెద్ద ఎల్ఈడీ టీవీలను ఏర్పాటు చేస్తున్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలోని డాక్టర్ బీవీ నాథ్ ఆడిటోరియంలో, విజయలక్ష్మీపురం రోటరీకళ్యాణ మండపంలో, మార్కెట్ దగ్గర ఆర్యవైశ్యకల్యాణ మండపంలో ఎల్ఈడీ స్క్రీన్‌ల ద్వారా ప్రత్యక్షప్రసారం వీక్షించే ఏర్పాట్లు చేశారు. తహసీల్దార్ ఎం.శ్రావణ్‌కుమార్ పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు పార్టీశ్రేణులు, అభిమానులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

నేడు శ్రీ కన్యకా పరమేశ్వరి షాపింగ్ కాంప్లెక్స్ వద్ద వేడుకలు

నూతన మంత్రిమండలి ప్రమాణస్వీకారోత్సవం సందర్భంగా బుధవారం సాయంత్రం 6 గంటలకు మామిడాల రామాంజనేయులు, మి త్రమండలి ఆధ్వర్యంలో బాపట్ల రథం బజారులోని శ్రీ కన్యకాపరమేశ్వరి షాపింగ్ కాంప్లెక్స్ వద్ద వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. భారీ కేక్‌ను సిద్ధం చేశారు. కూటమి నాయకులు, కార్యకర్తలతోపాటు అభిమానులు పెద్దసంఖ్యలో రావాలని నిర్వాహకులు కోరారు.

పిట్టలవానిపాలెం మండలంలో...

పిట్టలవానిపాలెం, జూన్ 11 : నూతన ప్రభుత్వ ప్రమాణ స్వీకారం సందర్భంగా మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం, మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మూడురోజులపాటు ఆయా కార్యాలయాల భవనాలకు విద్యుత్ కాంతులతో అలంకరించారు.

ప్లాస్టిక్ వినియోగంపై కొరడా ఏదీ..?

● విచ్చలవిడిగా ప్లాస్టిక్ కవర్ల వినియోగం
● కాలువల్లో పేరుకుపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలు
● చర్యలు లేకుంటే ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పు



విచ్చలవిడిగా ఉపయోగిస్తున్న పాలిథిన్ కవర్లు

తెనాలి రూరల్, జూన్ 10: ప్లాస్టిక్ రహిత సమాజాన్ని స్థాపిద్దాం అంటూ ప్రచారాలతో చైతన్యవంతులను చేశామంటున్న తెనాలి మునిసిపాలిటీకి పట్టణంలో రోజు రోజుకు పెరిగిపోతున్న నిషేధిత ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై ఉదాసీనంగా వ్యవహరిస్తోంది. తెనాలి పట్టణానికి వివిధ రకాల పనులమీద వేలాది మందిగా ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. తెనాలి మార్కెట్ ప్రాంతంలో కూరగాయలు, పండ్లు, నిత్యావసరాలను ఎక్కువ సంఖ్యలో కొనుగోలు చేస్తుంటారు. వీటిని ప్యాక్‌చేసి తీసుకువెళ్లేందుకు సౌకర్యవంతగా ఉండేలా పాలిథిన్ కవర్లను వినియోగిస్తున్నారు. అయితే ప్రభుత్వం తొలుత 75 మైక్రాన్లకంటే తక్కువ మందం ఉన్న కవర్లను, ప్లాస్టిక్ ఉత్పత్తులను వాడకూడదని జీవో జారీచేసింది. తిరిగి 120 మైక్రాన్లకు దాని పరిమితిని పెంచింది. నిషేధిత ఉత్పత్తులను వినియోగించకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశాలిచ్చింది. దీంతో అధికార యంత్రాంగం ప్రతిరోజు నిత్యవసరాల దుకాణాలకు, కూరగాయల విక్రయ వ్యాపారుల వద్దకు, హోటల్ నిర్వాహకులు, మాంసం విక్రయదారులు ఇలా అన్నిరకాల వారి వద్దకు వెళ్లి ప్లాస్టిక్ పెనుభూతంపై ప్రజలకు వివరించి వాటి వినియోగాన్ని నిలిపివేద్దామని ప్రతిజ్ఞలు కూడా చేయించారు. ఎవ్వరైనా ప్లాస్టిక్ కవర్లలో సరుకులు తీసుకువెళ్లే అధికారుల కంట పడితే వారిని నిలువరించి కవర్ల వినియోగం ప్రమాదకరమని చెప్పి క్లాత్ సంచులు, లేదా కాగితపు సంచులు వాడుకోవాలని, మాంసం తీసుకువెళ్లేవారు స్టీలు బాక్సులు వంటివి తెచ్చుకోవడం మంచిదంటూ అవగాహన కల్పించారు. ఫలితంగా ప్లాస్టిక్ వాడకం ఎక్కడికక్కడ అదుపులోకి వచ్చింది. గత కొంత కాలంగా మునిసిపల్ అధికారులు ప్లాస్టిక్ మహమ్మారిపై ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు పలువురి నుంచి వినిపిస్తున్నాయి. అందుకు రోజురోజుకు పెరిగిపోతున్న నిషేధిత ప్లాస్టిక్ కవర్ల వినియోగమే సాక్షంగా నిలుస్తున్నాయి. నిత్యం తెనాలికి వచ్చే వేలాదిమంది ఏదో ఒక అవసరంతో కొనుగోలు చేసిన వాటిని తరలించేందుకు ప్లాస్టిక్ కవర్లను వాడుతున్నారు. ఫంక్షన్లలో తాగునీరు, జ్యూస్ స్టాల్స్‌లలో సైతం జ్యూస్, చెరుకురసం వంటివి తాగించేందుకు ప్లాస్టిక్ గ్లాసులను వినియోగిస్తున్నారు. మద్యం షాపుల వద్ద కూడా డిస్పోజ్ ప్లాస్టిక్ గ్లాసులను వినియోగించడం పరిపాటిగా మారింది. కర్రీస్ పాయింట్లలో కూడా వేడి వేడి కూరలన కవర్లలోనే నింపి పార్సిల్స్ ఇస్తున్నారు. వీటిని వినియోగదారులు సద్వినియోగం చేసుకున్న తరువాత ఆ వ్యర్థాలన్నింటిని తీసుకువెళ్లి కాలువలలో పడివేయడంతో అవి రోజులు తరబడి నిలిచిపోయి నీరుపారుదలకు తీవ్ర ఆటంకం కలగజేస్తున్నాయి. తెనాలి ప్రాంతంలో మార్కెట్ వద్ద ఉన్న కాలువను పరిశీలిస్తే నిషేధిత ప్లాస్టిక్ కవర్లు, డిస్పోజ్ గ్లాసులతో నిండి ఉంటుంది. తెనాలి నుంచి అంగలకుదురు వెళ్లే డ్రెయినేజీ నిండా నిషేధిత ప్లాస్టిక్ పేరుకుపోయి జేఎంజే కళాశాల ప్రాంతంలో కాలువలోకి కుప్పలు కుప్పలుగా వచ్చి చేరుతున్నాయి. ఇక జిల్లా ప్రభుత్వవైద్యశాల డ్రైనేజ్, ఇలా పలు ప్రాంతాల్లో ఉన్న కాలువలన్నింటిలో కూడా ప్లాస్టిక్ ఉత్పత్తులే పేరుకుపోయి కనిపిస్తాయి. జేఎంజే కళాశాల వద్ద ఉన్న కాలువలోకి పట్టణంలోని ప్లాస్టిక్ వచ్చి చేరడంతో అంగలకుదురు గ్రామంలో కలుషితమై, తాగునీరు సైతం నురుగలు వస్తూ తమ ప్రాంతాన్ని కలుషితం చేస్తున్నాయని గ్రామ పెద్దలు, ప్రజలు, స్థానిక రైతులు వాపోతున్నారు. పట్టణం నుంచి కాలువలోకి వచ్చే వ్యర్థాలను పంచాయతీ సిబ్బంది, స్థానిక రైతులు వెలికితీసి వాటిని తగలబెట్టేందుకు డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. ఇక తెనాలి డంపింగ్ యార్డు కూడా ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండి ఆందోళన కలిగిస్తోంది. మునిసిపల్ అధికారులు నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తులపై కొరడా విసిరి ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేలా ముందుకు రావాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.



తెనాలి నుంచి కాలువలో వచ్చిన నిషేధిత ప్లాస్టిక్‌ను చూపుతున్న అంగలకుదురు వైస్ సర్పంచ్ నాగభూషణం, ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయిన డ్రెయిన్

పాత కక్షలతో కత్తితో దాడి

● రాజకీయ రంగుపూసేందుకు శివకుమార్ యత్నం
● బాధితుడు వైసీపీ సానుభూతిపరుడు
● గతంలో ఇద్దరూ తెలుగుదేశం పార్టీలోనే
● రాజకీయాలకు సంబంధం లేదన్న సీఐ



దాడి జరిగిన అనంతరం నడుచుకుంటూ వెళుతున్న బాధితుడు కాళిదాసు సత్యనారాయణ

తెనాలి క్రైం, జూన్ 11: పాత కక్షల నేపథ్యంలో ఒకరిపై కత్తితో దాడి జరిగిన సంఘటన తెనాలిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం మంగళవారం పట్టణంలోని బోసురోడ్డులో ఓ హోటల్‌లో అల్పాహారం తీసుకొని ద్విచక్రవాహనంపై వెళుతున్న కాళిదాసు సత్యనారాయణను రేషన్ డీలర్ అబ్దుల్ అడ్డగించి అతడి వద్ద ఉన్న కత్తితో దాడికి పాల్పడ్డాడు. ఇది గమనించిన పరిసర ప్రాంతాల్లోని ప్రజలు అతడిని అడ్డుకున్నారు. దాడిలో కాళిదాసు సత్యానికి పలుచోట్ల రక్తగాయాలవడంతో అతడిని స్థానికులు తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యులు చికిత్స అందించి ప్రాణాపాయం లేదని వెల్లడించారు. కేసుపై వన్‌టౌన్ సీఐ దశరథరామారావు విచారణ చేపట్టారు. విచారణలో ఇరువురి మధ్య రేషన్ షాపు వ్యవహారంలో అబ్దుల్‌ను కాళిదాసు సత్యనారాయణ అనేక విధాలుగా వేధింపులకు గురిచేశాడని ఈ నేపథ్యంలోనే హత్యాయత్నం జరిగిందని తమ విచారణలో వెల్లడైందని చెప్పారు. ఇందులో రాజకీయ కోణం ఏ మాత్రం లేదని సీఐ స్పష్టం చేశారు. కొందరు దీనిని రాజకీయంగా మలుస్తూ తెనాలి ప్రాంతంలో అలజడి సృష్టించేందుకు కొందరు యత్నిస్తున్నారని కేవలం వ్యక్తిగత గొడవల వల్లే ఈ ఘర్షణ చోటుచేసుకుందని ప్రజలందరూ గమనించాలని కోరారు. గతంలో వీరిద్దరు తెలుగుదేశం పార్టీ సానుభూతి పరులన్నారు. గత ఐదేళ్లలో కాళిదాసు సత్యనారాయణ (అలియాస్ సత్యం) టీడీపీని వీడి వైసీపీలో చేరాడు. అయితే అబ్దుల్ తెలుగుదేశంలోనే కొనసాగాడు. వైసీపీలో ఉన్న కాళిదాసు సత్యనారాయణ అధికారాన్ని అడ్డుపెట్టుకుని టీడీపీ సానుభూతి పరుడైన అబ్దుల్ నిర్వహిస్తున్న రేషన్ దుకాణాన్ని మూయించేందుకు అనేక ప్రయత్నాలు చేశాడు. కాగా టీడీపీ అధికారంలోకి వచ్చినా కాళిదాసు సత్యం వేధింపులు ఆపకపోవడంతో అబ్దుల్ అతడిపై దాడి చేశాడు.

బాధితుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని

వైసీపీ నాయకుడిపై కత్తితో దాడిచేశారని తెలిసిన వెంటనే మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ స్పందించారు. హుటాహుటిన తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు చేరుకున్న ఆయన బాధితుడిని పరామర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ అధికార మదంతో తమ పార్టీకి చెందిన నాయకుడు కాళిదాసు సత్యంపై హత్యాయత్నం చేశారని ఆరోపించారు. ఇందుకు కూటమి ఎమ్మెల్యే బాధ్యత వహించాలన్నారు. లేనిపక్షంలో వైసీపీ క్యాడర్ కూడా రోడ్డుపైకి వస్తుందన్నారు. తొలిలోనే ఈ విధానానికి ముగింపు పలకడం మంచిదని శివకుమార్ పేర్కొన్నారు.

కూటమిని అప్రదిష్టపాలు చేసేందుకు యత్నం

మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ కాళిదాసు సత్యనారాయణ అలియాస్ సత్యంపై జరిగిన దాడిని రాజకీయ కోణంలో కూటమిని అప్రదిష్టపాలు చేసేందుకు ప్రయత్నం చేసినట్లు పలువురు టీడీపీ నాయకులు ఆరోపించారు. ఘటన జరిగిన తదుపరి ఆసుపత్రికి రావడం.. బాధితుడిని పరామర్శించి విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ వారిపై కూటమి అభ్యర్థులు దాడులకు తెగబడుతున్నారంటూ ప్రజలను రెచ్చగొట్టేలా మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్ దీనిపై స్పందించాలనటం సరికాదన్నారు. సీఐ కేసు విచారణ చేసి రాజకీయ కోణం ఇందులో ఏ మాత్రం లేదనటం గమనించాలని టీడీపీ నాయకులు కోరారు.

కట్టలు తవ్విన వారిపై చర్యలు లేనట్టేనా?

● నల్లమడ రైతు సంఘం ఆందోళన చేసినా పట్టించుకోరా?
● వైసీపీ శ్రేణులపై ఫిర్యాదులు.. పట్టించుకోని అధికారులు



అడవిపంచాయతీ వెంకటరంగాపురం-కప్పలవారిపాలెం మధ్య నల్లమడ డ్రెయిన్ కట్టలు తవ్వి ఇసుక తరలించిన చిత్రం

బాపట్ల, జూన్ 11 : వరద సమయంలో ముంపు సమస్య తలెత్తకుండా నల్లమడ డ్రెయిన్ కట్టలు పటిష్టపర్చాల్సిన అధికారులు కట్టలు తవ్వి ఇసుక తరలిస్తున్నప్పటికి పట్టించుకోకపోవటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమౌతున్నాయి. ఎంతోకాలంగా వైసీపీ నాయకులు నల్లమడ కట్టలను తవ్వి తరలిస్తున్నప్పటికి డ్రైనేజి అధికారులు ఏమాత్రం పట్టించుకోలేదు. దీనిపై బహుజన సమాజ్ పార్టీ నాయకులతో పాటు నల్లమడ రైతు సంఘం నాయకులు సైతం ఆందోళన చేసి ఫిర్యాదులు కూడా చేశారు. అయినప్పటికి నేటి వరకు చర్యలు తీసుకోకపోవటం దారుణం. గతంలో అప్పికట్ల గ్రామ సమీపంలో ఓ వైసీపీ నాయకుడు కట్టలు పెద్ద ఎత్తున తవ్వి తరలించాడు. ఆ తర్వాత కొండుభొట్లపాలెం గ్రామంలో మరో వైసీపీ నాయకుడు కట్టల మట్టి తవ్వి పెద్ద ఎత్తున విక్రయించి సొమ్ము చేసుకున్నాడు. ప్రస్తుతం పిన్నిబోయనవారిపాలెం గ్రామసమీపంలో అడవిపంచాయతీ కప్పలవారిపాలెం-వెంకటరంగాపురం గ్రామాల మధ్య నల్లమడ డ్రెయిన్ కట్ట ఇసుకను తవ్వి రియల్ ఎస్టేట్ భూమికి తరలించారు. ఇందులో కొంతమంది అధికారుల పాత్ర ఉందని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుదే రాజారావు ఆరోపించారు. పోలీసులకు, రెవెన్యూ అధికారులకు, డ్రైనేజి అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండాపోయిందని వారు పేర్కొంటున్నారు. ఇటీవల ఈ విషయంపై డ్రైనేజి జేఈ భరద్వాజ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశానని చెప్పినప్పటికి ఇప్పటి వరకు దీనిపై ఏమాత్రం పురోగతి లేకపోవటం చూస్తుంటే బీఎస్పీ నాయకులు చేసే ఆరోపణలకు బలం చేకూర్చినట్లు కనిపిస్తున్నది. ప్రభుత్వం మారినా, నల్లమడ రైతు సంఘం నాయకులు ఫిర్యాదులు చేసినా అధికారులు తమకేమి జరగదన్నట్లు ఘరానాగా తిరగటంపై వెంటనే విజిలెన్స్ విచారణ చేయించాలని గుదే రాజారావు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంలో ఆ ప్రాంతానికి చెందిన వీరాంజనేయరెడ్డితోపాటు ఒక ఉపాధ్యాయుడి పాత్ర కీలకంగా ఉందని ఆయన ఆరోపించారు. దీనిపై చర్యలు తీసుకునే వరకు తాము పోరాటం చేస్తామని తెలిపారు.



పిన్నిబోయనవారిపాలెం గ్రామ సమీపంలో కట్టలు తవ్విన మట్టిని రియల్‌ఎస్టేట్ భూమిలో పోసిన చిత్రం

డివైడర్‌ను ఢీకొని యువకుడి మృతి

బాపట్ల, జూన్ 11: బాపట్ల వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలో ఓ యువకుడు బైక్‌పై వెళుతూ డివైడర్‌ను ఢీకొట్టాడు. మంగళవారం సాయంత్రం జరిగిన ఈ సంఘటనలో ఆ యువకుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు గుర్తించారు. మృతుడు బాపట్ల మండలం నరసాయపాలెం గ్రామానికి చెందిన సాదు వినోద్ (35)గా గుర్తించినట్లు సమాచారం. మృతదేహాన్ని ఏరియా వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ యు.శ్రీనివాసులు తెలిపారు.

వైభవంగా వార్షిక బ్రహ్మోత్సవాలు

బాపట్ల, జూన్ 11: పట్టణంలోని ఎస్ఎన్‌పి అగ్రహారం విన్నకోటవారి వీధిలో ఉన్న శ్రీప్రసన్న దుర్గాభవానీ మాత ఆలయంలో 23వ వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం ఉదయం అభిషేకాలు, గణపతి, సుబ్రహ్మణ్య, రుద్ర, నవగ్రహ, సుదర్శన, శాంతిహోమం జరిగింది. సాయంత్రం దుర్గామల్లేశ్వరిస్వామి కల్యాణమహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఓ భక్తురాలు అమ్మవారికి ముక్కెర (బంగారపు ముక్కుపుడక), మరొక భక్తురాలు వెండి పూలదండను అందజేశారు. పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

జీజీహెచ్‌లో క్షతగాత్రులకు వైద్య చికిత్సలు

● మరో రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

పెదకాకాని, జూన్ 11: గత రాత్రి పెదకాకానిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృత్యువాత పడగా మిగిలిన వారు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.. పాత గుంటూరు చెందిన చరణ్ తేజ, మధుబాబు, పేరేచర్లకు చెందిన రాంబాబులు మృత్యు వాతపడ్డారు. వీరంతా టాటా ఏసీలో రాగా..... కారులో ఉన్న డ్రైవర్ రవిబాబుకు రెండు కాళ్లు విరిగి పోయాయి. తేజస్విని అనే యువతికి గాయాలయ్యాయి. కాగా ఈ సంఘటనలో తీవ్ర గాయాలతో ఒక వ్యక్తి మృత్యుతో పోరాడుతున్నాడు.

మరో రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

పెదకాకాని సమీపంలోని వై జంక్షన్ వద్ద గత అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు దుర్మరణం చెందాడు. గుంటూరు జేకేసీ కాలేజీ రోడ్లో ఉంటున్న తాళ్లపల్లి లక్ష్మీనారాయణ (21) అనే యువకుడు తన స్నేహితుడైన బైక్ మెకానిక్ తో కలిసి విజయవాడ వెళ్లి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. మార్గమధ్యలోని వై జంక్షన్ వద్ద హైవేపై ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్ ఢీకొట్టగా, వెనక కూర్చుని ఉన్న లక్ష్మీనారాయణ బైక్‌పై నుంచి కిందపడ్డాడు. ఈ ఘటనలో లక్ష్మీనారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు.

ఘనంగా కోదండ రామస్వామి ఆలయ వార్షికోత్సవం



ప్రత్యేక పూజలందుకున్న కోదండ రామ స్వామి

పొన్నూరు టౌన్, జూన్ 11: మండల పరిధిలోని వడ్డిముక్కలలోని సీతలక్ష్మణ హనుమత్ సమేత కోదండ రామస్వామి ఆలయ 18వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. కోదండ రామస్వామితోపాటు సిద్ధి వినాయక స్వామి ఆలయ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఆలయాల్లోని మూలవిరాట్‌లకు పంచామృత అభిషేకాలు జరిపారు. అనంతరం విశేష మల్లె పూల పూజలు జరిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు చిలకపాటి వీరరాఘవాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలి

● మండల వైద్యాధికారి ప్రియాంక



సమావేశంలో మాట్లాడుతున్న మండల వైద్యాధికారి ప్రియాంక

కొల్లిపర, జూన్ 11: ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యసేవలు అందించాలని మండల వైద్యాధికారి వేముల ప్రియాంక అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మున్నంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆషాడే సందర్భంగా ఆమె ఆషా కార్యకర్తలు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఆషా కార్యకర్తలకు, ఆరోగ్య సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ ప్రజలకు వైద్యసేవలు అందించే విషయంలో అశ్రద్ధ పనికిరాదన్నారు. ముఖ్యంగా గర్భిణులకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. చిన్నారులకు, గర్భిణులకు తగిన సమయంలో టీకాలు ఇవ్వాలన్నారు. వర్షాలు పడుతున్నాయి కాబట్టి అంటువ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. సమావేశంలో పీహెచ్ఎన్ సుమతి, ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది, ఆషా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకుడు బసవపున్నారెడ్డిపై ఫిర్యాదు

బాపట్ల, జూన్ 11: వైసీపీ నాయకుడు మోదుగుల బసవపున్నారెడ్డిపై ఏబీఎం స్కూల్ అండ్ ప్రాపర్టీస్ కరస్పాండెంట్, కస్టోడియన్ ఇనగలూరి మాల్యాద్రి, కార్యదర్శి పెరుమాళ్ళ శాంత ఆనందకుమారన్‌లు మంగళవారం పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాపట్ల నడిబొడ్డున సర్వేనెంబరు 551-ఎబి, 549లలో ఎకరం 50సెంట్ల భూమిలో 100 సంవత్సరాలుగా స్కూల్ నడుపుకుంటున్నామని అయితే స్కూల్‌కు ఎటువంటి సంబంధంలేని వైసీపీ నాయకుడు మోదుగుల బసవపున్నారెడ్డి కొనుగోలు చేసినట్లు నెల్లూరు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కె.ప్రసాదరావు, జి.డేవిడ్ దానియేల్ దివాకర్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు చూపిస్తున్నాడని ఆరోపించారు. కొంతకాలంగా సంస్థ మీద కేసులు వేస్తూ సంస్థ కార్యకలాపాలకు ఆటంకం పరుస్తున్నాడని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. 100 సంవత్సరాలు నుంచి అన్ని హక్కులు కలిగిన ఏబీఎం స్కూల్ కాంపౌండ్ స్థలాన్ని అమ్మినా, కొనినా వారిపై చట్టప్రకారం విచారించి చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా ఈ విషయమై పట్టణ సీఐ యు.శ్రీనివాస్‌ను వివరణ కోరగా ఫిర్యాదు చేశారని, దీనికి సంబంధించిన పత్రాలు తీసుకురమ్మని ఉభయులకు తెలియజేశామన్నారు.

డివైడర్‌ను ఢీకొట్టిన బైక్ : యువకుడి మృతి

బాపట్ల, జూన్ 11: బాపట్ల వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలో ఓ యువకుడు బైక్‌పై వెళుతూ డివైడర్‌ను ఢీకొట్టాడు. మంగళవారం సాయంత్రం జరిగిన ఈ సంఘటనలో ఆ యువకుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు గుర్తించారు. మృతుడు బాపట్ల మండలం నరసాయపాలెం గ్రామానికి చెందిన సాదు వినోద్ (35)గా గుర్తించారు.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao, on behalf of Aamoda Publications Pvt.Ltd Printed and Published at Aamoda Press, Door no.1078, Vengalayapalem village, Guntur Rural Mandal, Guntur, Editor: K. Srinivas. Phone No: (0863)2512379,2512376, RNI no.APTEL/2003/9781. Managing Director : Vemuri Radha Krishna. Founder: K.L.N.Prasad.